ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-9-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 226, పేజీలు : 12 వెల : 6.50


బ్రిటన్ రాణి అంత్యక్రియలకు హాజరు కానున్న రాష్ట్రపతి

ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి కుట్ర మంతనాలు: కేజ్రీవాల్

9లో

# నేటినుంచే అసెంబ్లీ

## తొలిరోజే మూడు రాజధానులపై కీలక చర్చ జరిగే అవకాశం

## పరిపాలనా వికేంద్రీకరణపై సిఎం పవర్‌పాయింట్ ప్రెజంటేషన్!



**విజయవాడ, సెప్టెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల15 నుంచి ప్రారంభమవుతున్నాయి,సమావేశాల నిర్వాహణపై గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసారు. అసెంబ్లీ అయిదు రోజులు జరిగే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది.అయితే సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతుందనే అంశంపై అసెంబ్లీ కార్యనిర్వాహక వ్యవహారాల కమిటీ(బిఎసి) సమావేశంలో కచ్చితమైన నిర్ణయం తీసుకుంటారు.సమావేశాల తొలిరోజున సిఎం జగన్ రాష్ట్రంలో తొలిరోజు పరిపాలనా వికేంద్రీకరణపై సీఎం జగన్ అసెంబ్లీలో ప్రసంగించే అవకాశం ఉంటుందన్నారు.పవర్ పాయింట్ ప్రజ ంటేషన్ ద్వారా మూడు రాజధానుల ఏర్పాటుపై ఆయన వివరిస్తారంటున్నారు. మూడు రాజధానుల అమలుకు సంబంధించి గతంలో అసెంబ్లీలో బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. అప్పట్లో చెప్పినట్లు కొన్ని సవరణలతో కూడిన బిల్లుల ప్రతిపాదన ప్రస్తావన సిఎం జగన్ తన ప్రసంగంలో సీఆర్డీఏ చట్టంలో ఇటీవల ప్రభుత్వం కొన్ని సవరణలు చేసింది.వీటిపైన సమావేశంలో చర్చించే అవకాశం ఉందంటున్నారు.సీపీఎస్‌కు సంబంధించి ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.ఉదయం 9గంటలకు శాసనసభా సమావేశం,ఉదయం 10గంటలకు శాసనమండలి సమావేశాలు జరుగుతాయి, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్,మండలి చైర్మన్ మోషన్‌రాజు తెలిపారు.
అసెంబ్లీ నిర్వహణా వ్యవహారాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ప్రతి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు సమావేశాలకు హాజరవ్వాలని సూచించారు.వారు సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలపై ప్రశ్నాత్తోర సమయంలో ప్రస్తావించాలన్నారు. వీటికి సంబంధిత మంత్రిత్వశాఖల మంత్రులు లిఖిత పూర్వక సమాధానంతో సిద్దంగా ఉండాలన్నారు.సమీక్షా సమావేశంలో వారు అసెంబ్లీ నిర్వహణ సందర్భంలో ఆయా శాఖల అధికారులు,పోలీసు అధికారులు,సిబ్బందికి సంబంధించి పలు కీలకాదేశాలు జారీ చేసారు.గురువారం నుంచి నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలకు అందరు హాజరు అవ్వాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాద్‌రాజు మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయనే విషయాన్ని జీరో అవర్ తరువాత బిఎసి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.సమావేశాల్లో అవసరమైతే మూడు రాజధానులపై చర్చించే అవకాశం ఉందన్నారు.సమావేశాలకు విపక్షం కచ్చితంగా సమావేశాలకు రావాల్సి వుందన్నారు.విపక్షాలు ఏ ప్రశ్న అడిగినా బదులిస్తామన్నారు.అసెంబ్లీ సమావేశాల నిర్వహణ నేపథ్యంలో శాసనసభ,శాసన మండలి ప్రాంగణాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

# అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీతకు ఐదేళ్లు జైలు



## బ్యాంకు రుణం ఎగవేత కేసులో ఆమెతో పాటు భర్త, ఇద్దరు బ్యాంకు అధికారులకూ జైలు శిక్ష

## విశ్వేశ్వర ఇన్ఫ్రా లిమిటెడ్‌కు రూ.2 లక్షలు జరిమానా

## నిందితులు చంచల్‌గూడ జైలుకు తరలింపు

## తెలంగాణ హైకోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత అరెస్టయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్బీ) కేసులో సీబిఐ అధికారులు ఆమెను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఓ సంస్థ పేరుతో రూ. 50 కోట్ల మేర రుణం తీసుకుని తిరిగి చెల్లించలేదనే ఆరోపణలతో పిఎన్బీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గీతను సీబిఐ అధికారులు అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. అరెస్ట్ చేసిన తర్వాత వైద్య పరీక్షల కోసం ఆమెను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొత్తపల్లి గీతను సిబిఐ కోర్టులో హాజరు పరిచారు. గీతతో పాటు ఆమె భర్త పి.రామకోటేశ్వరరావుకు న్యాయస్థానం ఐదేళ్ల జైలుశిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధించింది. వీరితోపాటు బ్యాంక్‌అధికారులు బికె జయప్రకాశన్, కేకే అరవిందాక్షన్కు ఐదేళ్ల జైలుశిక్ష వేసింది. విశ్వేశ్వర ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్కు రూ. 2 లక్షల జరినామా విధించింది. అనంతరం కొత్తపల్లి గీతను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు తెలంగాణ హైకోర్టులో ఆమె తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014లో వైఎస్సార్సీ తరపున అరకు ఎంపీగా గెలుపొందిన కొత్తపల్లి గీత.. తర్వాత ఆ పార్టీని వీడారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని నెలకొల్పారు. అనంతరం ఆమె బిజెపిలో చేరి తన పార్టీని కూడా అందులో విలీనం చేశారు.

**అసలేం జరిగిందంటే..**

పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీసుకుని ఎగవేసిన విషయమై బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతపై సీబిఐ అధికారులు 2015 జూలై 11న చార్జిషీట్ దాఖలు చేసింది. అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ఆమె భర్త విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రామకోటేశ్వరరావుపై బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో సిబిఐ అధికారులు కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. చార్జిషీట్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్‌కు చెందిన నేషనల్ బ్యాంక్ మిడ్ కార్పొరేషన్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అప్పటి ≫2



# పేద కుటుంబాల సంక్షేమమే సర్కార్ లక్ష్యం

- అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలి
- గ్రామ సచివాలయాల్లో మరిన్ని సేవలు అమలు: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే దిశలో అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటి వద్దనే పెన్షన్ పథకం విజయవంతంగా పూర్తి చేయడంలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించారన్నారు. ఇదేరీతిలో ఇతర ప్రభుత్వ పథకాలఅమలు విషయంలో అధికారులు స్పందించాల్సి వుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని సిఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు.గామ సచివాలయాల్లో 500లకు పైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.వాటికి తోడు మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.
అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.రైతు భరోసా,విలేజీ క్లినిక్‌ల పరిధిలోను గ్రామ వలంటీరులను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు రాష్ట్ర ≫2

## సచివాలయ ఉద్యోగుల ఉచితవసతి పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతికి హైదారాబాద్ నుంచి వచ్చి పని చేస్తున్న సచివాలయ ఉద్యోగులకు ఉచిత వసతి సదుపాయాన్ని మరో పర్యాయం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులకు ఉచిత వసతి సదుపాయాన్ని 2023 జూన్ వరకు పొడిగిస్తున్నట్లు సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ≫2

## 26 నుంచి విద్యాసంస్థలకు దసరా సెలవులు

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా పండుగకు విద్యాసంస్థలకు సెలవులను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 26వ తేది నుంచి దసరా శెలవులు మొదలు కానున్నాయి.అక్టోబరు6వ తేది వరకు సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబరు7న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. మొత్తంగా 11 రోజుల పాటు ప్రభుత్వం దసరాకు సెలవులను ఇచ్చింది. అధికారికగా ఈ నెల 26 నుంచి దసరా శెలవులు ప్రకటించినా, ఈ నెల 25న నుంచే విద్యార్దులకు సెలవులు అందుబాటులోకి వస్తాయి, ఆ రోజు ఆదివారం కావడంతో విద్యార్దులకు ≫2

## మాజీమంత్రి నారాయణకు హైకోర్టు ముందస్తు బెయిలు

### అమరావతి అసైన్డ్ భూముల కేసు

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్ భూముల కేసులో మాజీ మంత్రి పొంగూరు నారాయణకు హైకోర్టు ముందస్తు బెయిల్‌ను ఇచ్చింది.అసైన్డ్ భూముల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని సీఐడి అధికారులు నారాయణపై కేసు నమోదు చేసారు. ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.నారాయణ ఆరోగ్యం సరిగ్గా లేనందున ఆయన చికిత్స నిమిత్తం విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని ఈ పిటిషన్‌లో ఆయన తరుపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. అందువలన ఆయనకు ముందష్తు బెయిల్ ≫2

## హెచ్‌ఎల్‌సి కాలువలో ఆటో బోల్తా

### ఆరుగురు జల సమాధి

### ముగ్గురి మృతదేహాలు లభ్యం

### ఈదుతూ ఒడ్డుకు చేరిన ఇద్దరు

**బళ్లారి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** బళ్లారి తాలూకా కొళగల్లు గ్రామం సమీపంలో తుంగభద్ర హెచ్‌ఎల్‌సి కాలువపై వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు జలసమాధి కాగా ఇద్దరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలు రక్షించుకోగా ముగ్గురు మహిళలను అక్కడే ఉన్న కొందరు రైతులు రక్షించిన ఘటన జరిగింది. కొళగల్లు గ్రామం నుంచి కూలీ కార్మికులను తీసుకుని ప్యాసింజర్ ఆటో డ్రైవర్ హెచ్‌ఎల్‌సి కాలువ గట్టుపై వెళ్తుండగా ఈ ఘటనజరిగింది. ఉదయం 8.30 ≫2

## ఆగని ఇసుక అక్రమ రవాణా

### సీజ్‌చేసిన ఇసుక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి

### సుమారు రూ.35లక్షలు విలువైన 3,550 టన్నులు దారిమళ్లింపు

### తేలని వైనం.. వివరణ కోరితే దాటవేసిన అధికారి



**తుళ్లూరు, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం ఎన్ని రకాల పాలసీలు తీసుకొస్తున్నా.. రాజధాని తుళ్లూరు మండల ప్రాంతంలో మాత్రం అక్రమ ఇసుక రవాణా ఆగటం లేదు. దీనికితోడు కొందరు అధికారులు ఇసుక మాఫియాకు సహకరించటం, ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. సామాన్యులు చిన్న అవసరాల కోసం ఎక్కడైనా ఇసుక తరలిస్తే కేసులు పెట్టే అధికారుల్లో కొందరు తమ కనుసన్నల్లోనే ఇసుక తరలిస్తూ, భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద గతంలో సీజ్ చేసిన ఇసుకను అధికారి అండదండలతో అక్రమంగా తరలింపు చర్యలకు పాల్పడ్డారనే అభియోగం కూడ ఉంది.

**అసలేం జరిగిందంటే....**

ఉద్దండ్రాయునిపాలెం గ్రామంలోమార్చి5, 2002న 3,275 టన్నుల అక్రమ ఇసుకను ఎస్ఈబబీ అధికారులు సీజ్‌చేశారు.అందులో 1,725 టన్నుల ఇసుకను జిల్లాలోని పలు ≫2







ఫ్రాన్స్ విదేశాంగమంత్రి కేథరిన్ కొలొన్నా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# ఐదేళ్లు జైలు

≫ బ్రాంచ్ మేనేజర్ బీకే జయప్రకాశం, అప్పటి జనరల్ మేనేజర్ కేకే అరవిందాక్షన్ తదితరులపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. బ్యాంక్ నుంచి రుణం పొందేందుకు నిందితులు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసేందుకు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది. వాస్తవాలను అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, ఆమె భర్త రామకోటేశ్వరరావు వాస్తవాలను దాచారని సిబిఐ ఆరోపించారు. బ్యాంక్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని కూడా చార్జిషీట్‌లో సిబిఐ పేర్కొంది. ఈమేరకు కేసును విచారించిన సిబిఐ కోర్టు కొత్తపల్లి గీతకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ. లక్ష జరిమానా విధించింది. గీత భర్త పి.రామకోటేశ్వరరావుకు కూడా ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ. లక్ష ఫైన్ వేసింది. ఈ స్కామ్‌కు సహకరించిన బ్యాంక్ అధికారులు బీకే జయప్రకాషన్, కేకే అరవిందాక్షన్‌కు ఐదేళ్ల శిక్ష విధించింది. న్యాయస్థానం విశ్వేశ్వర ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్‌కు రూ. 2 లక్షల జరిమానా విధించిన సీబీఐ కోర్టు. 2015లో నమోదైన కేసులో మంగళవారం తీర్పిచ్చింది న్యాయస్థానం. కొత్తపల్లి గీత సహా నిందితులను అదుపులోకి తీసుకుంది సిబి. గీత భర్త బ్యాంక్ అధికారులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం వైద్యపరీక్షల కోసం గీతను హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా కొత్తపల్లి గీత తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలుస్తోంది.



బుధవారం గుజరాత్‌లోని సూరత్‌లో అఖిలభారత అధికార భాషా సదస్సుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# ఆటో బోల్తా

≫ గంటలకు జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఆటోలో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 11 మంది ఆటోలో ప్రయాణించినట్లు తెలిసింది. హెచ్ఎల్‌సి కాలువ 11వ డిస్ట్రిబ్యూటరీ సమీపంలో ఆటో స్పీడుగా వెళ్లి హెచ్ఎల్‌సీ కాలువలోకి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రాయిపై ఆటో టైర్ ఎక్కడంతో ఆటో పల్టీ కొట్టి కాలువ నీటిలో మునిగినట్లు, దీంతో ఆటో పడుతున్నప్పుడే ఇద్దరు ఒడ్డుకు దూకి ప్రాణాలు రక్షించుకున్నట్లు, ఇద్దరు డ్రైవర్లు నీటిలో ఈదుకుంటూ వచ్చి ఒడ్డుకు చేరినట్లు తెలిసింది. ప్రమాదంలో జలసమాధి అయిన నింగమ్మ(35), దుర్గమ్మ (35), పుష్పావతి (16) అనే మహిళల మృతదేహాలను పోలీసులు సహాయక బృందంచే వెలికితీశారు. ఆటో డ్రైవర్ భీమ, మహేష్‌లు ముందుగానే ఒడ్డుకు చేరుకుని పరారైనట్లు తెలిసింది. ఘటనా సమాచారం తెలుసుకున్న కొళగల్లు గ్రామస్తులు మృతుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కాలువ వద్దకు చేరుకుని దు:ఖసాగరంలో మునిగిపోయారు. రక్షణ చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం రెండు గంటలపాటు శ్రమించి మునిగిపోయిన ఆటోను క్రేన్ సహాయంతో వెలికి తీశారు. ఘటనలో గాయపడిన ఈరమ్మ, హేమావతి, శిల్పా అనే మహిళలను స్థానిక విమ్స్ ఆసుపత్రిలో చికిత్సకై చేరినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ సైదులు అడావత్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కూలి పని కోసం వెళ్లి మృత్యువాత పడిన మహిళల కుటుంబ సభ్యుల ఆర్థనాధాలతో ఆ ప్రాంతం విషాధ ఛాయలతో నిండిపోవడం స్థానికులను కంట తడిపెట్టింది.

**జిల్లా మంత్రి శ్రీరాములు సంతాపం**

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బి.శ్రీరాములు జరిగిన ఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కూలీ పని కోసం వెళ్తున్న వీరంతా ఇటువంటి ఘటనల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం తనకెంతో బాధను కలిగించిందని, మృతుల కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపిన మంత్రి మృతుల కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వంచే పరిహారం అందజేస్తామని, తక్షణసాయంగా తన సొంత డబ్బుతో రూ.10వేల చొప్పున అందజేస్తున్నట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# పొడిగింపు

≫ ఎపి సచివాలయ ఉద్యోగులతో పాటు, హెచ్ఓడీ కార్యాలయాలు, హైకోర్టు, రాజ్‌భవన్ ఉద్యోగులకు ఈ పొడిగింపు వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఇదే సందర్భంలో విజయవాడ,గుంటూరు నగరాల్లో నివశించే ఉద్యోగులకు ఉచితవసతి సదుపాయాన్ని ప్రభుత్వం 2024 వరకు పొడిగించాలని ఉద్యోగసంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి.అయితే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

# ముందస్తు బెయిలు

≫ ఇవ్వాలని కోరారు. దీంతో ఏపీ హైకోర్టు ధర్మాసనం నారాయణకు మూడు నెలల ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.ఈ ఉత్తర్వులు రావడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకు సిఐడి అధికారులు ముందుకు వెళ్ళలేదు,అయితే కేసులో ఇటీవల అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసారు.

# అక్రమ కట్టడాలు తొలగించాలి

## హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల్లోపు అక్రమ నిర్మాణాలని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అటవీ, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ భూముల్లో నిబంధనలతో నిమిత్తం లేకుండా అక్రమించుకుని అక్రమ కట్టడాలను కట్టిన పరిస్దితులపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణానంతరం స్పందించింది. ఈ అక్రమ నిరా ్మణాలను తొలిగించాలని హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలను ఇచ్చింది.ఈ ఆదేశాలకు అనుగుణంగా అక్రమ కట్టడాలను గుర్తిం,ఇ వాటిని తొలిగించాలని అధికారులకు హైకోర్టు ధర్మాసనం తన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# సర్కార్ లక్ష్యం

≫ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఆచరణలోకి తీసుకుని వచ్చిన పలు పథకాలపై అధికారులతో సిఎం జగన్ ఇంట్రాక్ట్ యిన సందర్భంలో పలు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళాభ్యుదయం, పశుసంవర్ధకం వంటి రంగాల్లోని కార్యక్రమాలకు అర్హులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. అమ్మఒడి కార్యక్రమం కింద 43 లక్షల మంది తల్లులకు వారి ఖాతాలో డబ్బు జమచేసామన్నారు. ఈ పథకం పరిధిలో అర్హతలకు సంబంధించి పలు వెసులుబాటులు కల్పించామన్నారు.అదే రీతిలో పెన్షనుల విషయంలో గతంలో వున్న అర్హతలను సడలించామన్నారు, దాదాపు అర్జీపెట్టుకున్న అందరికి ఇవ్వడమే కాకుండా,గత నెల పెన్షనులు అందలేదన్నా వారినుంచి అర్జీలు సేకరించి రీవెరిఫికేషన్ చేయించి వారిలో అర్హులకు రెండునెలల పెన్షనులు అందించామన్నారు. అయినప్పటికి అనేకమంది తమకు అమ్మఒడి ప్రయోజనం అందలేదని, పెన్షనులు రాలేదనే రీతిలో వున్నారన్నారు.వారి సంఖ్య స్వల్పంగానే వుండవచ్చునన్నారు.అయితే వారికి అర్హత ఉంటే సంక్షేమ పథకం ప్రయోజనం అందాల్సిందేన్నారు.పథకాలు వాటి ప్రయోజనాలు అర్హతల గురించి వివరించాలన్నారు. గ్రామవలంటరీరులు తెల్లవారు జామునుంచి పెన్షనులను అందజేసారన్నారు.ఇది నిజంగానే మంచి పరిణామన్నారు. అయితే కొన్ని చోట్లు అదిలోపించిందన్నారు. ఇకపై ఆ కొద్దిమంది వాలంటీర్లు మారాలన్నారు. గ్రామ సచివాలయం అంటే లభించని సేవంటూ ఉండదనే రీతిలో తీర్చిదిద్దామన్నారు. బాధ్యతగా ప్రజలకు సేవలను అందించడంతో పాటుగా జవాబుదారీతనం లోపించకూడదన్నారు. అందువలనే తాము కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలని ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. సిఎంవో నుంచి గ్రామ సచివాలయాలపై నిఘా ఉంటుందన్నారు. ఇక రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు,సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఏలాంటి అలసత్వం ఉండకూడదన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంతో పూర్తి చేయాలన్నారు.. బనకచర్ల,. వెలిగొండ, జిఎన్ ఎస్ఎస్, నెల్లూరు,సంగం బ్యారేజీలు, అవుకు టన్నెల్,గండికోట టన్నెల్.పెన్నా, వంశధార పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని ఈ సందర్భంగా జగన్ అధికారులకు ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత మేరకు నిర్మాణ వ్యయం అవుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యతా క్రమంలో ముందుగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల గురించి దిశా నిర్దేశనం చేసారు.కరువు సమస్యలను అధిగమించే రీతిలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలన్నారు.దీనితో పాటుగా అత్యధికంగా ఆయకట్టు సాగులోకి తీసుకుని రావాల్సి వుందన్నారు.వరద జలాలను ఒడిసి పట్టుకుని రాయలసీమకు సాగునీటి సమస్య పరిష్కారం తీరాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి వ్యయంను అదుపులో ఉంచాలన్నారు.పూర్తి స్థాయి అంచనాతో ప్రభుత్వానికి ఆదా చేసే రీతిలో ప్రాజెక్టుల నిర్మాణం జరగాలన్నారు. రాయల సీమ కరువు నివారణకు అవసరమైన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను వేగంగా చేపట్టాలన్నారు.ఈ ప్రాజెక్ట్ పురోగతిపై ఆయన అధికారులను సమాచారం అడిగి తెప్పించుకున్నారు.ఇందుకు సంబంధించిన టెండర్లును వెంటనే పూర్తి చేయాలన్నారు.

గోదావరి-కృష్ణా-బనకచర్ల అనుసంధానంపై వీలైనంత తక్కువ ఖర్చులో ఎక్కువ లబ్ది జరిగేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.రాయలసీమలో రిజర్వాయరులను నింపేందుకు ఉద్దేశించిన పనుల విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏ శాఖలోనైనా, విభాగంలోనైనా ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలిగించిదంటే నమ్మాల్సిన పనిలేదన్నారు. ఆయా విభాగాల్లో జౌట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసే వారికి ఉద్యోగ్యభద్రతను కల్పించడం.వారికి నిర్దేశించిన వేతనాన్ని అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ప్రతిష్టాత్మకంగా అమలులోకి తీసుకుని వస్తుంద న్నారు. ఈ కేంద్రాలు రైతుల్లో ఆత్మస్దయిర్యం నింపేందుకు వీలుగా రూపొందుతున్నాయన్నారు. ఇప్పటికే ఈ వ్యవస్థ పట్ల దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు.ఎఐబి.నాబార్డు అధికారులు ఈ వ్యవస్థ రైతులకు అత్యంత ప్రయోజనాన్ని కలిగించేదిగా ప్రశంసించిన విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలన్నారు.రా ష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన విధానాన్ని అర్హులందరికి పెన్షనులు అందాల్సి వుందన్నారు.ఎవ్వరినైనా అనర్హులుగా గుర్తిస్తే అందుకు కారణాలను ఖచ్చితంగా వివరించాలన్నారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి అవసరమైన భవన వసతిని ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లుపై ఉంచామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో రైతు భరోసా లబ్దిదారుల జాబితా శాశ్వతంగా ప్రదర్శిస్తారు. ఈ ఏడాది రైతులంతా భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకునివచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్ సూచించారు.ఏ కేంద్రం చేతనైనా ఎవ్వరైనా జాబితాలో చేర్చకుంటే వచ్చే ఏడాది నాటికి వారిని జాబితాలో చేర్చాలి.రైతు భరోసా కేంద్రాలద్వారా రైతులకు పురుగు మందులు, విత్తనాలు,ఎరువులు గ్రామీణ స్థాయి లోనే అందజేస్తారన్నారు,రైతు పంట వేసే నాటికే ఆయా వ్యవసాయ ఉత్పత్తులకు కనీస జగన్ తెలిపారు.ఈ వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలను తీర్చిదిద్దుతారఅభి వృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయా గ్రామ సచివాలయాల్లో ఖచ్చితమైన సమాచారాన్ని ఉంచాలన్నారు.ఆయా పథకాల లబ్దిదారుల జాబితాలుండాలన్నారు.

# దసరా సెలవులు

≫ కలిసి వచ్చింది.క్రిస్టియన్, మైనార్టీ పాఠశాలలకు మాత్రం అక్టోబరు1 నుంచి 6వ తేది వరకు సెలవులు అమలవుతాయి.ఈ స్కూళ్ళకు ఆయా పండుగల సందర్భంలో అదనపు సెలవులు లభిస్తాయి.ఈ పాఠశాలలు అక్టోబరు 7 నుంచి పునః ప్రారంభమగుతాయి.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలకు 220 పనిదినాలు, 80 సెలవులుగా ప్రభుత్వం ఇప్పటికే విద్యా క్యాలెండరులో స్పష్టం చేసింది.ఈ క్యాలెండరును అనుసరించే ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.50 కోట్లు
మరణాలు-65.21 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 5096
మరణాలు - 19

**తెలంగాణలో**

తాజా కేసులు- 116
మృతులు -0

## వారం - వర్జ్యం

15-9-2022 గురువారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, కృష్ణ పక్షం, శార్ది ఉత్తర
పంచమి మ.12-05; భరణి ఉ.10-07
వర్జ్యం రా.10-58 ల 12-39
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబంలో కలతలకు అవకాశం.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. వృధా ఖర్చులను నియంత్రించడం మంచిది.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. నూతన వాహన యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనుకోని ధన లాభ సూచన.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**మకరం:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**కుంభం:** వాక్చాతుర్యంతో పనులు పూర్తి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - SINGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 963341
2nd Prize Rs.7000/- 97271
3rd Prize Rs.3500/-
01368 16888 19948 34955 46431
49689 63641 68004 68284 91580
4th Prize Rs.200/-
0222 0319 0510 2098 2464 2526 3929
4956 9173 9538
5th Prize Rs.100/-
1619 3030 3531 5770 6032 6240 6294
6847 8492 9633
6th Prize Rs.50/-
0186 1114 1974 4039 6069 7713 8722
0281 1399 2059 4107 6126 7727 8965
0286 1409 2131 4165 6254 7741 9236
0287 1476 2134 4391 6305 7861 9250
0289 1514 2475 4788 6321 8022 9284
0298 1517 2741 4847 6542 8159 9430
0318 1532 2785 4884 6617 8195 9447
0585 1707 2838 5093 6795 8222 9493
0640 1712 2862 5221 7142 8253 9537
0699 1742 3025 5316 7317 8261 9996
0875 1744 3135 5437 7409 8332
0895 1765 3300 5658 7447 8616
0909 1774 3379 5682 7455 8620
0954 1815 3555 5693 7568 8667
1014 1950 3570 5708 7704 8684

DAY - KUIL SERIES Dr No:152
1st Prize Rs.100000/- 739538
2nd Prize Rs.7000/- 68003
3rd Prize Rs.3500/-
04320 04955 07660 10535 29606
34734 56025 58741 70139 99088
4th Prize Rs.200/-
0360 1566 2965 3659 4146 5435 6112
6229 6240 8984
5th Prize Rs.100/-
1146 1704 2997 4661 5264 5846 7301
7573 8456 9126
6th Prize Rs.50/-
0084 1809 3430 4897 6901 8243 9310
0449 1926 3438 4974 6994 8320 9449
0638 1984 3449 5100 7032 8356 9545
0739 2116 3493 5353 7104 8368 9554
0903 2197 3514 5485 7162 8433 9559
0954 2290 3522 5783 7218 8451 9588
1053 2317 3543 5872 7690 8547 9598
1204 2716 3727 5873 7728 8660 9623
1226 2936 3728 6037 7798 8682 9667
1258 2941 3772 6183 7821 8817 9923
1283 3052 3859 6469 7839 8925
1441 3204 4117 6640 7851 8958
1558 3384 4307 6804 7889 9010
1599 3408 4424 6815 8016 9109
1676 3421 4815 6885 8216 9130

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - ROSA SERIES Dr No:152
1st Prize Rs.100000/- 187624
2nd Prize Rs.7000/- 83754
3rd Prize Rs.3500/-
04129 11705 20258 33957 35757
41803 61046 66965 67075 75731
4th Prize Rs.200/-
2206 4118 5022 5028 5064 5964 6650
8090 9063 9297
5th Prize Rs.100/-
0381 4220 4428 4688 4704 5402 6737
9180 9244 9987
6th Prize Rs.50/-
0061 2021 3301 4503 6550 7864 9285
0106 2290 3553 4761 6672 8054 9312
0137 2352 3709 4813 6746 8141 9338
0305 2418 3746 4987 6807 8181 9343
0359 2496 3851 5035 6849 8203 9476
0376 2513 3854 5307 6928 8249 9515
0427 2518 3872 5407 7112 8294 9726
0472 2540 3892 5457 7144 8333 9803
0682 2560 3953 5547 7174 8400 9859
1234 2725 4076 5622 7201 8430 9931
1338 2763 4149 5768 7382 8660
1487 2799 4155 5839 7384 8739
1652 2897 4307 5870 7387 8805
1755 2966 4396 6339 7417 9082
2006 3258 4412 6423 7708 9259

DAY - DEER SERIES Dr No:152
1st Prize Rs.100000/- 657315
2nd Prize Rs.7000/- 67527
3rd Prize Rs.3500/-
01727 05510 14142 15315 21544
30941 68892 68984 78669 88481
4th Prize Rs.200/-
1446 2274 4469 4478 4774 4893 6976
7692 9384 9902
5th Prize Rs.100/-
0498 2627 2999 3080 4916 5283 7090
7331 8263 8430
6th Prize Rs.50/-
0084 1775 3969 4958 6332 7536 8469
0094 1864 4060 4974 6464 7553 8923
0180 1977 4071 5002 6470 7602 9458
0494 2329 4236 5020 6538 7618 9561
0566 2335 4344 5184 6540 7682 9591
0736 2529 4371 5249 6823 7701 9617
0839 2559 4380 5295 6914 7773 9700
1168 3032 4395 5320 7083 7810 9777
1214 3102 4401 5669 7158 7919 9833
1448 3340 4450 5791 7208 7969 9900
1550 3361 4570 5795 7247 8103
1575 3549 4735 5825 7276 8238
1593 3586 4887 5895 7462 8254
1616 3879 4894 6212 7467 8278
1623 3932 4929 6312 7479 8313

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - THANGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 884892
2nd Prize Rs.7000/- 65811
3rd Prize Rs.3500/-
04628 13132 54713 57894 70678
75228 82298 85541 87744 90017
4th Prize Rs.200/-
0562 1305 1440 1991 3721 4139 4520
4531 4995 5008
5th Prize Rs.100/-
0815 0826 1245 1327 2714 2857 4863
6021 8540 8654
6th Prize Rs.50/-
0055 1388 2953 4394 6861 8029 9139
0244 1568 2965 4465 6884 8071 9143
0509 1589 3151 4688 6981 8174 9249
0610 1741 3305 4957 7195 8270 9382
0711 1802 3374 4958 7220 8271 9470
0771 2027 3466 5078 7367 8312 9550
0780 2226 3722 5200 7377 8399 9559
0981 2254 3755 5284 7387 8583 9580
0996 2269 3797 5560 7401 8628 9628
1025 2297 3944 5667 7453 8821 9674
1157 2337 3957 5964 7513 8837
1234 2498 3978 6141 7758 8866
1260 2765 4116 6358 7897 8887
1282 2817 4288 6384 7921 8912
1288 2920 4307 6541 7953 8921

DAY - VAIRAM SERIES Dr No:11
1st Prize Rs.50000/- 981547
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
12381 12810 20095 66069 66228
67672 85655 91637 93568 98057
4th Prize Rs.200/-
1791 3597 4035 4754 4849 5829 7024
7453 8297 9295
5th Prize Rs.100/-
1313 1962 2163 2221 3768 4850 5789
7043 7409 8902
6th Prize Rs.50/-
0024 1951 3547 4475 6066 8093 9464
0218 2081 3573 4561 6071 8127 9490
0445 2208 3577 4634 6253 8604 9561
0562 2217 3584 4693 6460 8605 9570
0593 2356 3874 4818 6689 8879 9580
0665 2445 3880 4939 6872 8881 9583
0698 2485 3947 4969 7075 8992 9604
0954 2564 3980 5043 7253 9023 9626
1177 2783 4026 5095 7389 9076 9854
1310 2799 4042 5446 7418 9111 9933
1512 2869 4043 5458 7547 9126
1606 2982 4133 5516 7634 9219
1699 3108 4170 5540 7723 9231
1900 3228 4274 5716 7770 9366
1946 3414 4301 5807 8023 9379

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - NALLANERAM SERIES Dr No:152
1st Prize Rs.50000/- 532718
2nd Prize Rs.7000/- 60347
3rd Prize Rs.3500/-
04755 14721 27449 27691 31979
38873 39238 75519 76104 99802
4th Prize Rs.200/-
1417 3580 3972 4585 4618 4727 5470
6309 8692 9367
5th Prize Rs.100/-
1563 1674 2401 4147 5374 5466 5844
6355 7167 7999
6th Prize Rs.50/-
0075 1032 2797 4248 6171 7897 8984
0078 1553 2832 4495 6363 7927 9002
0095 1587 2843 4814 6437 8071 9024
0173 1861 2951 5267 6558 8204 9347
0377 1902 3026 5336 6683 8226 9441
0578 1967 3111 5387 6951 8241 9481
0580 1973 3239 5388 7055 8276 9770
0607 1974 3502 5570 7149 8370 9902
0650 2038 3511 5613 7155 8429 9953
0724 2171 3582 5654 7168 8466 9956
0814 2314 3808 5667 7212 8468
0874 2440 3852 5671 7279 8526
0924 2447 3958 5896 7479 8553
0940 2477 3988 5903 7708 8643
0947 2570 4046 6139 7896 8817

DAY - MANI SERIES Dr No:11
1st Prize Rs.50000/- 459301
2nd Prize Rs.7000/- 78508
3rd Prize Rs.3500/-
04356 16820 66961 72796 79040
83347 89712 96153 97094 99450
4th Prize Rs.200/-
3044 3833 4559 4890 5131 5334 7144
7438 7697 9416
5th Prize Rs.100/-
0260 0748 0821 1080 1231 2369 3844
7361 7912 9339
6th Prize Rs.50/-
0093 1188 2842 3915 5426 8263 9225
0178 1225 2873 3944 5481 8273 9424
0227 1375 2986 4222 5576 8279 9546
0298 1426 2995 4277 5632 8352 9566
0587 1547 3085 4308 5972 8396 9626
0599 1686 3091 4471 6115 8424 9663
0732 1700 3094 4704 6917 8555 9736
0757 1706 3277 4708 7135 8615 9741
0767 2085 3348 4800 7329 8883 9837
0840 2125 3423 4870 7409 9007 9991
0867 2171 3492 4948 7594 9059
0896 2213 3539 5058 7733 9107
1002 2640 3647 5170 7783 9112
1100 2646 3711 5389 7938 9121
1142 2711 3883 5400 8225 9181

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - KUMARAN SERIES Dr No:152
1st Prize Rs.50000/- 723587
2nd Prize Rs.7000/- 37491
3rd Prize Rs.3500/-
00286 03389 06499 19553 25383
45890 60801 77542 93174 99168
4th Prize Rs.200/-
0275 1495 2525 3135 4819 5086 5199
5702 6562 8286
5th Prize Rs.100/-
1438 2750 4171 4203 6258 6633 6811
7241 7858 8206
6th Prize Rs.50/-
0050 1833 2773 3944 5261 7322 8595
0153 1862 2863 3989 5740 7662 8662
0224 1866 3089 4025 5818 7712 8720
0324 1892 3307 4041 5854 7744 8723
0346 1987 3417 4050 5912 7893 8790
0368 2073 3427 4288 6099 8055 8976
0402 2122 3439 4461 6497 8164 9181
0414 2135 3480 4463 6580 8211 9182
0842 2244 3487 4497 6636 8214 9290
0915 2245 3530 4616 7023 8246 9892
0950 2293 3536 4628 7090 8386
1340 2555 3736 4796 7195 8410
1347 2585 3788 4833 7267 8433
1580 2710 3880 4866 7301 8501
1814 2770 3930 4941 7314 8538

DAY - VISHNU SERIES Dr No:152
1st Prize Rs.50000/- 136881
2nd Prize Rs.7000/- 73423
3rd Prize Rs.3500/-
27086 37029 59788 61169 69813
71041 73696 83229 86195 95347
4th Prize Rs.200/-
1398 1865 2890 3236 3845 4209 6051
6566 7990 8849
5th Prize Rs.100/-
0859 1655 2052 2576 2602 3320 5015
5803 7888 8607
6th Prize Rs.50/-
0102 1553 3515 4594 5636 7148 8863
0185 1711 3587 4774 5642 7260 9001
0239 1722 3763 4803 5669 7473 9013
0296 1857 3779 4839 5705 7731 9089
0301 1892 3825 4860 5727 7973 9133
0451 2385 3863 4901 5784 8011 9204
0545 2404 3873 4930 5882 8028 9398
0568 2766 3999 4956 6188 8167 9561
0626 2809 4064 5123 6328 8296 9830
0660 3117 4087 5238 6418 8478 9991
0800 3402 4142 5351 6478 8556
0868 3404 4178 5382 6791 8692
1276 3449 4225 5414 6838 8704
1366 3463 4230 5428 6880 8810
1378 3495 4533 5587 7058 8839

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/09/22

SWARNALAXMI SERIES Dr No:152
1st Prize Rs.50000/- 638524
2nd Prize Rs.7000/- 51509
3rd Prize Rs.3500/-
16710 27829 38960 49476 51115
62255 73531 84411 84990 95621
4th Prize Rs.200/-
1884 3255 5824 6861 7871 8304 8752
9072 9385 9538
5th Prize Rs.100/-
0558 0812 3567 5441 6424 8201 8433
8536 9090 9887
6th Prize Rs.50/-
0002 1164 2484 3753 6163 7701 8953
0032 1217 2502 3889 6401 7718 9080
0074 1229 2578 4055 6433 7874 9182
0135 1332 2677 4061 6436 7893 9420
0262 1440 2708 4120 6448 7952 9535
0274 1479 2777 4215 6525 7955 9584
0388 1641 2847 4300 6600 8030 9637
0498 1671 3042 4467 6688 8112 9692
0612 1957 3158 5066 6787 8173 9703
0768 1976 3314 5184 6797 8359 9757
0989 1988 3317 5317 7164 8372
1011 2313 3474 5664 7333 8476
1046 2375 3497 5851 7436 8580
1082 2378 3533 6010 7474 8771
1153 2424 3718 6020 7621 8845

DAY - LION SERIES Dr No:11
1st Prize Rs.50000/- 315512
2nd Prize Rs.7000/- 61959
3rd Prize Rs.3500/-
15347 26616 37280 37977 48519
59284 61501 72400 83704 94453
4th Prize Rs.200/-
1696 2719 3826 3844 3973 5941 7327
7959 9301 9639
5th Prize Rs.100/-
0493 1843 2366 3053 3819 3829 5262
5277 5885 5887
6th Prize Rs.50/-
0060 2240 3923 5193 6025 7740 8947
0204 2243 3965 5245 6186 7749 9003
0256 2261 3993 5358 6239 7833 9133
0419 2473 4254 5504 6350 7873 9340
0472 2590 4319 5511 6354 7950 9431
0878 2776 4391 5705 6676 8080 9551
0914 2830 4427 5706 6852 8409 9688
1304 2933 4455 5719 6880 8503 9701
1473 2935 4653 5757 7293 8553 9705
1628 3159 4732 5779 7518 8795 9759
1669 3166 4821 5823 7592 8814
1829 3378 4850 5829 7618 8854
1894 3410 4876 5879 7623 8882
2016 3528 4932 5901 7695 8909
2021 3599 4964 5935 7730 8931

# అక్రమ రవాణా

≫ ప్రాంతాల్లో జరుగుతున్న పంచాయితీ రాజ్ పనులకు తరలించేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. అయితే సదరు ఇసుకను ఇసుక మాఫియాతో చేతులు కలిపి ప్రభుత్వ పనులకు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు తరలించటం జరిగింది..

అదేవిధంగా దొండపాడు గ్రామంలో డిసెంబర్ 24, 2020న 200 టన్నుల ఇసుకను అప్పటి తుళ్లూరు సీఐ తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద అన్‌లోడ్ చేయించారు. అప్పటి నుంచి 200 టన్నుల ఇసుక అక్కడే ఉంది. ఆ తర్వాత సదరు ఇసుకను లారీల ద్వారా ప్రైవేటు వ్యక్తులకు రవాణా చేశారు. దీంతో పాటు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీజ్ అయిన మరో 100 టన్నుల ఇసుకను కూడా తరలించేశారు.

**అధికారులు అనుమతి ఇచ్చిన ప్రదేశాలకే ఇసుక చేరుతుందని అందరూ అనుకున్నారు...కానీ..?**

ఉద్దండ్రాయుని పాలెంలో గతంలో సీజ్ చేసిన 1,725 టన్నుల ఇసుకను పంచాయితీరాజ్‌లో ఉన్న ప్రాధాన్యత పనులకు వినియోగించమని ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారు. తాడికొండ డివిజన్ పరిధిలో ఉన్న పంచాయితీ రాజ్ పనులకు 625 టన్నులు, ప్రత్తిపాడు డివిజన్ పరిధిలో 550 టన్నులు, పొన్నూరు డివిజన్ పరిధిలో 425 టన్నుల వెళ్లాలి. అది కూడా ఆగస్టు 7, 8, 9 తేదీల్లోనే వాటిని సంబంధిత నిర్మాణ ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. అయితే ఆ సమయంలో సదరు ఇసుక నిర్ధేశిత ప్రాంతాలకే వెళుతుందని అందరూ అనుకున్నారు.

దాదాపు నెల రోజుల తరువాత సెప్టెంబర్ 8వ తేదీన దొండపాడులో సీజ్ చేసిన ఇసుకను తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి తరలించే సరికి అసలు బాగోతం బయటపడింది. సెప్టెంబర్ 8వ తేదీన తరలించిన ఇసుకకు, ఆగస్టు 7, 8, 9 తేదీల్లో తరలించిన ఇసుకకు సంబంధం లేదని తెలిసింది. ఉద్దండ్రాయుని పాలెం అనుమతుల పత్రాన్ని బూచిగా చూపించి సెప్టెంబర్ 8వ తేదీన తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇసుకను తరలించేశారు. దీనికి సంబంధించి కూపీ లాగుతుండగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ఆగస్టు 7, 8, 9 తేదీల్లో తరలించిన ఇసుక అసలు నిర్ధేశిత ప్రాంతాలకు చేరలేదని, ఈ లెక్కన ఉద్దండ్రాయునిపాలెం 3,250 టన్నుల ఇసుక, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న 300 టన్నుల ఇసుక వెరసి మొత్తం 3,550 టన్నుల ఇసుక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారం అక్కడి అధికారి కనుసన్నల్లోనే జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టన్ను ఇసుక సుమారు రూ.వెయ్యికి పైనే ఉంది. ఈ లెక్కన రూ.35 లక్షల విలువైన ఇసుక ఎటువెళ్లిపోయిందనేది తేలని ప్రశ్నగా ఉంది.

దీనిపై స్థానిక తహశీల్దార్ ప్రభాకర్‌రావును వివరణ కోరగా, ఆ విషయాన్ని దాటవేశారు.కాగా, సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులను ఉద్దండ్రాయునిపాలెం నుంచి ఇసుక చేరిందా? లేదా? అని వివరణ కోరగా రాలేదని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

# సంక్షేమాన్ని ఓర్వలేకే చంద్రబాబు విమర్శలు

## రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్



బుధవారం జంగారెడ్డిగూడెంలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్సీ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెంలోని వైఎస్సార్సీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1.27లక్షలతో ప్రజాసంక్షేమ కార్యక్రమాలను సిఎం జగన్ ప్రజలకు అందిస్తున్నారని అభినందించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన రాష్ట్రంలోనే ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, సీఎం జగన్ కృషి, చొరవ, అంకితభావంతో ఈ నులు జరుగుతున్నాయన్నారు. మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అమరావతి రైతులను మోసం చేసింది చంద్రబాబు అని విమర్శించారు. రాజధానికి 33వేల ఎకరాలు సేకరించి ప్రజలకు ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేశారని ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి ఐదు వేల ఎకరాలు సరిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కోర్టుల జోక్యం తగదని హితవు పలికారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా ఆర్బీకేల ద్వారా తక్కువ ధరకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మూడు వేలకు పైగా వ్యాధులకు వైద్యం అందిస్తూ సీఎం జగన్ ఆరోగ్య ప్రదాతగా నిలిచారన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో గత మూడేళ్ళల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం 51వ రోజుకుచేరుకుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో కాకుండా మరో 30 ఏళ్ళ వరకు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ నాయకులు బీవీఆర్.చౌదరి, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.



జాహ్నవికి చెక్కు అందజేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

## మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతాం

### మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** పరిపాలనా సౌలభ్యం కోసం ప్రాంతీయ అసమానతలు తొలగించడం కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతామని రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహాపాదయాత్ర అంటూ రాజధాని వాసులు చేస్తున్న పాదయాత్రలో భూస్వాములు పెత్తందారులు ఉన్నారని నిజమైన రైతులు లేరని విమర్శించారు. టిడిపి స్థాపించిన ఎన్టీ రామారావు ప్రవేశ పెట్టిన పథకాలన్నీ తుంగలో తొక్కి ఆయన పార్టీని లాక్కున్న ఘనుడు చంద్రబాబు నాయుడని విమర్శించారు. రాజకీయాల్లో దిగజారుడు పదాలను, వ్యక్తులను ప్రోత్సహించడంలో చంద్రబాబే సాటని అన్నారు. అధికారం కోసం అన్ని రకాల వంఛనలకు, ఎత్తుగడలకు పాల్పడిన చరిత్ర ఆయన సొంతమన్నారు. ప్రజల తీర్పును గౌరవించలేని వ్యక్తి రాజకీయాల్లో పనికిరాడని, న్యాయ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం కూడా ఆయనకే చెల్లిందని తెలిపారు.

**వ్యోమగామి శిక్షణకు రూ.50 లక్షల చెక్కు అందజేత**

వ్యోమగామిగా అవ్వాలన్న తన జీవిత లక్ష్యానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని జాహ్నవి తెలిపారు. బుధవారం సచివాలయంలో మంత్రి చెల్లుబోయిన వెణుగోపాలకృష్ణ చేతులమీదుగా రూ.50 లక్షల చెక్కును అందుకున్న సందర్భంగా తెలిపారు. బిసి విద్యార్థినైన నాపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సాహకం ద్వారా నాకలను నెరవేర్చి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టతలు తీసుకొస్తానని జాహ్నవి వివరించింది.

## నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

### అనారోగ్యంతో మరో గిరిజన విద్యార్థి మృతి

**రంపచోడవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మన్యంలో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తరచూ అనారోగ్యంతో మరణిస్తున్నారు. రెండు రోజుల క్రితం మారేడుమిల్లి గురుకుల పాఠశాల విద్యార్థి మృతి చెందాడు. వారం రోజులుగా విద్యార్థి తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న పాఠశాల సిబ్బంది పట్టించుకోక పోవడంతో తల్లిదండ్రులు మంగళవారం ఇంటికితీసుకువెళ్లారు. ఇంటికెళ్లిన గంటలోపే విద్యార్థి మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆ వివరాల్లోకి వెళితే.. మారేడుమిల్లి మండలపరిధిలోని ఏపిటిడబ్ల్యూడబ్ల్యూ ఆర్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న సాదల లోకేష్ రెడ్డి తండ్రి గంగాధర్‌రెడ్డి వై.రామవరం మండలం, గుర్తేడు పంచాయతీ, ఎడ్లకొండ గ్రామానికి చెందినవిద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్నా స్కూల్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల జ్వరంతో వారం రోజులుగాబాదపడుతున్న హాస్పిటల్‌కి తీసుకువెళ్లకుండా మాత్రలుఇస్తూ సరిపెట్టడం జరిగిందని, తనతోటి విద్యార్థులు చెప్పడం జరిగిందని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## శోభనం గదిలోనే మృతిచెందిన వరుడు



మృతుడు తులసీప్రసాద్ (ఫైల్)

**మదనపల్లె క్రైం, సెప్టెంబరు14 ప్రభాత వార్త :** మదనపల్లెలో తీవ్ర కలకలం రేపిన ఈ విషాదకర ఘటనపై వివరాలి లావున్నాయి. మదనపల్లె పట్టణం చంద్రకాలనీలోని కాపురం ఉంటున్న గుర్రప్పనాయుడు, విఠలమ్మ దంపతుల కుమారుడు తులసిప్రసాద్(26) పాకాల సమీపంలోని ప్రైవేటు ప్యాక్టరీలో పనిచేస్తున్నాడు. మొదటి భార్య తులసీప్రసాద్‌ను వదిలివేయడంతో హైదరాబాద్‌కు వెళ్ళిపోయాడు. అక్కడ కొంతకాలం కంపెనీలో పనిచేస్తుండగా శిరీషాతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇంటో పెద్దలను ఇద్దరూ ఒప్పించారు. మదనపల్లెలో ఉన్న తల్లి విఠలమ్మ వద్దకు రెండు రోజులక్రితం వచ్చారు. సోమవారం మదనపల్లెలోని వరుణి ఇంట్లో పెద్దలు పెళ్లిచేశారు. బంధువులు మంగళవారం రాత్రి ఇద్దరికి శోభన ఏర్పాట్లు చేశారు.

రాత్రి 11గంటల వరకు బంధువులతో కలసి వధూ వరులు డాన్సులు చేశారు. అందరిని అనందపరిచి 11.30గంటకు శోభన గదిలోకి వెళ్ళిపోయి గంటన్నర సేపు ఆనందంగా గడిపారో లేదో బుధవారం తెల్లవారుజామున సుమారు ఒకగంట ప్రాంతంలో శోభన గదిలోంచి అత్తమ్మా.. అత్తమ్మా.. నీ కొడుకు ఉలుకు పలుకు లేకుండా పడిఉన్నాడు. రా అత్తమ్మా..వచ్చి లేపుదువురా అంటూ కోడలుగదిలోకి పిలుచుకుపోయింది. దీంతో కొడుకు అపస్మారక స్థితిలో ఉండడంతో అత్తా కోడలు ఇద్దరు కేకలు వేశారు. దీంతో స్థానికులు బంధువులు అక్కడికి చేరుకొని తులసీప్రసాద్‌ను హుటాహుటిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈవార్త దావానలంలా వ్యాపించింది. అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన తిరుపతి జిల్లా పాకాల మండలం దామలచెరువు కిట్టకింద ఊట్లపల్లెకు తీసుకెళ్లారు. మెట్టినింటా, పుట్టినింటా అంతులేని విషాదచాయలు అలముకొన్నాయి. ఈసంఘటనకు సంబంధించి తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు.

## జగన్నాథపురంలో అక్రమ తవ్వకాలపై ఆర్డీఓ విచారణ

### వైఎస్సార్సీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్‌కుమార్ ఫిర్యాదుపై కదిలిన యంత్రాంగం

**తాడేపల్లిగూడెం,సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం రూరల్ మండలం జగన్నాథపురం గ్రామంలో అక్రమ చెరువు తవ్వకాలపై ఆ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు, మాజీ యంపిపి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంతప్‌కుమార్ ఫిర్యాదు మేరకు భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజు బుధవారం విచారణ నిర్వహించారు. గ్రామంలో జరిగిన అక్రమ చెరువు తవ్వకాలపై ఫిర్యాదు చేసినా గ్రామ రెవెన్యూ అధికారులు, తాహశీల్దారు సక్రమంగా స్పందించకపోవడంతో స్పందన కార్యక్రమంలో సంపత్ ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా భీమవరం ఆర్డీఓ దాసి రాజుకు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన బుధవారం జగన్నాథపురం గ్రామం వచ్చి సచివాలయంలో విచారణ నిర్వహించారు. ఫిర్యాదిదారుడు ముప్పిడి సంపత్ కుమార్ నుంచి స్టేట్‌మెంట్ తీసుకోవడంతో పాటు విఆర్వోలను విచారించారు. విచారణ అనంతరం ఆర్డీఓ దాసి రాజు మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది మే 19వ తేదీన జగన్నాథపురం గ్రామంలో చెరువు తవ్వకంపై ఫిర్యాదు రాగా స్థానిక రెవెన్యూ అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో జూన్ 20న స్పందనలో సంపత్‌కుమార్ ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాను విచారణకు వచ్చానన్నారు. సమయాభావం వలన తాను రావడం ఆలస్యమయిందన్నారు. గ్రామంలో అక్రమంగా చెరువు తవ్వుతున్నారని స్థానిక విఆర్వోలతో పాటు తాహశీల్దార్‌కు ఫిర్యాదు చేసేందుకు సంపత్ కుమార్ ప్రయత్నించినప్పటికీ వీరి నుంచి సరైన స్పందన రాకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అయితే ఇక్కడకు వచ్చివిచారించిన తర్వాత ఈ వ్యవహారంలో తమ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం ఉందని భావిస్తున్నామని, దీనికి చింతిస్తున్నామన్నారు. జరిగిన దానిపై విఆర్వో ను సంజాయిషీ కోరతామని చెప్పారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని తాహశీల్దార్‌ను మందలించి హెచ్చరించడం జరుగుతుందని ఆర్డీఓ దాసి రాజు స్పష్టం చేశారు. విచారణ నివేదిక కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందన్నారు. సంజాయిషీ నోటీసుకు ఇచ్చే సమాధానాన్ని బట్టి విఆర్వో పై తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంగా ఉండవలసిన అవసరం ఉందని, అధికారులు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులకు, పెద్దలకు సముచిత గౌరవం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఆర్డీఓ రాజు సూచించారు.

**చర్యలు ఏమి తీసుకుంటారో వేచి చూస్తాం : సంపత్**

విచారణ అనంతరం సంబంధిత బాధ్యులైన రెవెన్యూ అధికారులపై చర్యలు ఏమి తీసుకుంటారో వేచి చూస్తామని ఫిర్యాదిదారుడు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్ కుమార్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. గ్రామంలో కాకర్ల ప్రసాద్ అనే రైతు అక్రమంగా చెరువు తవ్వడానికి ప్రయత్నించగా తాను ఫిర్యాదు చేసేందుకు తాహశీల్దార్‌కు స్వయంగా ఫోను చేయగా స్పందించకపోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లానన్నారు. అక్రమంగా చెరువు తవ్వడానికి ప్రయత్నించిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోగా అతనితో అధికారులు కుమ్మక్కై పైపులైనుకు గట్టు వేసుకోవడానికి మట్టి తవ్వినట్లుగా తప్పుడు నివేదికలు సృష్టించి ఉన్నతాధికారులను తప్పుతోవ పట్టించారన్నారు. మండలరెవెన్యూ అధికారులు తీరువలన ప్రజలకు అన్యాయం జరగడంతో పాటు ప్రభుత్వానికి, పార్టీకి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. గ్రామంలో అక్రమ చెరువులు తవ్వకాన్ని రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకుని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. బాధ్యులైన విఆర్వోలు పైన, తాహశీల్దార్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విచారణలో ఆర్ఐ, సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల సంరక్షణ కేంద్రాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి వుంటుందని ఎపి పిల్లల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు స్పష్టం చేసారు.బాలల న్యాయచట్ట ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లల రక్షణ,సంరక్షణ అవసరమైన, నిరాధరణకు గురైన బాలలను వసతి గృహాల్లో చేర్పించే ముందు తప్పని సరిగా ఆయా జిల్లాల అధికారులచే దృవీకరించిన లైసెన్స్ విధిగా ఉండాలన్నారు. బాలలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సహాయక చర్యలు, విద్య,వైద్యం,మంచి ఆహారం అందుబాటులో ఉండాలన్నారు.ఆ దిశలో సంరక్షణ కేంద్రాల పనిచేస్తున్నాదా,లేదా అనే అంశంపై అధికారులు గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

బాలల సంరక్షణ కేంద్రాలను తరచుగా ఆయా జిల్లా స్థాయి అధికా రులు తనిఖీ చేయాలన్నారు. అధికారులు బాల హక్కుల ఉల్లంఘన జరుగకుండా పర్యవేక్షించాల న్నారు. సంరక్షణకేంద్రాల్లో బాలలకు మౌలిక సదుపాయాల కల్పన, భద్రత ఉందా? లేదా? అన్నవిషయంపై పర్యవేక్షణ చేయాలన్నారు. బాలల సంరక్షణ కేంద్రాలు అనుసరిస్తున్న విధి,విధానాలపై నిఘా ఉండాలన్నారు. సంరక్షణ కేంద్రాల్లో విద్యార్థులకు చదువు అందుబాటులో ఉండాలన్నారు. వారు స్వయం నియంత్రణ దిశకు వచ్చేందుకు వీలుగా సహాయక చర్యలు అవసరమన్నారు.

## కండక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావుని సత్కరించిన ఆర్టీసీ ఎండి తిరుమలరావు

### కవి, రచయిత, వ్యాసకర్తగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్టీసీ కండక్టర్

**సచివాలయం. సెప్టెంబరు14. ప్రభాతవార్త:** కవిగా, రచయితగా, వ్యాసకర్తగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్టీసీ గుంటూరు-2 డిపో కండక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావుని సతిసమేతంగా ఆహ్వానించి, ఆర్టీసీ అధికారుల సమక్షంలో బుధవారం ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఆయన ఛాంబర్‌లో పుష్ప గుచ్ఛాన్ని అందించి, శాలువాతో ప్రత్యేకంగా సత్కరించి అభినందించినట్లు అధికారులు తెలిపారు. కండక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ఆర్టీసీ అధికారుల మన్నలు పొందడమే కాకుండా, కథలు, కవితలు, వ్యాసాలు, శీర్షికలతో పాటు సాహిత్యం అన్ని కలుపుకొని ఇప్పటి వరకు దాదాపు 500 లకు పైగా రచనలు సాగించి ఎన్నో అవార్డులు, రివార్డులు కూడా పొందారన్నారు.ముంబై తెలుగు మీడియా వారి ఆంధ్ర సాహిత్యరత్న పురస్కారం, గురజాడ వారి సాహిత్య పురస్కారం, మర్కాపురం వారి టంగుటూరి ప్రశ్నంసా పురస్కారంతో పాటు 2008లో జరిగిన అమెరికా వారి ఆటా అవార్డును గెలుచుకొని రూ.50 డాలర్ల చెక్కుతో పాటు ప్రసంశ పత్రాన్ని అందుకున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్టీఆర్ జాతీయ పురస్కారం మరియు ఎఎన్ఆర్ పురస్కారాలతో పాటు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా నిజామాబాద్‌లో నిర్వహంచిన కవితల పోటీలలో బహుమతి కూడా అందుకుని ప్రసంశలు పొందారన్నారు.

## భక్తుల భద్రతకు ప్రాధాన్యత

### తిరుమల ఘాట్‌రోడ్డులో నిరంతరాయంగా కూంబింగ్

**తిరుమల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో 27వతేదీ నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటూ, భక్తులకు భద్రత పరంగా ఎక్కడా రాజీలేని ధోరణితో విధులు నిర్వహించాలని తిరుపతి ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలవీక్షణతోబాటు స్వామివారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గట్టి చర్యలు తీసుకో వాలన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్, వాహన సేవల వీక్షణకు మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, ప్రవేశనిష్క్రమణ మార్గాలు సాఫీగా వుండాలన్నారు. దొంగతనాలు జరగకుండా చూడాలని, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. అవసరమైన అదనపు సిసికెమెరాలు ఏర్పాటు దిశగా బుధవారం మాఢవీధులను తనిఖీచేశారు. ఆలయం పరిసరాలు, మాఢవీధులు, క్యూలైన్ల నిర్వహణ, కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలించారు.

## నిబద్ధత గలవారైతే ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రావాలి

### మంత్రి మేరుగ నాగార్జున

**సచివాలయం సెప్టెంబర్14, ప్రభాతవార్త:** నిబద్ధతగల ప్రజా విశ్వాసంతో నాయకునిగా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుని ఉద్దేశించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. బుధవారం సచివవాలయంలో మంత్రి మాట్లాడుతూ రాజధాని అంశానికి సంబంధించి చర్చకు రావాలని మా ప్రభుత్వం తీసుకునే మూడు రాజధానుల నిర్ణయంపై సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2023 ఏప్రిల్‌కి విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి తీరుతామని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని నిర్ణయాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ దళిత బహుజనుల ముద్దుబిడ్డ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు. చంద్రబాబు నేనే నిర్మించానని చెప్పుకునే రాజధానిలో దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు స్థానం లేకుండా ఆర్థిక అసమానతలను ఎత్తిచూపి అవమానించారన్నారు.ముఖ్యమంత్రి దళితులకు మేలు చేస్తుంటే ఓర్చుకోలేక అర్థంలేని విమర్శలు చేస్తూ ప్రజావ్యతిరేకతను మూటగట్టుకంటున్నారని తెలిపారు. ప్రాంతీయ అసమానతలను అంతర్గత కులవివాదాలను, వర్గవైషమ్యాలను అడ్డుగా పెట్టుకుని చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తాం

### బ్రహ్మోత్సవ బుక్‌లెట్ ఆవిష్కరణలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** రెండేళ్ల తరువాత కలియుగవైకుంఠం తిరుమలలో భక్తుల మధ్య శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని, ఇందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఈనెల 27వతేదీ నుంచి అక్టోబర్ 5వరకు తొమ్మిదిరోజులపాటు రోజుకు రెండు వాహనసేవలపై స్వామివారు ఊరేగనున్నారన్నారు.

బ్రహ్మోత్సవాల వాహన సేవల వీక్షణతోబాటు మూలవిరాట్టు దర్శనం భక్తులకు సంతృప్తికరంగా చేయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. తొమ్మిది రోజులు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బుక్‌లెట్లను బుధవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, న్యాయాధికారి రెడ్డప్ప రెడ్డి, బోర్డుసెల్ డిప్యూటీ ఇఓ కస్తూరి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిపాటు జరిగే ఉత్సవాల్లో తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాధాన్యత వుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆ ప్రత్యేకమైన తొమ్మిది రోజులు ఉదయం, రాత్రి వాహనసేవల వివరాలు, 20వతేదీ కోయిల్ ఆళ్వారు తిరుమం జనం, 26వతేదీ సాయంత్రం అంకురార్పణ, 27న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహన సేవ, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్సవం, 5న చక్రస్నానం ముఖ్యఘట్టాలన్నారు. ఈ ఏడాది వాహనసేవలు ఉదయం 8గంటలకు మొదలవుతాయని, రాత్రి 7గంటలకు ఆరంభమవుతాయని తెలిపారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇఓ తెలిపారు.

## 20న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 19న విఐపి బ్రేక్ సిఫార్సు రద్దు



**తిరుమల, సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అంగరంగవైభవంగా జరగనున్న శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఘట్టానికి తొలి శ్రీకారంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. బ్రహ్మోత్సవాలు ఆరంభానికి ముందు వచ్చే మంగళవారం 20వతేదీ ఈ మహాయజ్ఞాన్ని ఆలయ అధికారులు, అర్చకులు భక్తితో నిర్వహిస్తారు. సుగంధ పరిమళద్రవ్యాలతో శుద్ధిచేస్తారు. ఏడాదిలో నాలుగుసార్లు తెలుగువారి నూతన సంవత్సరం "ఉగాది"పర్వదినం, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి, వార్షిక బ్రహ్మోత్స వాలు" ముందు ఆలయశుద్ధితో ఘట్టం మొదలవుతుంది. మంగళవారం అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. అలాగే 20వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేయడంతో 19వతేదీ ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## భార్యను, కన్నబిడ్డను కడతేర్చిన కసాయి భర్త

### భార్య మృతదేహం లభ్యం

### చిన్నారి మృతదేహం కోసం పోలీసులు గాలింపు



మృతిచెందిన పావని, అమృత (ఫైల్)

**రేణిగుంట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** అనుమానమే పెనుభూతంగా మారి కట్టుకున్న ఇల్లాలిని, కన్నబిడ్డను వదిలేసి మరో పెళ్లి చేసుకుని భార్య, పసిబిడ్డను అతి దారుణంగా కడ తేర్చిన కసాయి భర్త ఉదంతం బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.... చిత్తూరు జిల్లా రేణిగుంట మండలం గురవరాజుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన కుమార్(23), పావని(19)లు ప్రేమించుకుని గత రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. వారికి సంవత్సరం క్రితం అమృత అనే చిన్నారి జన్మించింది. అప్పటి నుంచి దంపతులిద్దరి మధ్య కీచులాటలు ప్రారంభమయ్యాయి. బిడ్డ తనకు పుట్టలేదనే అనుమానం ప్రారంభమై చివరకు పెనుభూతమై తరచూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో భార్యను, బిడ్డతో సహా వదిలేసి నగరికి చెందిన మరో యువతిని వివాహం చేసుకున్నాడు. అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చేవాడు. ఈ నేపథ్యంలో గత ఆదివారం గురవరాజుపల్లికు వచ్చి చేపలు పట్టుకోవడానికి రమ్మంటూ భార్యను బిడ్డతో సహా తీసుకుని గ్రామ సమీపంలోని ఇసుక వాగు వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ భార్యను కొట్టి బిడ్డతో సహా ఇసుకవాగులో పడేశాడు. ఏమీ తెలియనట్లు వెళ్లిపోయాడు. బిడ్డ కుమార్తె కనిపించడం లేదంటూ సోమవారం పావని తల్లిదండ్రులు రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అర్బన్ సీఐ సుబ్బారెడ్డి చిన్నారి, మహిళ మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు చేశారు.

బుధవారం భర్త కుమార్ రేణిగుంట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తానే తన భార్యను, బిడ్డను చంపి ఇసుక వాగులో పడేసినట్లు తెలిపారు. దీంతో పోలీసులు డీఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో సీఐ సుబ్బారెడ్డి నేతృత్వంలో ఎస్ఐ ఈశ్వరయ్యతో కలిసి సంఘటనా స్థలంకు చేరుకున్నారు. అప్పటికే యువతి మృతదేహం బాగా ఉబ్బిపోయి నీటిలో తేలుతూ కనిపించింది. పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. చిన్నారి మృతదేహం లభ్యం కాలేదు. వాగులో నీటి ప్రవాహం కాస్త వేగంగా ఉండడంతో దూరంగా కొట్టుకుపోయి ఉంటుందని డీఎస్పీ రామచంద్ర విలేకరులకు తెలిపారు. పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముద్దాయిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. ఇరువురికి వివాహమై రెండు సంవత్సరాలు అయినందు వల్ల కేసును తహసీల్దార్ సమక్షంలో విచారణ జరుపుతామన్నారు.

వార్త

ముందుగా తనతో తాను కరచాలనం చేసుకోవడం అనేది మనిషన్న ప్రతివాడి బాధ్యత.(తనను తానెరుగుట)

- హెన్రీవింక్లర్ శ్రీ

# ఇంకెన్నాళ్లీ వెట్టిచాకిరి?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా, ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధానంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఎర్రబుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడాన్ని అయిదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం రద్దు చేసినా ఇంకా విఐపిల రాకపోకలను తెలిపే హారన్ మోతలు (సైరన్) తగ్గలేదనే చెప్పొచ్చు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మినహాయింపు ఇచ్చారు. ఎర్ర దీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్ర మోటార్ వాహనాల నిబంధనలు 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించారు. బుగ్గకార్లే కాదు విఐపి సంస్కృతి వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ ఇంకా ప్రజాస్వామ్యంలో కొనసాగడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదోఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నది. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్‌కాలం నుండే ఈ దుస్సంప్రదాయాన్ని పార ద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ ఆర్డర్లీ వ్యవస్థకు సుదీర్ఘచరిత్ర ఉంది. పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు అప్పట్లో ఈ ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ పాలకులు ప్రవేశ పెట్టారు. ఇటీవల మద్రాసు హైకోర్టు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతిభద్రతల పరిరక్షణార్థం తుపాకి ఫైరింగ్‌లో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందిని కొందరు ఉన్నతాధికారులు తమ ఇళ్లలో పనివాళ్లుగా వినియోగించుకుంటుండడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆనాడు అధికారులకు వచ్చే ఫోన్‌కాల్స్‌ను రిసీవ్ చేసుకునేందుకు వ్యక్తిగత రక్షణ కల్పించేందుకు ఇతర పనుల్లో సహాయసహకారాలు అందించడం కోసం ఈ వ్యవస్థను తీసుకువచ్చారు. ఏస్థాయి అధికారికి ఎంతమంది ఆర్డర్లీ ఉండాలో కూడా నిబంధనలను రూపొందించారు. రానురాను ఇంటి పనులు, వంట పనులతోపాటు అనేక సొంత పనులకు వినియోగించుకుంటుండడంతో ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని గతంలో డిమాండ్లు వెల్లువెత్తాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ మృతిచెందడంతో ఈవ్యవస్థ రద్దుకు డిమాండ్ పెరిగింది. ఎట్టకేలకు రద్దు చేయకతప్పలేదు. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్య నాయుడు నేతృత్వంలోని పార్లమెంటరీ స్థాయిసంఘం ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించు కుంటున్న అధికారులకు కాంపెన్సటరీ అలవెన్సు కింద 160 నుంచి 250 రూపాయల వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా యథావిధిగా కొనసాగించారు. ఇటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సటరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీను నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31న కాంపెన్స టరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సు రద్దు కావడంతో ఆర్డర్లీని నియమించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు అయింది. ఈ వ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీ వ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో, తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్నవారు తమ గోడును వెల్లబోసుకున్న ప్పుడు విచారణలు చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఒక్క విషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, పోలీసు ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక, మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివిన వారితోసహా ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషన్ విద్యను అభ్యసించినవారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగా మగ్గిపోతున్నారు. ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరునేతలు వ్యక్తిగత పనుల కోసం వాడుకోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం తుపాకి వాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు. ఈఆర్డర్లీ అనే పేరు అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్నవిషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మ గౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఎవరి గురించి అయినా చెప్పాల్సి వస్తే వారిలోని మంచిని చెప్పండి. వారిలోని చెడును మాత్రం నీ మనస్సులోనే దాచుకోండి.



ఎం.గోర్కీ

కసరత్తు శరీరానికి పటుత్వం కలిగిస్తుంది. చదవడం మనస్సును పదును పెడుతుంది.



ఆర్.స్టీల్

## ప్రజావాక్కు



### కార్యాలయాల నిర్మాణం త్వరగా చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలో పలుకేంద్రసంస్థలకు గత ప్రభుత్వ హయాంలో వాటికార్యాలయాల నిర్మాణానికి భూములు కేటాయించినా ఆయా సంస్థలు మూడున్నర సంవత్సరాలు గడిచినా నిర్మాణాలు ప్రారంభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర హైకోర్టు అమరావతే రాష్ట్రరాజధాని అని ఆరు నెలల క్రితం విస్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, మేధావులు, ఉద్యోగ సంఘాలు అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా నిర్మించడానికి గట్టిగా పోరాడాలి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు, భావితరాల అవసరాలకు చాలా అవసరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పోయేది నాయకులే, పార్టీ కాదు

రాష్ట్ర విభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడిపోయారు. వీరిలో చాలామంది మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు, ఇప్పుడు టిఆర్‌ఎస్ బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వీరికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రా ల్లోనూ కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు. అయితే పార్టీనివీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల దయాదాక్షిణ్యాలువీరిపై మెండుగాఉండేవి. అందువల్లనే ఎమ్మెల్యే, ఎంపిమంత్రులు కాగలిగారు. కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆడపిల్లలను కాపాడుకోవాలి

నేడు ఎంతోమంది ఆడపిల్ల పుట్టిందని ఆ పసిగుడ్డులను చెత్త కుప్పల్లో, ఖాళీప్రదేశాలలో, పడేసివెళ్లిపోతున్నారు. మరికొందరు చెరువుల్లో, ఇంకొందరు రైళ్ల మరుగుదొడ్లలో పడేస్తున్నారు. ఎంత అమానుషం, దారుణం. ఆడపిల్ల పుట్టిందంటే పూర్వజన్మ సుకృతంవల్లనే. వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతే పట్టెడన్నంపెట్టి ఆదరిస్తున్న కూతుళ్లెందరో ఇంకా ఈ సమాజంలో ఉన్నారు. ఆడపిల్లలు గుండెల మీద కుంపటికాదు. వాళ్లు కన్న తల్లిదండ్రులని గుండెల్లో పూజించే మనస్సున్న అమృతమూర్తులు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పేరుకుపోతున్న సెస్సు బకాయిలు

గ్రంథాలయాల అభివృద్ధికి స్థానిక సంస్థలు చెల్లించే సెస్సులే ప్రధాన వనరు. జిల్లా గ్రంథాలయ సంస్థకు ఏటా చెల్లించాల్సిన సెస్సు కొన్నేళ్లుగా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. దీంతో గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతుంది. స్థానిక సంస్థలు వసూలు చేసే ఇంటి పన్నుల నుంచి 8శాతం గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి. ఈ సెస్సు నుంచే ఉద్యోగుల జీతాలు, పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలకొనుగోలు, మౌలిక సదుపాయాల కల్పన జరగాలి. ఇప్పటికే వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రంథాలయాలు పన్నుబకాయిలు వసూలు కాకపోవడంతో మరింత దిగజారిపోతున్నాయి. సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. బకాయిలు కొంతమేరకైనా చెల్లిస్తే కొన్ని సమస్యలైనా తీరుతాయని గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు అభిప్రాయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషాదం నింపిన అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఏడుగురు మృత్యువాతపడడం బాధాకరం. స్కూటర్లు ఒక్కొక్కటిగా వరుసపెట్టి పేలడంతో ఆ ప్రాంతంలో భారీ శబ్దాలు వచ్చాయని అంటున్నారు. దట్టమైన పొగ, మంటలు షోరూంపైన ఉన్నరూబీహోటల్‌కు వ్యాపించాయనీ హోటల్ లోదిగిన పలువురుపొగలకు ఉక్కిరిబిక్కిరయ్యారని తెలుస్తుంది. ఏం జరుగుతుందో తెలిసేలోపేకొందరు సజీవదహనం అయ్యారు. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి. ఇంకొందరు ప్రాణభయంతో పైనుంచి కిందకు దూకారు. తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈఘటనలో ఏడుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరోనలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### దురాశ దుఖానికి చేటు

సభలు, సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారంచేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వీఆర్‌ఏల బాధలను పట్టించుకోండి

**ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాలకోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు, వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు, విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నారు. వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపో వడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వారి సమస్యలను పరిష్కరించాలి.**



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం రాక ముందు నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ గొప్పలు చెప్పిన పాలకులు అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడున్నర సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంత వరకూ వీఆర్‌ఏల సమస్యలను దాదాపు రాయభైరోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం దాదాపు 23వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు కారుణ్య నియామకం ద్వారా 20వేల మంది, ఉమ్మడి రాష్ట్రంలోనే ఎపిపిఎస్సీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా మూడువేల మంది నియామకం అయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమపథకాలు, అనేకరకాల సేవలు గ్రామాల్లో వీఆర్‌ఏలు ప్రజలకు అందిస్తున్నారు. గతంలో వీరిని సుంకరి, నీరడి, తలారి, నేతిసింది, మస్కూరి, గ్రామసేవకులు, అని రకరకాల పేర్లతో పిలిచేవారు. ప్రస్తుతం గ్రామ రెవెన్యూ సహాయకులుగా పిలవబడుతున్నారు. గ్రామాల్లో చెరువులను, కుంటలను, కుంట శిఖాలను ప్రభుత్వ భూములను పరిరక్షించేది కూడా వీఆర్‌ఏలే. దాంతోపాటు పంటల నమోదులో కీలకపాత్ర పోషించేవారు వీరే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వరదలు, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు, కరోనాలాంటి రోగాలు ప్రబలినప్పుడు అత్యవసరంగా ఎప్పటికప్పుడు నష్టాన్ని అధికారులకు తెలపడంలో, అధికారుల నుంచి వచ్చే సహాయ సహకారాలను ప్రజలకు అందించే విధులు నిర్వహిస్తారు. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 36 రకాల విభాగ అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు వారికి క్షేత్రస్థాయిలో సహాయసహకారాలు అందించి వారికి అండగా ఉంటారు. పోలీసు డిపార్ట్‌మెంట్ వారికిగ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగినప్పుడు, రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు, గుర్తుతెలియని శవాలు లభ్యమైనప్పుడు ఎప్పటికప్పుడు పోలీసు వారికి సమాచారం అందించి శాంతిస్థాపనకు తోడ్పడే గ్రామ రక్షకులు వీఆర్‌ఏలే. నీటిపారుదల శాఖకు సంబంధించిన చెరువులు, కుంటలు, ఆయకట్టుపరిధి పంటలు, ఆనకట్ట నాణ్యత గురించి, కాలువల ద్వారా పంట సేద్యానికి అందించే నీరు పరిధి, పంటల నీటి తీరువా వసూలు చేసేదీవీరే. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ కాపాడేది వీఆర్‌ఏలు. వీఆర్‌ఏలు టెక్నికల్‌గా రెవెన్యూ సహాయకులే అయినా అన్నిశాఖల కోసం పని చేస్తున్నారు. వైద్యవిధాన పరిషత్‌కు సేవలందించడంలో భాగంగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో శుక్రవారం డ్రై డేలో పాల్గొంటున్నారు. ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో కీలకంగా పనిచేశారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, జనన, మరణ ధ్రువీకరణలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి అన్ని పథకాల అమలులో వీఆర్‌ఏల పాత్ర ఉన్నది. గ్రామాల్లో



ఇసుక, వృక్ష సంపదను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని ఇసుక మాఫియా కుట్రలకు చాలా మంది బలయ్యారు. అనేకమంది వీఆర్‌ఏల మీద దాడులు జరుగుతున్నాయి. అయినా వీఆర్‌ఏలు వెనక్కితగ్గకుండా వారి బాధ్యతలను నిర్వర్తిస్తుంటే రాష్ట్రప్రభుత్వం వారికి ఇస్తున్న గుర్తింపు ఏది? అన్నింటిలో కీలకపాత్ర పోషిస్తున్న వీఆర్‌ఏలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవవేతనం రూ.10,500 మాత్రమే. పని ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం తమను ఉద్యోగులుగా గుర్తించి పే స్కేలు అమలు చేయడం లేదని వీఆర్‌ఏలు బాధపడుతున్నారు. ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి జీతాలు పెంచుతున్నట్లు వీఆర్‌ఏల జీతాలు కనీస వేతనాలు పెంచమని వీఆర్‌ఏలు కోరుతున్నారు. ఇక ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగినవారికి ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించి రెండేళ్లు కావస్తున్నది. ఈ హామీని అమలు చేయాలని అనేకసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రెవెన్యూ ఉన్నత అధికారులకు దరఖాస్తులు ఇచ్చి దండాలుపెట్టినా పెడచెవినపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దఫదఫాలుగా నిరసనలు తెలిపితే పోలీసులతో అరెస్టులువంగూరు చేయించి, నిర్బంధించారు. అనేక మంది వీఆర్‌ఏలను గాయపరిచారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోయారు. 2020 సెప్టెంబర్ 9న శాసనసభలో నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రతిపాదిస్తూ వీఆర్‌ఓ వ్యవస్థను రద్దు చేసి వీఆర్‌ఏలను కొనసాగిస్తాం వీఆర్‌ఏలు తరతరాలుగా అతితక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నారు. నూటికి 95శాతంమంది ఎస్సీ, ఎస్టీ, బిసిలు. ఎంబిసిలే ఎక్కువగా ఉన్నారు. వీరంత సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత వర్గాలే. వారికి న్యాయం చేస్తాం, పేస్కేల్ ఇస్తాం. వయసు పైబడిన తండ్రుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తాం. చదువు కున్న వారికి విద్యార్హతలను బట్టిప్రమోషన్లు కల్పిస్తామని స్వయాన ముఖ్యమంత్రే నిండు అసెంబ్లీలో ప్రకటించారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్నా అమలుకు నోచుకోలేదు. పేస్కేలు వస్తేబతుకులు మారుతాయి. జీతం పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వస్తుందని ఆశించి ఎదురు చూస్తున్న వీఆర్‌ఏలకు నారాశే మిగిలింది. వేలాదిమంది వీఆర్‌ఏలు చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించి, నిరసనలు తెలిపిన ఫలితంగా రెండవసారి అసెంబ్లీలో సిఎం వీఆర్‌ఏ గురించి మాట్లాడుతూ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని చెప్పికూడా నాలుగు నెలలు దాటింది. కానీ ఇప్పటివరకు ఏఒక్కఫైలు కూడా కదలలేదు. 2017 ఫిబ్రవరిన ప్రగతిభవన్‌లో వీఆర్‌ఏ సంఘాల నాయకుల సమక్షంలో వీఆర్‌ఏలందరికీ సొంత గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని, అర్హత కలిగిన వీఆర్‌ఏలందరికీ వీఆర్వో, అటెండర్, వాచిమెన్, జీపు డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్, తదితర ఖాళీ ల్లో ప్రమోషన్లు కల్పిస్తామని ప్రతినెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగా జీతాలు చెల్లిస్తామని కూడాముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఐదేళ్లు దాటుతున్నా దానికి అతీగతీలేదు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాల కోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు, వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు, విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులుపడుతున్నారు. వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి సమస్యలను పరిష్కరించాలి. ●

# ప్రకృతిని కొల్లగొడుతున్న విహారయాత్రలు

పూసాల సత్యనారాయణ

"ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు" విహారయాత్రలు ప్రకృతిని వెంటాడి ఏడిపించుతున్నాయి అనడానికి గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తనే సాక్ష్యం. వెండి కొండలు కనువిందు చేసే హిమాలయాలు, మను దోచుకునే మానససరోవరం ఎంత సేపు చూసినా తనివి తీరదు. అవి ప్రకృతి ప్రేమికులను రా రమ్మని పిలుస్తుంటాయి. వారు తిని పారవేసే చెత్తను మాత్రం ప్రకృతి జీర్ణించుకోలేకపోతుంది పాపం! చార్ ధాం యాత్రకైతే ఒక్కో సీజన్‌లో దాదాపు ముప్పది నాలుగు లక్షల మంది వెళుతున్నారట. ప్రాణాలకు తెగించి మరీ ఎంతో కష్టమైన ఎవరెస్టును ఎక్కడానికే యేటా వేలమంది ఉబలాట పడుతున్నారంటే దానికున్న క్రేజీ ఎంతో అర్థం చేసుకోవచ్చు. వీళ్ల కోరికలు నెరవేరుటకు ఇంతకు అక్కడ ఏమి జరుగుతుంది తెలుసుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వం కళ్లు తెరిచి విహారయాత్రలకు కళ్లెంవేయాలి. లేనియెడల ముంచుకొస్తున్న ముప్పు తప్పదు. లక్షల సందర్శకుల కొరకు వసతి, రవాణా, సౌకర్యాలు కల్పించే నిమిత్తం అడవులను నరికి, కొండలను తొలిచి భవన నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యుత్ ప్రాజెక్టులు కడుతున్నారు. రోడ్లు వంతెనలు వేస్తున్నారు. హోటల్‌లు ఇతర భవనాలు అనుబంధ వ్యాపారాల కేంద్రంగా విస్తరిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ ఉష్ణోగ్రతలను పెంచుటకు ముఖ్య కారకాలు. పర్యాటకులు వారితో తెచ్చుకున్న ఆహారపదార్థాల్ని తిని ఎక్కడ పడితే అక్కడే పడేసిన ఫలితంగా, టన్నుల కొద్దిచెత్త పోగు అవుతుంది ఎవరెస్టు శిఖరాన ప్రపంచంలోనే ఎత్తైన చెత్త కుప్పగా తయారైంది అనడంలో అతిశయోక్తి లేదు. వాడి పారేసే వస్తువులతో కుప్పలు తెప్పలుగా ప్లాస్టిక్ పోగు అయి నీటి మార్గాలకు అడ్డుపడి నేలకు ఊపిరి ఆడకుండా చేస్తుంది. యాత్రికులను తీసుకెళ్లే గుర్రాలు, గాడిదలు, వాటి వ్యర్థాలు పర్యావరణాన్ని చిందరవందర చేస్తూనే ఉన్నాయి. ఆనందం ఒక దిక్కు దుఃఖం మరో దిక్కు అన్నట్లుగా ఉన్నది. ఇవి పర్యాటకులు ఏ మాత్రం పట్టించుకునే స్థితిలో లేరు. ప్రభుత్వంమాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా దురదృష్టకరం. విహార యాత్రలతో, హిమాలయ ఉష్ణోగ్రత దాదాపు రెండు డిగ్రీల సెల్సియస్ దాకా పెరిగిందని అంచనా. భూతాపం ఒక్క డిగ్రీ పెరిగినా చాలు వాతావరణం అల్లకల్లోలం కావడానికి. మంచుకొండలు కరిగిపోతున్నాయి. మూడవ ధ్రువంగా పేరొందిన హిమాలయాల్లో పాతికేళ్ల క్రితంతో పోలిస్తే రెట్టింపు వేగంగా మంచు కరిగిపోతుందట. చేజేతులా కొని తెచ్చుకుంటున్న ప్రమాదమే పెరుగుతున్న భూతాపం మరి! దీనికి తోడుగా కర్బన వాయువుల విడుదల అడవులు నరికి వేతగనుల తవ్వకం, బొగ్గు వాడకం, విపరీతమై ట్రెక్కింగ్, పర్యాటకుల రద్దీ మంచు కొండలు కరిగిపోవడానికి కారణం అని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి సంరక్షణ చాలా అవసరమని పర్యాటకాన్ని చూసుకుంటే నష్టాలను కొన్ని తెచ్చుకోవడమే అవుతుందని తేటతెల్లమైంది. మంచు ఫలకాలు కరిగిపోతుంటే జీవనాధారంగా ఉన్న సెలయేళ్లు యేళ్ల తరబడి ఆమట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి. కొంతప్రాంతాల్లో నివసించే వారికి తాగు నీరు లభించదు. భూతాపం వలన మంచు పర్వతాలు కరిగి నదులకు వరదలు వచ్చి పరీవాహక ప్రాంతాలని దెబ్బతిస్తాయి. వన్యప్రాణులు కనుమరుగు అవుతున్నాయి. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. మనుషుల సంచారం పెరిగేకొద్దీ అరుదైన ఔషధ మొక్కలు మెల్లమెల్లగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. మరో ముఖ్యమైన అంశం ఏమనగా పెర్మాఫ్రాస్ట్. ఇది ధృవ ప్రాంతాలలో భూమి ఉపరితం క్రింది పొర. శతాబ్దాలుగా ఘనీభవించి ఉన్న ఈ పొర మంచుతో పాటు ఇది కరగడం ప్రారంభమైందంటే అందులోనే సూక్ష్మక్రిములు అన్ని డికంపోజ్ అవుతాయి. ఆ క్రమంలో కార్బన్ డయాక్సైడ్ మీథేన్ లాంటి గ్రీన్ హౌజ్ వాయువులు వెలువడుతాయి. వాటివల్ల ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది. యేళ్ల తరబడి ఆ మట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి అని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మంచు కరిగిన నీళ్లన్నీ సముద్రంలోనికి వెళ్లిపోయిన యెడల భూమి ద్రవ్య రాశిలో మార్పు వచ్చి భూభ్రమణం మార్పు వస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇన్ని ప్రమాదాలు పొంచి ఉన్నప్పటికీ, హెచ్చరికలు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఏ మాత్రం స్పందనలేకపోవడం గమనించదగిన విషయం. రోజు రోజుకు పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? పర్యావరణ శాఖ ఉన్నట్లా లేక లేనట్టా! రాజకీయాలు, పదవులు, దర్పం తప్ప సమర్థవంతమైన పరిపాలన ఎక్కడా కాకరావడం లేదు. రాజకీయాలు పక్కకు పెట్టి కళ్లు తెరిచి కరుగుతున్న మంచును ఆపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన పరిశోధనలు ప్రోత్సహించాలి. 'చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు' అన్నచందంగా కాకుండా పుడమి వేడెక్కకుండా చూసే బాధ్యత అందరిపై ఉన్నది. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టవద్దు. ఇప్పటికైనా విహార యాత్రలకు కళ్లెం వేయాలి. నిర్దిష్టమైన సమయాలు నిర్ణయించి పర్యాటకులకు అనుమతి ఇవ్వాలి. వ్యాపార దృష్ట్యా కాకుండా ప్రజా క్షేమం దృష్టిలో పెట్టుకొని పుడమి తల్లిని కాపాడుతారని ఆశిద్దాం. ●

# ఇంజినీరింగ్ రంగానికి తలమానికం 'మోక్షగుండం'



సుంకవల్లి సత్తిరాజు

ప్రతిభ అంటే సంతలో కొని తెచ్చుకునే వస్తువు కాదు. అద్దెకు తెచ్చుకుంటే దొరికేది కాదు. అహోరాత్రులు ఎంతో శ్రమించి, ఎన్నో విషయాలను అధ్యయనం చేసి, అవగాహన చేసుకుని, అన్ని సుఖసౌఖ్యాలను త్యజించి పట్టుదలతో ముందుకు సాగడంలోనే నిజమైన ప్రతిభ వెలికి తీయబడుతుంది. కేవలం స్వప్రయోజనాల కోసం వినియోగించుకునే ప్రతిభ వలన దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదు. నిర్మాణాత్మకమైన ఆలోచనలతో, దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే ప్రతిభ వలన వ్యక్తిగత గౌరవంతోపాటు, దేశ గౌరవం కూడా ఇనుమడిస్తుంది. మేథస్సును సకల మానవాళి ప్రయోజనాల కోసం వినియోగించాలి. ఎంతో మంది మేథావులు తమ సుఖాలను త్యాగంచేసి, ప్రజల కోసం తమ మేథాశక్తిని వినియోగించి, చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయారు. అలాంటి కోవకు చెందిన వాడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య. కొంత మంది వ్యక్తులు కారణజన్ములు. వారి వలన ఎన్నో సత్కార్యాలు జరుగుతాయి. ప్రజల కోసం జీవించి, ప్రజల కోసం శ్రమించి మరణించినా జనహృదయాల్లో మహోన్నత స్థానం సంపాదించి విశేషఖ్యాతినార్జించి ఆచంద్రతారార్కంగా నిలిచిన మహనీయుల జీవితాలను, దేశ ప్రజల క్షేమం కోసంవారు పడిన కష్టాలను, వారి సేవలను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. వర్తమాన చరిత్రను పరిశీలిస్తే ప్రచారాలు, ఆర్భాటాలదే అగ్రభాగం. గోరంత చేసి కొండంతగా చిత్రీకరించుకోవడం భావిచరిత్రకు వక్రభాష్యం చెప్పడమే అవుతుంది. చరిత్రకు కళంకాన్ని ఆపాదించడమే అవుతుంది. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా నిజాయితీ, అంకితభావం, అకుంఠిత దీక్షాదక్షతలతో దేశాన్ని ఉన్నత శిఖరాలపై నిలబెట్టే నిస్వార్థపరులను నిరంతరం స్మరించుకోవాలి. వారి శ్రమను అనుభవిస్తూ సౌకర్యవంతంగా జీవిస్తూ వారి కృషిని మరవడం దౌర్భాగ్యం. మేథావులను, మహోన్నతమైన వ్యక్తులను కనీసం వారి జయంతి సందర్భంగానైనా స్మరించుకోవడం మన సంస్కారం. ఈ దేశానికి తన మేథస్సునంతా రంగరించి, ఎవరికీ సాధ్యం కాని పలు నిర్మాణాలను, అబ్బురపరిచే నీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యం ఈనాటికీ వేనోళ్ల కొనియాడబడుతున్నది. నేటికీ చెక్కుచెదరని జలాశయాల నిర్మాణంలో విశ్వేశ్వరయ్య అనుసరించిన పద్ధతులు ఈనాటి ఆధునిక ఇంజినీరింగ్ పరిజ్ఞానానికి సవాల్‌గా నిలుస్తున్నాయి. ఎలాంటి సౌకర్యాలు లేని నాటికాలంలో యాంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో కేవలం తన మేథస్సునే పెట్టుబడిగా పెట్టి, ఆనకట్టలు కట్టి, లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడంతోపాటు వరద గేట్లను నిర్మించి ప్రజలను వరద ముంపు నుంచి కాపాడిన అత్యంత నైపుణ్యం గల ఇంజినీరింగ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం అనే గ్రామానికి చెందిన వారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు 'మోక్షగుండం' గా స్థిర పడిపోయింది. ఎం.విగా పిలవబడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటకరాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనేగ్రామంలో జన్మించారు. చిక్క బళ్లాపూర్, బెంగళూరు ప్రాంతాల్లో ప్రాథమిక విద్య, మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ డిగ్రీ పూర్తి చేసి, పూనెలో సివిల్ ఇంజినీరింగ్ ఉత్తీర్ణులయ్యారు. ఉపకారవేతనం మీద చదివి, ఇంజినీరింగ్ రంగంలో విశేష ప్రతిభ కనబరచిన విశ్వేశ్వరయ్యను నేటి విద్యావంతులు ఆదర్శంగా తీసుకోవాలి. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా ఎంతో పట్టుదలతో, మనోనిబ్బరంతో చదివి అపారమైన మేథాసంపత్తి గడించి, రాజనీతిజ్ఞుడిగా, ఇంజినీర్‌గా, సేవాతత్పరుడిగా, ఆర్థికవేత్తగా, ఇలా ఎన్నో రంగాల్లో ప్రావీణ్యత గడించారు. మైసూరు సంస్థానంలో దివానుగా పనిచేసి, విద్యారంగానికి విశేష సేవలు అందించారు. పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడ్డారు. అనేక విద్యాలయాల స్థాపనకు కృషిచేశారు. ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత ముంబాయి పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. హైదరాబాద్, ముంబై నగరాల్లో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరవలేనిది. కృష్ణ రాజసాగర్ కన్నడిగుల దేవాలయంగా పేర్కొనబడుతున్నది. మైసూర్‌లోని కృష్ణరాజసాగర్ ఆనకట్ట విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం. 1908వ సంవత్సరం, సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనది వరద ప్రవాహం ముంచెత్తింది. అన్ని వీధులు జలమయమైయ్యాయి. తుగ్యానీ సితంబర్‌గా పిలవబడే నాటి విపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 20వేలకుపైగా ఇళ్లు శిథిలమైపోయాయి. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖ పోర్టురక్షణ కోసం, తిరుమల ఘాట్‌రోడ్ కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషి చేశాడు. భారత దేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు. భారతదేశంలోని పలు విశ్వవిద్యాలయాల ఆయనకు గౌ. డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. అనేక సంస్థల్లో ఆయనకు గౌరవ సభ్యత్వం ఇవ్వబడింది. ఆయనకు ఎన్నో స్వదేశీ, విదేశీ అవార్డులు లభించాయి. బ్రిటిష ప్రభుత్వం కూడా ఆయన మేథస్సుకు మెచ్చి, ఆ దేశపు అత్యున్నత పౌరసత్కారం బ్రిటిష్ నైట్ హుడ్‌తో సత్కరించింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజి నీరింగ్ ప్రతిభకు, ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడమే కాకుండా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించింది. కేవలం భారతదేశంలో మాత్రమే కాదు శ్రీలంక, టాంజానియా వంటి దేశాలు కూడా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించడం భారతదేశానికి గర్వకారణం. విశ్వేశ్వరయ్య జాతికి అందించిన సేవలను, నేటి ఇంజినీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రపంచస్థాయి నైపుణ్యం సంపాదించాలి. ●



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# గుంటూరు వార్త



## యార్డుకు 43వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 43,271 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 41,149 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 9,271 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,500నుంచి 25,200వరకు,ఐదవ నంబర్ రకం రూ.15,800నుంచి 24,000 వరకు, 273 నంబర్ రకం రూ.20,000 నుంచి రూ.24,000 వరకు, 341 నంబర్ రకం రూ.12,500 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.22,500వరకు, బాడిగి రూ.8,000 నుంచి 26,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.





బుధవారం గుంటూరులోని ఎంఎల్ఎస్ గోదాము, సంక్షేమశాఖల వసతిగృహాలను ఆకస్మిక తనిఖీ చేసి రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ చిత్తా ప్రతాప్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# తెనాలిలో మహాపాదయాత్రకు ఘనస్వాగతం

తెనాలి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త: రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రాజధాని రైతులు చేపట్టిన అమరావతి-అరసవల్లి మహాపాదయాత్రకు తెనాలి నియోజకవర్గంలో వైసీపీ మినహా అన్ని రాజకీయపార్టీలు,వివిధ ప్రజా సంఘాల నేతలు మద్దతు తెలిపారు.మండలంలోని నందివెలుగు అడ్డరోడ్డు వద్ద బుధవారం ప్రారంభమైన మహాపాదయాత్రకు నియోజకవర్గంలోని ప్రజానీకం బ్రహ్మరథం పట్టారు.మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో అడుగడుగునా రాజధాని



రైతుల పాదయాత్రకు మద్దతు లభించింది.రూ.5 లక్షల 51 వేల రూపాయల నగదును రాజధాని రైతుల పాదయాత్రకు ధాతలు విరాళంగా అందజేసారు.నందివెలుగు నుండి వివిఎస్ఆర్ కళాశాల వరకు మధ్యాహ్నం వరకు పాదయాత్ర కొనసాగింది.సాయంత్రం 3.30 గంటల నుండి ఐతానగర్,ప్రకాశం రోడ్డు,రజక చెరువు,బోస్‌రోడ్డు,గాంధీచౌక్ మీదుగా మహాపాదయాత్ర కొనసాగింది.ఈ యాత్రలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్,నక్కా ఆనందబాబు,దేవినేని ఉమామహేశ్వరరావు, జివి.ఆంజనేయులు,నజీర్ అహమ్మద్,గోరంట్ల బుచ్చయ్య చౌదరి,అన్నాబత్తుని జయలక్ష్మి,పిల్లి మాణిక్యాలరావు, బిజెపీ జిల్లా



అద్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ,కాంగ్రెస్‌పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు,సిపిఐ నాయకుడు జంగాల అజయ్‌కుమార్ మరియు బిసి సంఘ నాయకులు,ఆమ్ ఆద్మి నేతలు



పాల్గొని మూడు రాజధానుల ప్రకటన విరమించుకోవాలని వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.సా ్వర్థ రాజకీయాల కోసం సిఎం జగన్మోహన్‌రెడ్డి అమరావతిని మూడుముక్కలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాంతీయతత్వాన్ని,వర్గతత్వాన్ని,మతతత్వాన్ని రెచ్చగొట్టేందుకు మూడురాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు.రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను విస్మరించటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసారు.రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా వైసీపీ మంత్రులు,అసెంబ్లీ స్పీకర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు.5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని కొనసాగించేంత వరకు రాజధాని పరిరక్షణ ఆద్వర్యంలో అలుపెరగని పోరాటం చేస్తామని స్పష్టం చేసారు.ఈ మహాపాదయాత్రలో పెద్ద ఎత్తున రైతులు,మహిళలు,జెఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ఐతానగర్‌లో ఉద్రిక్తత

తెనాలి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త: అమరావతి నుండి అరసవల్లికి రాజధాని రైతులు చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం తెనాలి చేరుకుంది.మధ్యాహ్నం నుండి ప్రారంభమైన పాదయాత్రకు పట్టణ ఐతానగర్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.వివిఎస్ఆర్ కళాశాల నుండి భోజన విరామం తరువాత రాజధాని రైతుల మహాపాదయాత్ర ఐతానగర్ లింగారావు సెంటర్‌కు చేరుకునే



ఐతానగర్ వద్ద పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

సమయంలో పోలీసులు ఈ ప్రాంతం నుండి వెళ్ళేందుకు అనుమతి లేదంటూ రైతులను అడ్డుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే నివాసం ఉందంటూ పోలీసులు యాత్రకు అటుగా అనుమతి నిరాకరించారు.పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు ఈ ప్రాంతం గుండా వెళ్ళాల్సిందేనని వాదులాటకు దిగారు.ఉద్రిక్త పరిస్థితుల నడుమ పాదయాత్రను టూటౌన్ పోలీస్‌స్టేషను మీదుగా పక్కన ప్రకాశం రోడ్డులోకి మరల్చారు.స్థానిక ఎమ్మెల్యే మరియు పోలీసుల తీరుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసారు.దాదాపు 200 మంది పోలీసులు బందోబస్తు నడుమ ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కొని పాదయాత్ర పట్టణంలోకి చేరింది.మహా పాదయాత్రను ఐతానగర్ ప్రాంతం గుండా వెళ్ళనీయక పోవడాన్ని పలువురు మహిళలు ఆక్షేపించారు.పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు సంధించారు.రాబోయే రోజుల్లో ఇటువంటి చర్యలకు తగిన గుణపాఠం తప్పదని వైసీపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేసారు.

## రాజకీయ లబ్దికోసమే రైతులను ఉసిగొల్పుతున్న తెదేపా

గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : రాజకీయ ప్రయోనాల కోసమే తెలుగు దేశం పార్టీ రాజధాని రైతులను

--ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డొక్కా



పాదయాత్ర పేరుతో ఉసి గొల్పుతుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ తాడికొండ వైసీపీ అదనపు సమన్వయకర్త డొక్కా మాణిక్యవరప్రసాద్ విమర్శించారు.బుధవారం స్థానిక కృష్ణనగర్‌లోని డొక్కా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం రాజధాని రైతులను ఉసిగొల్పి తన పబ్బం గడుపుకుంటుందన్నారు.రైతులు పేరుతో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు టిడిపి చేయిస్తుందని ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ముఖ్యమం త్రి ప్రతినిధజగా రైతుల ప్రయోజనాల కోసం రైతులతో చర్చించేందుకు తాను ఎక్కడికైనా వస్తానని స్పష్టంచేశారు.రాజధాని రైతులు భూములు పెంపుకోసం ప్రభుత్వం మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తానంటే టిడిపి వ్యతిరేకిస్తుందని దుయ్యబట్టారు.మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తే రైతుల భూములు విలువ పెరిగి రైతులు తమ ప్రభావం నుంచి వెళ్ళిపోతారని టిడిపి మున్సిపాలిటీని వ్యతిరేకిస్తుందని ఆరోపించారు.మిగతా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు టిడిపి ప్రభావంలో పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్‌సిపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణకు చర్యలు

గుంటూరు రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్తః గుంటూరు జిల్లా పరిధిలోని పలు మండలాల్లో వరి పంటలో ఎలుకల నివారణకు తక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మొత్తం 14 మండలాల్లో



163 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 72వేల హెక్టార్లలో వరి సాగుచేసు ్తన్నట్లు చెప్పారు. మందును చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల బొరియల్లో వేయాలన్నారు. అలాగే గుంటూరు మండలం జొన్నలగడ్డలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మండల వ్యవసాయాధికారి సుధారాణి, ఏఈవో ఎన్.ప్రసాద్‌బాబు, గ్రామ ఉపసర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, వీఏఏ ఆనంద బాబు పాల్గొన్నారు.

## 'పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలు మంజూరు చేయాలి'

గుంటూరు రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్తః రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాల కోసం ఎదురు చూస్తున్నారని, సత్వరమే రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని డెమోక్రాటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్



డి.శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది శ్రీను గుంటూరు రూరల్ లాం, గోరంట్ల, రెడ్డిపాలెం, అడవితక్కెళ్లపాడు తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గుంటూరు జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జ్ఞానేశ్వరరావు, బాలసుందరావు, జిల్లా నాయకులు స్వరూప, పద్మకోటి, ఆనందరావు, సుధాకర్ తదితరులు పాల్గొనా ్నరు.

vaartha.com

## 22 నుండి జాషువా జయంతి వారోత్సవాలు

గుంటూరు కల్చరల్, సెపె ్టంబర్ 14, ప్రభాతవార్త : మహాకవి గుర్రం జాషువా జయంతి వారోత్సవాలు ఈనెల 22నుండి 28వరకు జరుపుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో వారోత్సవాల ఆహ్వానపత్రికను ప్రముఖులతో కలసి ఆవిష్కరించారు.అనంతరం ఉత్సవ వివరాలను వెల్లడించారు.జాషువా 127వ జయంతి సందర్భంగా ఈ వేడుకలను



నిర్వహిస్తున్నామన్నారు.తొలిరోజు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు పాల్గొని జాషువా పద్యానికి పట్టాభిషేకం జరుపుతారన్నారు.అనంతరం ప్రతిరోజు వివిధ సాహితీ కార్యక్రమాలు జరుగతాయని తెలిపారు.23న జాషువా జీవితం,24న జాషువా సాహిత్యం,25న దళిత లిటరరీ ఫెస్టివల్,26న జాషువా గుంటూరు కవుల నివాళి,27న సిపిఎం,28న సేవా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించడం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ వారోత్సవాలు బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై జరుగుతాయని తెలిపారు.హైకోర్టు న్యాయవాది గడ్డం ఏలీషా,విశ్రాంత డిఐజి బాలస్వామి,డిబిఎఫ్ నేత కొరివి వినయ్‌కుమార్,కమిటీ సభ్యులు జాషువా అభిమానులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హేతువాద దృక్పధంతోనే మానవ వికాసం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : ఊహాజనిత లోకంలో విహరిస్తూ అభివృద్ధికి దూరంగా ఉండే సగటు మానవుడు ప్రత అంశంపై ప్రశ్నించడం,పరిశీలించడం,పరీక్షించడంతోపాటు జీవితాన్ని తార్కికమార్గంలో పయనించడం ద్వారా మానవ వికాసం తద్వారా మానవాభివృద్ధి



జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు పేర్కొన్నారు.బుధవారం స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయ జాషువా విజ్ఞానకేంద్రం సమావేశ మందిరంలో హేతువాద రచయిత జె.వి.కృష్ణయ్య రాసిన "హేతువాదం" 'వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుందా' పుస్తకాన్ని ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన ్న డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ మతవాద,కులవాద భావజాలాలు మానవ వికాసానికి అభివృద్ధికి ఏమాత్రం దోహదం చేయకపోగా వారిని బానిసలుగా,అభివృద్ధి నిరోధకులుగా మాత్రమే మారుస్తాయని చెప్పారు.పుస్తక రచయిత జె.వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గాలు చూపవలసిన వారు దేవాలయాలు,మసీదులు,చర్చిల ద్వారా మనుషుల మధ్య అగాధాలను సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మనిషి ఆలోచనల పరిధిని విస్తృతపరిచే గ్రంధాలయాలు,విజ్ఞానకేంద్రల ద్వారా మాత్రమే సమాజంలో జరుగుతున్న,విద్రోహాలను పసికట్టగలరని చెప్పారు.సగటు మనిషి తనను తాను ప్రశ్నించుకుంటూ సమాజంలోని మంచి చెడులను తెలుసుకునే హేతువాద దృక్పధాన్ని పెంపొందించే రాజకీయ,సామాజిక,విద్యావ్యవస్థ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.హేతువాద దృక్పధం ద్వారానే ప్రజల సగతు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్న ఆలోచనలను పెంచుకోవాలని కోరారు.కార్యక్రమంలో షేక్ అబ్దుల్ అజీజ్,ఆర్ ఆదినారాయణ,వీరు యాదవ్,ఎం శివపార్వతి,వెంకటరెడ్డి,పావని,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభాషలకు అనుసంధానం హిందీ భాష

గుంటూరు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : జాతీయ భాష అయిన హిందీ నేర్పడం ద్వారా దేశీయంగా ఉద్యోగాల్లో స్థిరపడే వారికి అంతరాష్ట్ర సంబంధాలు నేరపడంలో హిందీ భాష అనుసంధానంగా ఉంటుందని ప్రజ్ఞ స్మార్ట్ స్కూల్ కరస్పాండెంట్ మరియు కార్యదర్శి నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ స్మార్ట్ పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వంతో పాటు వివిధ రకాల ప్రాజెక్టులలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం గావించారు. కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల్లో భాగంగా



హిందీ తప్పనిసరిగా నేర్చుకునేలా ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు హిందీ ఉపాధ్యాయిని సయ్యద్ రహీమున్నీసా,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుమేధాలో హిందీ భాషా దినోత్సవం

గుంటూరు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో బుధవారం హిందీ భాషా దినత్సోవాన్ని ఘనంగా జరుపుకున్నారు.సూ ్కల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మన జాతీయ భాష అయిన హిందీ భారతదేశంలో



మొదటి స్థానంలోను ప్రపంచస్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు.ప్రతి విద్యార్థి తన మాతృభాషతో పాటు ఇంగ్లీషుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అలాగే జాతీయ భాష హిందీకి కూడా అంతే ప్రాముఖ్యత ఇచ్చి నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యారు ్థలు కబీర్‌దాసు, తులసీదాస్,మీరాబాయి మొదలైన నాయకులు వేషధారణలు, పాటలు, పద్యాలు, నృత్యాలు ఎంతగానో ముచ్చట గొలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఆనందించారు.


## యువత పాత్ర కీలకం



గుంటూరు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : దేశాభ్యున్నతిలో యువత పాత్ర ఎనలేనిదని ఆం ధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాల పాటి మోజెస్ అన్నారు. యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో కళాశాలలోని సెమినార్ హాల్లో బుధవారం యువతకు మాదక ద్రవ్యాల వినియోగం,మద్యం సేవించి వాహనాలు నడపటం, ట్రాఫిక్ రూల్స్, ఈవ్ టీజింగ్,దిశా యాప్ తదితర అంశాలపై అవగా హన సదసు ్స జరిగింది. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ మోజెస్ అధ్యక్షత వహించి మాట్లాడారు.చదువుకునే వయస్సులో యువతీ యువ కులు చదువుపై దృష్టి సారించి విద్యాభివృద్ధి ద్వారా మంచి ఉద్యోగాల సాధనతో భవిష్యత్‌ను ఉజ్వలం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఎలాంటి చెడు అలవాట్లకు బానిసకాకూడదని చట్టాలను గౌరవి స్తూ,గౌరవ ప్రధ మంగా నడుచు కోవాలని అన్నారు.సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించడం వలన అనారోగ్యులుగా మారతారని తెలి పారు.ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సి,విజయకుమార్, దిశ పోలిస్టేషన్ ఎస్సై తరంగిణి నెహ్రుయువ కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ డి.కిరణ్మయి, స్టెప్ మేనేజర్ బి.రాధిక, తదితరులు పాల్గొని యువతకు దిశా నిర్దేశం చేశారు. పెద్దఎత్తున కళాశాల విద్యార్థులు సదస్సులో పాల్గొని పెద్దలు చెప్పిన మాటలను ఆసక్తిగా తిలకించారు.

## రాజధాని రైతుల మహాపాదయాత్రకు రూ.1.51లక్షల విరాళం

గుంటూరు అర్బన్, సెపె ్టంబర్ 14, ప్రభాతవార్త : ఏపికి అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని రాజధాని రైతులు చేపట్టిన అమరావతి టూ అరసవెల్లి మహాపాదయాత్రకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు గుంటూరు బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వాకింగ్ ట్రాక్ కమిటీ అధ్యక్షులు దేవినేని కరుణచంద్ర పేర్కొన్నారు.రాజధాని రైతులు చేపట్టిన మహాపాదయాత్రలో పాల్గొని వాకింగ్ ట్రాక్ కార్యవర్గం కమిటీ సభ్యులు లక్షా యాభై ఒక్కవేల నూత పదహారు రూపాయల



విరాళాల్ని అమరావతి పరిరక్షణ సమితి సభ్యులకు దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలో ఈ సందర్భంగా కరుణచంద్ర మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి రైతులు 34వేల ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వానికి అప్పగించి చేసిన త్యాగాలు వృధా కారాదన్నారు.ప్రభుత్వం రైతులు ఆకాంక్షలను గౌరవించి అమరావతి నే ఏపికి ఏకైక రాజధానిగా కొనసాగించాలని కోరారు.అలాగే మహాపాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అమరావతి పరిరక్షణ సమితి ప్రతినిదులు శివారెడ్డి,గద్దె తిరుపతిరావు,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,విరాళం అందజేసిన వాకింగ్ ట్రాక్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి వాకింగ్ ట్రాక్ కమిటీ కార్యదర్శి వేములపల్లి విఠల్,సభ్యులు మల్లికార్జునరావు,నాగేశ్వరరావు,రామినేని వెంకటరావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ మాసోత్సవాలు

పెదనందిపాడు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : వైఎస్సార్ క్రాంతిపథం డిఆర్‌డిఏ పెదనందిపాడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో హెడ్‌డి విభాగానికి సంబంధించి బుధవారం పోషణ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం ఎం.ఎస్.ప్రెసిడెంట్ నిర్వహించారు.మహిళలు విద్యా లింగ వివక్షత ఆరోగ్యం వ్యకి ్తగత పరిసరాల పరిశుభ్రత గర్భిణీ మహిళల పౌష్టికాహారం ఆరోగ్యం జాగ్రత్త చిన్న పిల్లల ఆరోగ్యం విద్య పౌష్టికాహారం బడి వ్యాక్సినేషన్



ప్రాముఖ్యత గురించి వివరించారు.తదుపరి యానిమేటర్లు గ్రామ సంఘంలో పాలకవర్గం సిబ్బంది అందరూ కలసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది ఏపిఎం సుబ్బారావు,హెచ్‌డి సిసి సుబ్బారావు,సిసి వి శ్రీనివాసరావు,ఎఫ్‌పిఓసిసి సైదావలి,యానిమేటర్లు పాల్గొన్నారు.


దేవదాయ ధర్మదాయశాఖ - ఆంధ్రప్రదేశ్
శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానము, కోటప్పకొండ క్షేత్రము,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా ఫోన్ నెం.08647-247133

ఇ-ప్రొక్యూర్‌మెంట్ - కమ్ - సీల్డ్ టెండరు ప్రకటన (2వ పిలుపు)

పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానమునకు ది 01.10.2022 నుండి ది 31.03.2023 వరకు అనగా 6 నెలల కాలపరిమితికి ఈ దిగువ ఉదహరించిన నిత్యావసర వస్తువులు వగైరాలు నిత్యము మరియు పర్వదినములకు సప్లై చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.apeprocurement.gov.in వెబ్‌సైట్ ద్వారా ఇ-టెండర్లు కోరబడుచున్నవి. మరియు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఇంకనూ సీల్డ్ టెండర్లు దేవస్థానము వద్ద ఏర్పాటు చేసిన సీల్డ్ టెండరు బాక్సు ద్వారా సమర్పించవచ్చును.

ఇ-టెండర్లు ప్రారంభ తేది: 15-09-2022 ఆఖరు తేది: 22-09-2022 సీల్డ్ టెండర్లు ఆఖరు తేది: 23-09-2022 ఉదయం గం॥12.00 వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం గం॥2.00 లకు తెరవబడును

| వ. నెం. | ఐటము వివరములు | టెండరు ధరావత్తు రూ. | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | నిత్యావసర సరుకులు (ప్రొవిజన్స్ వగైరాలు) | 1,50,000/- | 01-10-2022 నుండి 31-03-2023 వరకు (6 నెలల కాలము) ఇ-ప్రొక్యూర్‌మెంట్-కమ్-సీల్డ్ టెండర్లు ద్వారా |
| 2. | పర్వదినములు, పండుగలలో విద్యుత్ దీపాలంకరణకు (డెకరేషన్) | 20,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 3. | విద్యుత్ మరియు ప్లంబింగ్ మెటీరియల్స్ వగైరా సప్లై చేయుట | 10,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 4. | ప్రింటింగ్ (టిక్కెట్లు, సైన్‌బోర్డు, పాంప్లేట్స్ వగైరాలు) | 5,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 5. | వస్త్రములు వగైరాలు సప్లై చేయుట | 5,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 6. | ఆవుపాలు, గేదెపాలు, పెరుగు సప్లై చేయుట | 10,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 7. | షామియానాలు, కుర్చీలు, టేబుల్స్ వగైరా సప్లై చేయుట | 10,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 8. | అన్నదానము, ప్రసాదము తయారీ, హోమమునకు (సమిధలు) వంట చెరకు సప్లై చేయుట | 10,000/- | సీల్డ్ టెండర్ల ద్వారా |
| 9. | ఔట్‌సోర్సింగ్ స్టాఫ్ సప్లై చేయుట | 50,000/- | 01-10-2022 నుండి 30-09-2023 వరకు (1 సంవత్సర కాలము) సీల్డ్ టెండర్ల ద్వారా |

కోటప్పకొండ : 13-09-2022
ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.apeprocurement.gov.in
వివిధ సేవలకు http://aptemples.ap.gov.in
వ్యవస్థాపక ధర్మకర్త కార్యనిర్వహణాధికారి 9494289008

# గృహనిర్మాణాలపై అధికారులు దృష్టి సారించాలి

### - జాయింట్ కలెక్టర్ రాజకుమారి

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** అధికారులు జనగన్న కాలనీలలోని ఇంటి నిర్మాణాలపై దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మండలస్థాయి అధికారులు

ఇంటి పట్టా పొందిన లబ్దిదారుడు ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణాలకు చేస్తున్న కృషిని వివరించాలన్నారు. అదే విధంగా నాడు-నేడు పనులు, గడప గడపకు మనప్రభుత్వం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లు తదితర అంశాలపై ప్రతి మండలస్థాయి అధికారితో మాట్లాడి, ప్రగతిని అడిగి తెలుసుకొన్నారు. ప్రగతిలో వెనుకబడిన అధికారిని వెనుకబడడానికి గల కారణాలను అడిగి తెసుకొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. ప్రణాళిక లేకపోతే ముందుకు సాగడం కష్టమవుతుందని సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బిఎం శేషమాంబ, ఈఓఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, గృహనిర్మాణశాఖ డిఇ డిఎస్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పదవికి రాజీనామా చేయాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా తెలంగాణా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దివ్యాంగులను కించపరచడాన్ని స్టీఫెన్ హాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూర్‌బాషా అల్లాభక్షు ఖండిస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో అంబేద్కర్ సాక్షిగా నిరసన తెలిపారు. కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని, దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులను అవహేళన చేస్తూ అసెంబ్లీ సాక్షిగా కించపరిచారన్నారు. దివ్యాంగులను కించపరిచే విధంగా మాట్లాడే అధికారాన్ని ఎవరిచ్చారని ప్రశ్నించారు. రగుజ్జుగాళ్ళు దేశానికి దరిద్రంగా దాపురించారు అనే పదం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడవచ్చా అని ప్రశ్నించారు. కేసీఆర్ స్పందించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ విజయ్‌కుమార్, దేవరకొండ గోపి, కందుల బుల్లి వెంకటేశ్వర్లు, నగీనా బాషా వెంకావళి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న దివ్యాంగుల నాయకులు

# జగనన్న గోరుముద్దను పక్కాగా అమలు చేయాలి

### - మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని నూరుశాతం పగడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జగనన్న గోరుముద్ద పథకంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శోభాచంద్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచిగా, శుచిగా ఆహార పదార్థాలను తయారు చేసి వడ్డించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ జి.వెంకటేశ్వర్లు ప్రధానపాధ్యాయులు, కుక్ కమ్ హెల్పర్లు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భాష హిందీపై పట్టు సాధించాలి

**పొన్నూరు, సెప్టెంబరు 14ప్రభాతవార్త:** విద్యార్థులు మాతృభాష తెలుగుతోపాటు ఇంగ్లభాష, హిందీ భాషలపై పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన హిందీ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకొన్నట్లయితే ప్రపంచంలో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటి నరేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

# వ్యవసాయశాఖ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ వ్యవసాయశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. మండల పరిధిలోని దండమూడి, ఆరెమండ, తదితర గ్రామాల్లో బుధవారం సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ముందుగా రైతులు పండించే ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ప్రకటించలేదని, అలాంటిది జగన్మోహనరెడ్డి ముందుగానే గిట్టుబాటు ధరలు ప్రకటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తున్నారు. రైతులకు పంట సాయాన్ని కూడా రైతు భరోసా పథకం ద్వారా అందజేస్తున్నారన్నారు. రైతుల ప్రతి ఒక్కరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందడం సులభమవుతుందన్నారు. వరిపైరులో ఎలుకల నివారణకు ఉచితంగా ఎలుకల మందును అందజేస్తుందన్నారు. రైతులందరూ వ్యవసాయశాఖాధికారులు సూచనల మేరకు మందును వాడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి, వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య, ఆర్బీకెల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు నన్నపనేని అరెస్టు చేయాలి

### - వైకాపా నాయకులు డిమాండ్, రాస్తారోకో

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఆయన సతీమణి భారతి, మాజీ మంత్రి కొడాలి నానిపై అసభ్యపదజాలంతో ధూషించిన టిడిపి నాయకుడు నన్నపనేని కోటేశ్వరరావు అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(ఎమ్మెల్యే అసమ్మతి వర్గం) నాయకులు బుధవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎదుట జిబిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. నన్నపనేని అరెస్టు చేయాలని 24గంటలు సమయం వేచి చూసిన నాయకులు పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ రాస్తారోకోకు దిగారు. దీంతో చేబ్రోలు ఎస్సై సత్యనారాయణ ఈ సంఘటనకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకొంటామని చెప్పడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని అంకినీడుచౌదరి, షేక్ నాజర్, దక్కుమళ్ళ రవి, బోయిన శివనాగరాజు, వేముల శివపార్వతి, మొల్లా కరీమ్, బివిఎస్ కృష్ణ తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# జిల్లాలో పకృతి వైపరిత్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

**బాపట్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** జిల్లాలో పకృతి వైపరిత్యాలను ఎదుర్కోవడానికి సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అపద మిత్రా కార్యక్రమం పై అధికారులకు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాటా ్లడుతూ జిల్లాలో కోస్తాతీర ప్రాంతంలో 11 మండలాలు ఉన్నాయన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నామని నమ్మకాన్ని కల్గించాలన్నారు. జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన వెంటనే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రకృతి వైపరిత్యాలు వలన ప్రజలు ప్రాణ, ఆస్తికి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తుఫానులు, వరదలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించాలన్నారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతంలో ఉన్న 11 మండలాలల్లో ఉన్న వాలంటీర్లకు ప్రకృతి వైపరీత్యాల పై ఈనెల 19వ తేది నుంచి 30వ తేది వరకు శిక్షణాకార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, రెవిన్యూడివిజనల్ అధికారి రవీంధ్ర, సరోజిని, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ ,ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌నాయక్, జిల్లాపంచాయితి అధికారి రమేష్, మత్స్య శాఖజెడి చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

### -రూ.24,320 నగదు స్వాదీనం 19మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**బాపట్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** జిల్లాలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మట్లాడుతూ జిల్లాలో కోడిపందాలు, పేకాట ఇతర అసాంఘీక కార్యకలాపాల పై ఉక్కుపాధం మోపుతున్నామన్నారు. చీరాల ఎస్‌డిపివో పి.శ్రీకాంత్ అద్దంకి సర్కిల్ సిఐ ఎం.రోశయ్య పర్యవేక్షణలో జె.పంగులూరు పోలీసు స్టేషన్‌ఎస్ఐ కె.కృష్ణ తిరుపతిరావు సిబ్బ ందితో పంగులూరు గ్రామ శివారులోనిర్వహిస్తున్న కోడి పందాల స్థావరాలపై అకస్మికంగా దాడి చేసి కోడి పందాలునిర్వహిస్తున్న 19మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్నరూ.24వేల 320 నగదు, 2 పందెం కోళ్ళను స్వాదీనం చేసుకున్నారన్నారు. ఇంకోల్లు పోలీసుస్టేషన్ ఎస్ఐ షేక్ నాయబ్‌రసూల్ సిబ్బ ందితో ఇంకోల్లులో కోడిపందాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారన్నారు. కోడిపందాలు, పేకాట, ఇతర అసాంఘీక కార్యకలాపాల పట్ల పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణుష ప్రదేశాల్లో పెట్రొలింగ్ నిర్వహిస్తున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అదుపులోకి తీసుకుని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచాలని అదికారులను అదేశించారు. చట్ట విరుద్దమైన కార్యకలాపాలకు సంబందించి ఏదైనా సమాచారం ఉన్నట్లయితే 100కు డైల్ చేయాలన్నారు. లేదా హెల్ప్ లైన్ నెంబర్ 8333813228కు ఫోన్‌చేయాలని ఆయన కోరారు.

# రైతులకు సేవలు అందించడంలో ఆచార్యఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం ముందుంటుంది

**బాపట్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** రైతులకు సేవలు అందించడంలో అచార్యఎన్‌జిరంగా విశ్వవిద్యాలయం ముందుంటుందని అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో కళాశాల 54వ వార్షికస్నాతోత్సవం





మట్లాడుతున్న అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి

సందర్భంగా వైస్ చాన్సలర్ బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 44వేల హెక్టార్లలో వరి పంట పండిస్తే ఒక్క ఎపిలో 24లక్షల హెక్టార్లలలో వరి పంట పండిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ది చెందిన బిపిటి వరి వంగదాలు, సాంబమసూరి వంగడాలను బాపట్ల వ్యవసాయ కళాశాల ద్వారా రూపకల్పన చేశారన్నారు. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా బాపట్ల ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మంచి పేరు ఉందన్నారు, బాపట వ్యవసాయ కళాశాల ఈకళాశాల, ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్దులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. వ్యవసాయ యూనివర్శిటి అధ్వర్యంలో అత్యాధునిక పరిశోధనలు రైతులకు అందిస్తున్నామన్నారు. 54వ వార్షిక స్నాతకోత్సవాన్ని ఈ నెల 15వ తేదిన కళాశాలలో ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. బాపట్లలో ఆచార్య ఎన్‌జి రంగి విశ్వవిద్యాలయం వార్సికోత్సవంలో నేపద్యంలో పోస్ట్ గ్రాడ్యూయేషన్ పోగ్రాంలో 22 మందికి బంగారు పతకాలు, అండర్ గ్రాడ్యూయేట్ ప్రోగ్రామ్‌లో 10 బంగారు పతకాలను పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేవంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎ.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డి.రామారావు. ఎ.మణి, జాన్‌వేస్లీ, తదితరులు పాల్గోన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు తక్షణ చర్యలు

**కర్లపాలెం, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**

గ్రామాల్లో పరిశరాల పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రదమ ప్రాధాన్యత నిస్తుందని కర్లపాలెం మండల తుమ్మలపల్లి పంచాయితి సెక్రటరీ దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిదిలోని తుమ్మలపల్లి పంచాయితి లో బుధవారం విజువల్లి క్లిన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార ్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు కూడా వారి చుట్టు పక్కల పరిశుభ్రంగా ఉండేట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేసిన పంచాయితి సిబ్బ ంది వచ్చినప్పుడు అ వాహనాలకు చెత్తను అందించాలన్నారు. పరిశరాలు పరిశుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

# బియల్వోలు విధులు సక్రమంగా నిర్వహించాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** బియల్వోలు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ హెచ్చరించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ప్రతి బియల్వో ఇంటింటికి తిరిగి ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. అదే విధంగా మృతి చెందినవారుంటే వారిని తొలగించాలన్నారు. పట్టణంలో 55పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పట్టణ పరిధిలో 52,356మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 34,944మందికి మాత్రమే ఆధార్ అనుసంధానం చేసినట్లు చెప్పారు. మిగిలిన 16,866మంది ఓటర్లకు కూడా ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. అర్హులైన వారికి ఓటు హక్కును ఇప్పించాలన్నారు. ఓటర్ల జాబితాలు మార్పులు, చేర్పులున్నట్లయితే వాటిని కూడా సరిదిద్దాలన్నారు. సమావేశంలో మునిసిపల్ మేనేజర్ తిరుమలశెట్టి వెంకట్రావు, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ టి.వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



బియల్వోల సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ తదితరులు

# గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**కొల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** గర్భవతులకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలకేంద్రమైన కొల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భవతులు, బాలింతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం చేసి పాలు, గుడ్లు తినాలని, ఆరోగ్య పరీక్షలు పిహెచ్‌సిలో చేయించుకోవాలని సైచించారు. ఐఎఫ్ఐ టాబ్లెట్లు తీసుకోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు బి నవరత్నం, అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, తల్లులు పాల్గొన్నారు.



# చెన్నా అజయ్‌కుమార్ సేవలు చిరస్మరణీయం

**మంగళగిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మంగళగిరి ప్రెస్ క్లబ్ ఐబిఎన్ భవన్లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ జర్నలిస్టు స్వర్గీయ చెన్నా అజయ్‌కుమార్ ప్రధమ వర్ధంతి





కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్ అధ్యక్షత వహించారు. అజయ్‌కుమార్ చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరెడ్డి, జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జర్నలిస్టు అజయ్‌కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి వ్యక్తిగతంగా లక్ష రూపాయల ఆర్థికసాయం అందించడంతోపాటు ప్రభుత్వం నుండి ఇంటి స్థలం, భార్యకు ఫించను ఇప్పించి అండగా ఉండడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రెస్‌క్లబ్ కోశాధికారి అర్కే నాయుడు, జర్నలిస్టులు ఎం సిరిబాబు, బాపనపల్లి శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావు, దామర్ల అన్వేష్, షేక్ సుభాని, మట్టుకొయ్య కృష్ణ, పెరికల రమేష్, ఎం.మస్తాన్, వాసు విడేలా, వడివేలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సామూహికంగా ఎలుకలను నివారించుకోవాలి

**కొల్లిపర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** రైతులు సామూహికంగా ఎలుకలను నివారించుకోవాలని ఎంపిపి భీమవరపు పదాృవతి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర రైతు భరోసా కేంద్రంలో ఎలుకల మందు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మండల వ్యవసాయాది .కారి కె.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పద్మావతి మాటా ్లడుతూ ఎలుకల నివారణ పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డిడిఏ రామాంజనేయులు మాట్లాడుతూ సామూహికంగా ఎలుకలను నివారించుకోకపోతే రైతులకు ఎక్కువ నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక, ఎంపిడిఓ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాషా, మాధురి, నవీన్, వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఎలుకల మందును పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

# సంగండైరీకి పాలుపోయటం వలన రైతులకు అనేక రాయితీలు

**కొల్లిపర, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** సంగండైరీకి పాలుపోయటం వలన రైతులకు అనేక రాయితీలు కల్పిస్తున్నట్లు సంగండైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు ప్రాంతమైన గుదిబండి వారిపాలెంలో పాల ఉత్పత్తిదారుడు ఆరిమండ వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందటంతో డెయిరీ తరపున అతని కుటుంబ సభ్యులకు రూ.5 వేల రూపాయల నగదును సంగండైరీ అధికారులు, పాల కేంద్రం అద్యక్షుడు జొన్నల కిషోర్‌రెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సంగండైరీ రైతులను ఆదుకోవటంలో ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ పాల సంఘ అద్యక్షుడు జొన్నల కృష్ణారెడ్డి, కార్యదర్శి తీయగూర శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోం


**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అర్బన్ సిఐ మాతంగి బాబి హెచ్చరించారు. స్థానిక అర్బన్ స్టేషన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉందని, దాని పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. పట్టణంలో వ్యాపారస్తులు తమ వ్యాపార సముదాయాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అయితే వాటిని తమ షాపుల వరకు పరిమితం చేసుకోకుండా బయట ప్రధాన రహదారిని కూడా అనుసంధానం చేస్తూ బిగించే విధంగా చూడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఛేధించడం సులువు అవుతుందన్నారు. అదే విధంగా పట్టణ పరిధిలో మట్కా, గుట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటనిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద కొంత పోకిరీలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నట్లు కూడా తమకు సమాచారం ఉందని, పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా పటిష్ట నిఘా మఫ్టీలో ఉంచుతామన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. వాహనాలు నడిపేవారు తప్పని సరిగా సంబంధిత పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న అర్బన్ సిఐ మాతంగి బాబి

# అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎగ్జిక్యూటీవ్ మెంబర్

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతాపార్టీ జాతీయ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ నళిని(తమిళనాడు) బుధవారం పట్టణం లో పర్యటించారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. అంగన్‌వాడీలకు కేంద్రం ప్రభుత ్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. అదే విధంగా డ్వాక్రా గ్రూపుల పనితీరును పరిశీలించారు. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. అనంతరం శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు నమ్రత చౌదరి, జనరల్ సెక్రటరీ నరసింగం ధనలక్ష్మి ప్రదీప్, రావూరి లక్ష్మి, విజయవాడ మహిళా మోర్చా ఇన్‌చార్జి విజయలక్ష్మి పండిట్ తదితరులు పాల్గొన్నారు.



# 'ముస్లిం మైనారిటీ బాలికపై అత్యాచారం ఘటనపై ఎమ్మెల్యే స్పందించాలి': యరపతినేని

**పిడుగురాళ్ళ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పల్నాడు ప్రాంతంలో ముస్లిం మైనారిటీ బాలికపై అత్యాచారం ఘటనపై ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమాధానం చెప్పాలని గురజాల మాజీ ఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు తాజాగా ఆయన ప్రకటన జారీ చేశారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు నరేందర్‌రెడ్డి ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేయటం దారణమని ఆరోపించారు.. అతను గతంలో కూడ ఇదే గ్రామంలో ఒక ముస్లిం మైనారిటీ బాలికపై అత్యాచారం చేశారని పేర్కొంటూ విమర్శించారు.. అయితే అపుడు కేసు పెట్టకుండా వదిలేసినందుకు ఇపుడు మళ్లీ మరో సంఘటన జరిగిందన్నారు.. గుత్తికొండముస్లీం మైనారిటీ బాలికపై అత్యాచారం, పిడుగురాళ్లలో ఎమ్మెల్యే అనుచరుడు ఒకరు మైనారిటీ బాలికపై అత్యాచారం చేశాడన్నారు. వీటన్నింటికీ స్థానిక ఎమ్మెల్యేతోపాటు, ప్రభుత్వం కూడ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. వీటిన్నింటినీ చూస్తూ ఉంటే అక ఆటవిక రాజ్యం, దుర్మార్గపు రాజ్యం రాష్ట్రంలో పాలన చేస్తోందన్నారు.. ఇలాంటి సంఘటనలపై పార్టీలకు అతీతంగా అధికారులు స్పందించి వీటిని నివారించాలన్నారు.. బాధిత కుటుంబాలకు న్యాయంచేయాలన్నారు.

# బాలిక పై ఆత్యాచార యత్నం నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- జనసేన నాయకుడు అంకారావు**

**గురజాల, సెప్టెంబరు 14, ప్రభాతవార్త,** దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామంలో 12 సంవత్సరాల బాలికపైఆత్యాచారానికి ప్రయత్నించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా జనసేన కార్యదర్శి కటకం అంకారావు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ంలో మైనర్ బాలికపై ఆత్యాచారానికి వడిగట్టిన యువకుడు మరల మరో ఆత్యాచారానికిప్రయత్నించడం దారుణమైన చర్య అని అన్నారు. గతంలో నే నిందితుడిని దిశా చట్టం కింద వెంటనే పూర్తిస్థాయి లో శిక్షించినట్లయితే ఈ సంఘటన పు:నరావృతం కాకుండా ఉండేదని అన్నారు. చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని తెలిపారు. చట్టాలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోలీసు స్టేషన్ కు ఉదయం వచ్చిన బాదితులు కేసు నమోదు చేయమని అడిగి నందుకు సాయంత్రం మూడు గంటల వరకు కేసు నమోదు చేయకుండా, బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం పంపించకుండా కూర్చో బెట్టడం సరైన పద్ధతి కాదని తెలిపారు. బాలికపై ఆత్యాచార యత్నంకు ప్రయత్నించిన నిందితుడిని శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# మహిళల అభివృద్ధికి కృషి అభినందనీయం..



**రెంటచింతల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధికి ఫ్రెండ్స్ అండ్ నీడ్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం కార్యాలయ ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిఆర్కే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం సంస్థ కుట్టు మిషన్‌లు అందజేయటం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్క మహిళ కష్టపడి పనిచేసి అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలు అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్నారని, వైకాపా ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శౌరెడ్డి గోపిరెడ్డి, వైకాపా జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు బాషా, వీరారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ తంగిరాల రామిరెడ్డి, బూడిద శ్రీను, జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ సైదులు, మహిళా అధ్యక్షురాలు లాకా రమణ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిపి సంస్థల చైర్మన్ ఇందిరా దత్తు పుట్టినరోజు వేడుకలు

**వెయ్యి మందికి పైగా ఉచిత వైద్యం, మందుల పంపిణీ**



**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** పట్టణంలోని కెసిపి సంస్థల చైర్మన్ డా॥ వెలగపూడి ఇందిరాదత్తు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ కాలనీలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు జీఎం చౌదరి, వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వరరావులు తెలిపారు. వారు మాట్లాడుతూ గుంటూరు రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎముకలు, కీళ్ళు, గుండె, జనరల్ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, షుగర్ వంటి వ్యాధులను చూసినట్లు తెలిపారు. వెయ్యి మందికి పైగా వైద్య చికిత్సలు చేసినట్లు తెలిపారు. పలువురు ఉద్యోగులు మొక్కలు నాటారు. ఫ్యాక్టరీ ఆవరణలో వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సొసైటీ బ్యాంక్‌లో నకిలీ పాసుపుస్తకాల కలకలం

**బ్యాంక్ సిబ్బంది అప్రమత్తం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు**

**కారంపూడి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** నకిలీ పాసుపుస్తకాలు సృష్టించి బ్యాంకు సిబ్బందిని మోసం చేసేందుకు ప్రయత్నించగా అవి నకిలీ పాసుపుస్తకాలనీ తేలటంతో గుట్టు రట్టైన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన వసంత శివరామయ్య పొలాన్ని ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు శివరామయ్య ఫొటో, ఆధార్‌కార్డును మార్చి కారంపూడిలోని సొసైటీ బ్యాంకులో ఋణం తీసుకొనేందుకు వచ్చారు. అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది విచారించగా గ్రామానికి చెందిన పొలం దారుడు శివరామయ్యను పిలిపించటంతో విషయం బట్టబయలైంది. తన పొలం నకిలీ పాసుపుస్తకాలు తయారు చేయించి బ్యాంకువచ్చారని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వినుకొండను కేంద్రంగా చేసుకొని నకిలీ పాసుపుస్తకాల వ్యవహారం గత కొద్దిరోజులుగా జరుగుతుంది. శావల్యాపురం, బొల్లాపల్లి మండలాలలోని నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేసి ఆధార్‌కార్డు, ఫొటోలు మార్పిడి చేసి బ్యాంకుల్లో లక్షల రూపాయలు ఋణాలు తీసుకుంటున్నారు. గతంలో కారంపూడిలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకులో నకిలీ పాసుపుస్తకాలతో ఋణాలు తీసుకున్న దాఖలాలున్నాయి. బ్యాంకు సిబ్బంది తమ పరువు పోతుందని గోప్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తుంది. నకిలీలను స్థానిక పోలీసు స్టేషన్‌లో నకిలీ పాసుపుస్తకాల విషయం గురించి విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడు జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో పాటు రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌లు అన్నారు. బుధవారం స్థానిక టౌన్‌హాల్లో



నవోదయం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే గోపిరెడ్డి

నవోదయం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కొరకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్య ద్వారానే అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. సామాజిక మార్పు చదువుతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. భూమి లేని వారికి అవకాశం కల్పించడం, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు రుణాలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. విస్తృతమైన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తులను అందజేశారు. అదే విధంగా నవోదయం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ చదలవాడను కలిసిన ఎస్.సి., మైనార్టీ సెల్ నాయకులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

నరసరావుపేట తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ ఎస్.సి.సెల్, మైనార్టీ సెల్ నాయకులు కలిశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల ఎస్.సి.సెల్ నాయకులు నాయుడు, రాజు తదితరులను డాక్టర్ అరవింద్‌బాబు అభినందించారు. అదే విధంగా మైనార్టీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, మైనార్టీ నాయకులు డాక్టర్ అరవింద్‌బాబును కలిసి ముస్లింల సమస్యలను ఆయనతో చర్చించారు. మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

# ఆంధ్రా తిలక్ హరిసర్వోత్తమరావు జయంతి

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** దక్షిణ భారత రాజకీయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతిని స్థానిక పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులకు గాంధీజీ ఆత్మకథ గురించి ఆంగ్ల పుస్తకాలను ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేశారు. ఆంధ్రా తిలక్‌గా పేరుగాంచిన సర్వోత్తమరావు సమాజ సేవలను వివరించారు. తమ వ్యక్తిత్వాన్ని విద్యార్థులు తీర్చిదిద్దుకోవాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హై ఫరూకి, ఈదర గోపిచంద్, పి.రామాంజనేయరెడ్డి, గంగాధర్, రమేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చతుర్థి పర్వదినం సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ మెట్ల మార్గంలో వేంచేసియున్న శ్రీ సిద్ధి గణపతి స్వామివారి ఆలయంలో సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో ప్రప్రథమంగా పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో, గరికతో మహాగణపతి స్వామి వారికి ప్రియమైన వివిధ రకాల పత్రితో విశేషంగా పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ గోపితో పాటు ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ఉపాలయమైన సిద్ధి గణపతి దేవస్థానం అర్చక స్వాములు తుర్లపాటి సాంబశివరావువ, శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయ వేద పండితులు అనీల్‌కుమార్ సాయి శర్మ, రాజశేఖర్ శర్మ, సూపరింటెండెంట్ శివ నాగిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తికి సన్మానం

**నకరికల్లు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.



ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గంగమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి షేక్.నాగూర్ అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ హరీష్ మాట్లాడుతూ బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యను అభ్యసించడం ద్వారా అన్ని రంగాలలో ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులకు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హరీష్, నాగూర్, షరీఫ్, శ్రీను, వీరాంజనేయులు, సలీం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నవోదయ సదస్సులో రెడ్‌క్రాస్ సేవలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** నవోదయం అవగాహన సదస్సులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను అందించింది. బుధవారం స్థానిక టౌన్‌హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు బత్తుల మురళి, రజనీకుమారి, విజయకుమారి, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కె.మోహన్‌రావు, పి.రామాంజనేయరెడ్డి తదితరులు తమవంతు సహాయ సహకారాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ రెడ్‌క్రాస్ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలోనూ రెడ్‌క్రాస్ ప్రతినిధులు తమవంతు సహాయ సహకారాలను అందిస్తున్నారని తెలియజేశారు. రెడ్‌క్రాస్ ప్రతినిధి బత్తుల మురళి మాట్లాడుతూ తాము నిర్వహించే కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు, జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి నమ్మకం నిలబెట్టుకుంటా

**ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**వినుకొండ, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకుంటానని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని తిమ్మాయిపాలెం, భారతాపురం, గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం



కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మూడేళ్ళ పాలనలో ప్రతి కుటుంబానికి వివిధ సంక్షేమ పథకాల రూపేనా లక్ష రూపాయాల వరకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని వివరించారు. ప్రజలు వైకాపాపై పెట్టుకున్న నమ్మకాన్ని ముఖ్యమంత్రి నెలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా పరిపాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**నూజెండ్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** అక్రమ రేషన్ బియ్యం రవాణా, నిల్వలపై విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. మండలంలోని ముప్పరాజుపాలెం గ్రామంలోని రేషన్ దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. స్టాక్ రికార్డులు పరిశీలించి వ్యత్యాసాలు గుర్తించిన పలు షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా, నిల్వలు ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు.

# 26న మహాచండీయాగం

**వినుకొండ, సెప్టెంబర్14, ప్రభాతవార్త:** మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని సాయి బృందావనం ఆవరణలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు చేతుల మీదుగా దసరా దేవీ శరన్నవరాత్రుల మహోత్సవ ఆహ్వాన కరప త్రాలుబుధవారం విడుదల చేశారు. హిమాలయ గురుదేవులు మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి వచ్చే నెల 5వ తేది వరకు 10 రోజుల పాటు మహాచండీయాగం చేయనున్నట్లు చెప్పారు. మట్టిచే ప్రకృతి సిద్ధంగా అమ్మవారి దశ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లోకకళ్యాణార్థం జరగుతున్న ఈ ఉత్సవాల్లో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు పొందుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెండేల మోహన్‌రావు, కన్నెగండ్ల కోటేశ్వరరావు, పెండేల కాశీ విశ్వనాథ్, చందోలు మల్లిఖార్జునరావు, పెండేల సురేష్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# షాదితోఫా పథకం 2019 నుంచి వర్తింపజేయాలి

**వినుకొండ, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**

వైకాపా ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన షాధితోపా పథకం అమలు 2019 నుంచి



వర్తింపచేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని టీడీపీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో జానీ మాట్లాడుతూ టీడీపీ అమలు చేసిన దుల్హన్ పథకం లబ్ధిని రూ. 50వేలు నుంచి రూ. 1లక్ష వరకు పెంచి అమలు చేస్తామని ముస్లిం మైనార్టీలకు హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని వైకాపా మోసం చేసిందన్నారు. ఈ మేరకు అక్టోబర్ నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన షాధితోపా పథకంను 2019 నుంచి వర్తింపజేయాలన్నారు. అలాగే పథకం లబ్ధి పొందడానికి నెలకు రూ. 10వేలు ఆదాయం మించరాదని, నెలవారి విద్యుత్ వాడకం 300 యూనిట్లు కంటే మించరాదని పెట్టిన నిబంధనలు తీసివేయాలని చెప్పారు. వైకాపా పాలనలో ముస్లిం, మైనార్టీల ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. సమావేశంలో ఖలీల్, ఫరూక్, షబ్బీర్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అనీల్‌కుమార్ కి మాతృ వియోగం

**పెదకూరపాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని హుస్సేన్ నగరం గ్రామ సర్పంచ్ మాగులూరి అనీల్‌కుమార్ మాతృమూర్తి లక్ష్మీకాంతం బుధవారం మధ్యాహ్నం మృతిచెందారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు సర్పంచ్‌లు, గ్రామస్తులు, వైకాపా నాయకులు, పెద్దలు నివాళులర్పించారు.

# పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**పెదకూరపాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,500లు రికవరీ చేసినట్లు ఎస్.ఐ.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పేకాట, జూదం, కోడి పందాలు లాంటివి నిర్వహించరాదన్నారు. అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎనిమిది మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఖైనీ, గుట్కా అమ్మకందారులపై నిఘా ఏర్పాటు చేసి వాటి నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రైటర్ రోశయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు ఎంఏఎం కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఎంపిక



**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** అంతర్జాతీయ సదస్సుకు ఎంఏఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు ఎంపికయ్యారు. జనరల్ ఫార్మా సూటికల్ కౌన్సిల్ ఆఫ్ స్పెన్ తరపున 18వతేదీన జరిగే సదస్సుకు ఆయన వెళ్ళనున్నారు. బుధవారం ప్రసాదరావును కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.ఆర్.శేషగిరిరావు అభినందించారు. అధ్యాపకులు ఇటువంటి ఉన్నతమైన సదస్సులో పాల్గొని కళాశాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సును ఆరోగ్య సంరక్షణ పునరుద్ధరణలో ఫార్మసీ పాత్రను చర్చించనున్నారు. కోవిడ్ సవాళ్ళను ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేయనున్నారు. గత రెండు సంవత్సరాల్లో దేశాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ పునరుద్ధరణకు ఈ సదస్సు దోహదపడుతుందని ఎంఆర్ శేషగిరిరావు తెలియజేశారు.

## వెబ్‌సైట్‌లతో మోసం చేసిన మోసగాడు అరెస్ట్

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**
జీవన సాకి, మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లతో అమాయక ఆడవాళ్ళను మోసం చేసిన మోసగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను బుధవారం మీడియా సమావేశంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. రామిరెడ్డిపేటకు చెందిన మహిళ ఒకరు నిందితునిపై ఫిర్యాదు చేశారు. పోట్లూరి బాల



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్, సి.ఐ.అశోక్‌కుమార్

వంశీకృష్ణ ఇంజనీరింగ్ చదివి బ్యాంక్ కస్టమర్ కేర్ నందు పని చేశారు. చెడు వెసనాలకు బానిసై ఏటిఎంలలో డబ్బులు కాజేసేవాడు. 2018 వరకు వివాహం చేసుకొని అటు తర్వాత గుర్రపు రేసులు, గ్యాంబ్లింగ్, క్యాసినో వంటి వాటికి బానిసయ్యాడు. డబ్బు సంపాదించడం కోసం జీవనసాకి లో తన పేరు శ్రీకాంత్‌గా నమోదు చేశాడు. ఇతర దేశాలలో ఉద్యోగం చేస్తున్నట్లు నమ్మించాడు. మహిళ ఒకరు మోసపోయి వివాహం కొరకు సంప్రదించారు. వీసా ఉండాలని, ఎకౌంట్‌లో నగదు ఉండాలని పలు దఫాలుగా రూ.41 లక్షల 97వేలను తీసుకున్నాడు. మోసపోయిన మహిళ జరిగిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. మోసపోయిన మొత్తంలో రూ.46 లక్షల 60 వేలను పోలీసులు రికవరీ చేశారు. ఇతనిపై హైదరాబాద్, గుంటూరు, పలు ప్రాంతాలలో కేసులు ఉన్నట్లు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ముద్దాయిని పట్టుకోవడంలో చొరవ చూపిన సి.ఐ.అశోక్‌కుమార్‌ను, ఎస్.ఐ.వెంకటేశ్వర్లును ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్‌లు నగదు రివార్డులతో సత్కరించారు.

## విద్యార్థుల సమస్యలపై తక్షణమే న్యాయం చేయాలి

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**
విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 25 వేల ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఛల్లో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమృతరావు, జాకీర్, వీరయ్య, చినబాబు, సుధాకర్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను గమనించాలి

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**
ఓటర్ జాబితాను ఎప్పటికప్పుడు గమనించాలని, పార్టీకి సంబంధించి ఓటర్ల జాబితా జాగ్రత్తగా చూసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

కార్యాలయంలో నియోజకవర్గంలోని క్లస్టర్ స్థాయి ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబునాయుడు మరలా సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే ఎన్నికలు ఎంతో కీలకమైనవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా చురుకైన కార్యకర్తలను ఇన్‌ఛార్జిలుగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కమిటీల ఏర్పాటులో నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టం చేసుకోవాలని డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలకోటిరెడ్డి, కొట్టా కిరణ్, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విమర్శలు బుద్ధిలేనివి, అవగాహన లేనివి

### : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**
ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశంపార్టీ నాయకుల వ్యాఖ్యలు, విమర్శలు బుద్ధిలేనివి, అవగాహన లేనివిగా ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. పట్టణంలోని ఏనుగులబజార్‌లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30వ వార్డులోని ఏనుగులబజార్ ప్రాంతంలో, వార్డులోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నవరత్న పథకాల రూపశిల్పి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సుభిక్షంగా ఉందన్నారు. ప్రజలు ఈ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ఎటువంటి నిజం లేనటువంటి



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

విషయాలను పని కట్టుకొని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏదైనా ఒక విషయం మాట్లాడే ముందు ఆ విషయం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి హయాంలో ఒక పెన్షన్ రావాలన్నా, రేషన్ కార్డు రావాలన్నా జన్మభూమి కమిటీ దగ్గరకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. తెలుగుదేశంపార్టీలో చేరితేనే పెన్షన్ ఇస్తామని స్పష్టంగా చెప్పిన రోజులు ఆ పార్టీ నాయకులు మర్చిపోతే ఎలా అన్నారు. గడిచిన మూడేళ్ళ కాలంలో నియోజకవర్గంలో ఉన్న టిడిపి మాజీ కౌన్సిలర్లకు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాజకీయాలతో సంబంధం లేకుండా రెండు మూడు పథకాలు అందించడం జరిగిందన్నారు. ఎస్ఆర్‌కెటి కాలనీలో వందల సంఖ్యలో పెన్షన్లు ఉన్నాయని అవి తెలుసుకోకుండా అక్కడ పెన్షన్లు రావడం లేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గుంటూరు రోడ్డులో జాతీయ పతాకాన్ని కిందకు దించడం జరిగిందని, ఇందుకు కారణం ఇంగ్లాండ్ రాణి ఎల్‌జిబెత్ మృతిచెందడం అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు జాతీయ జెండాను కిందకు దించారని తెలిపారు. ఈ విషయం తెలుసుకోకుండా పనికిమాలిన నాయకులు సోషల్ మీడియాలో విమర్శలు చేశారని, కనీస అవగాహన లేని ఇటువంటి నాయకుల వలన సమాజానికి ప్రమాదమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్.రెహామాన్, ఆర్.కె., కందుల ఎజ్రా, డీలర్ సుభాని, షేక్.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్‌పాడు హైస్కూల్లో ఘనంగా హిందీ దినోత్సవం

**ఎ కొండూరు, సెప్టెంబరు 14, ప్రభాత"వార్త" :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు జడ్పీ హైస్కూల్లో హిందీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. క్విజ్, డిబేటింగ్, వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలు హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ ఖలీల్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి హిందీ బాష యొక్క ప్రాధాన్యతను వివరించారు. విజేతలకు హెచ్ఎం సిబ్బంది పాల్గొని బహుమతులు అందచేశారు.

## కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**అచ్చంపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలంటూ ఈ నెల 15వతేదీన పల్నాడు జిల్లా కార్యాలయం నరసరావుపేటలో జరగనున్న ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు పిలుపునిచ్చారు. సిఐటియు అచ్చంపేట మండల జనరల్ బాడీ సమావేశం మండల సెక్రటరీ పి.ప్రసాద్ అధ్యక్షతన అచ్చంపేట పంచాయితీ కార్యాలయం వద్ద



బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వేసిన కనీస వేతన కమిటీ కార్మికులు కనీస సౌకర్యంతో బ్రతకాలంటే రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసినా అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వివిధ రంగాల కార్మికులు అందరికీ కనీస వేతనం అమలు చేసే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. అదే విధంగా పని ప్రదేశాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కూడా కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మికులంతా పోరాటాలకు రావాలని, దానిలో భాగంగానే 15న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్మికులు బాబురావు, బి.ప్రసాద్, వెంకట చారి, దేవదానం, ఆవ వర్కర్ కుమారి, గ్రామ సేవకులు సుబ్బారావు, సుభాని, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## భార్యను హత్యచేసిన కేసులో నిందితుడు రావూరి సీతయ్య అరెస్ట్

**చిలకలూరిపేట, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పట్టణంలోని డైకమెన్ కాలనీలో సోమవారం భార్య రావూరి తిరుపతమ్మను మోహంపై దిండుతో వత్తి హత్యచేసిన సంఘటనలో నిందుతుడైన ఆమె భర్త రావూరి సీతయ్యను బుధవారం పట్టణ సిఐ జి రాజేశ్వరరావు అరెస్ట్ చేశారు. సీతయ్యను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

## ప్రభుత్వాన్ని సాగనంపండి

**పొన్నూరు, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** ధరలను నియంత్రించలేని, సుపరిపాలన అందించలేని ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు రావాలని టిడిపి మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు కోరారు. మండల పరిధిలోని దండమూడి గ్రామంలో



బుధవారం జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిత్యావసర ధరలను అదుపుచేయలేకపోయారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. దీంతో సామాన్య,మధ్యతరగతి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ పంపిణీలో కూడా అవకతవకలు జరుగుతున్నాయన్నారు. పంచదార, కందిపప్పు తదిరత నిత్యావసరాలను కూడా ప్రభుత్వం అందించలేక చేతులెత్తేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరారవు, చలమశెట్టి సీతారామయ్య,ఉయ్యూరు కృష్ణారెడ్డి,వట్టిప్రోలు కోటేశ్వరరావు, లంకపోతు సాంబిరెడ్డి, శేషాద్రి హరిబాబు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షార్టు సర్క్యూట్ వల్ల దగ్ధమైన పాక.. వృద్ధురాలి మృతి

**యడ్లపాడు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న కాలనీలో షార్టు సర్క్యూట్ వల్ల పాక కాలిపోయి అందులో ఉన్న వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వృద్ధురాలు తమ్ముడు షేక్ జాన్ వివరిస్తూ షేక్ మౌలాబీ(70) గత పది సంవత్సరాల క్రితం పక్షవాతం రావటం జరిగిందని, అమెకు పిల్లలు లేకపోవటంతో తన వద్దనే ఉంటుందని, గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాదపడుతుందని, అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో గృహంలో ఫీజు పోవటంతో లేచి చూసేసరికి పక్కనే ఉన్న పాకలో మంటలు ఎగిసిపడటాన్ని గమనించి వెంటనే వెళ్లి పరిశీలించగా అప్పటికే మంటలలో కాలిపోయి ఉందని, పాకలో ఒక బలుబు, ఫ్యాన్ ఉందని, వీటి కారణంగా కరంటు షార్టు సర్క్యూట్ అయి మంటలు వ్యాపించి ఉంటాయని అనుమానం వ్యక్త పరిచాడు. విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు వచ్చి పరిశీలించి మృతదేహాన్ని పోస్టు మార్టమ్ కొరకు తరలించటం జరిగిందని తెలిపారు. మృతురాలి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని ఎఎస్సై దాస్ తెలిపారు.

## బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


**యడ్లపాడు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఉన్నవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అద్వర్యంలో గ్రామ ంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా




ఎంఇవో అబ్బరాజు శ్రీనివాసరావు విచ్చేసి ప్రసంగిస్తూ బడిబాట కార్యక్రమంలో బాగంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, డ్రాప్‌అవుట్ విద్యార్థుల గుర్తింపు మరియు వారి గృహాలకు వెళ్ళి వారికి అవగాహన కార్యక్రమాలను చేపట్టామని, ఇందులో భాగంగానే ఉన్నవ గ్రామంలో నిర్వహించుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ హజరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్‌కు నేషనల్ టెక్నికల్ టీచర్ అవార్డు

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
సాంకేతిక విద్యకోసం భారత ప్రభుత్వ చట్టబద్ధమైన సంస్థ ఏఐసీటీఈ (ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) అసాధారణ ఉపాధ్యాయులను గుర్తించి, గౌరవించడంతోపాటుగా వారి ప్రతిభ, అత్యుత్తమ ప్రక్రియలు, సృజనాత్మకతను గుర్తిస్తూ నేషనల్ టెక్నికల్ టీచర్ అవార్డులను అందిస్తుంది.గ్రాడ్యుయేషన్



మరియు ఉన్నత విద్యకోసం దేశంలో సుప్రసిద్ధ యూనివర్సిటీలలో ఒకటైన కె.ఎల్.డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ డాక్టర్ బి.టి.పి.మాధవ్‌కు నేషనల్ టెక్నికల్ టీచర్ అవార్డు వరించింది.ఈ అవార్డును భారత ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు అందజేశారు.ఏఐసీటీఈకి ఈ సంవత్సరం దాదాపు 400దరఖాస్తులు దేశంలో అగ్రశ్రేణి ఇనిస్టిట్యూట్‌ల నుంచి లభించాయి.వీరి నుంచి కేవలం 14మంది బోధకులకు మాత్రమే ఈ గౌరవాన్ని అందించారు.డాక్టర్ బి.టి.పి.మాధవ్ అనుభవజ్ఞులైన విద్యావేత్త దాదాపు 2దశాబ్దాల అనుభవం కలిగిన ఆయనకు విద్యారంగంలో ఎన్నో ప్రశంసలు లభించాయి.

## ప్రతిపక్ష కౌన్సిలర్లపై వివక్షత చూపుతున్న మున్సిపల్ అధికారులు

### : 38వ వార్డు టిడిపి కౌన్సిలర్ జంగా సుజాత

**చిలకలూరిపేట, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రత్యక్ష ఎన్నికలద్వారా గెలిచి ప్రజా ప్రతినిధులుగా ఉన టిడిపి కౌన్సిలర్లను వార్డు అభివృద్ధిలో భాగస్వాములను చేయమంటే మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తీవ్రమైన వివక్షత చూపిస్తున్నారని 38వ వార్డు టిడిపి



38వ వార్డులో కమీషనర్, అధికారులను ప్రశ్నిస్తున్న టిడిపి నాయకుడు జంగా వినాయకరావు

కౌన్సిలర్ జంగా సుజాత అన్నారు. బుధవారం వార్డు పరిశీలనలో భాగంగా మున్సిపల్ కమీషనర్, అదికారులు వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్బంగా వార్డు కౌన్సిలర్ అయిన తనకు కనీసం సమాచారం మున్సిపల్ అధికారులు అందించలేదని ఆమె తెలిపారు. అధికారులే వార్డు పరిశీలించుకొని వెళ్లటాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. పరిశీలన కార్యక్రమానికి తనను ఎందుకు పిలవలేదని కమీషనర్‌ను సంప్రదించగా వారినుంచి సరైన సమాధానం లభించకపోవడం పట్ల సుజాత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నియోజకవర్గ శాసనసభ్యురాలిగా గెలిచిన వారు నేడు మంత్రిగా ఉండి సాటి మహిళా కౌన్సిలర్ల పట్ల ఇంత వివక్షత చూపటం అన్యాయమని సుజాత అన్నారు. అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు కౌని ్సలర్ సుజాత తెలిపారు.

## వేద పాఠశాలలో ఘనంగా హింది భాష దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పట్టణంలోని వేద పాఠశాలలో బుధవారం జాతీయ భాష అయిన హిందభాష దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమం అంతా జాతీయ భాషలోనే నిర్వహించారు. ప్రార్థనాగీతంతో ప్రారంబించిన కార్యక్రమం విధ్యార్థిని, విద్యార్థుల పద్య పఠనాలు, సంభాషణలు, వివిధ కవుల వేషధారణలతో నిర్వహించిన కార్యక్రమం శోభాయమానంగా అందరిని అలరించింది. ఈ సందర్భంగా హిందీ భాష ఉపాధ్యాయులు షేక్ రజియాబేగం, టి కవిరాజు హిందిభాస ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠవాల డైరక్టర్ శ్రీగిరి పెర్సి స్వరూప మాట్లాడుతూ జాతీ ఔన్నత్యాన్ని చాటిచెప్పేది హింది అని తెలిపారు. హిందీభాషలో ఉన్నతమైన విలువలు, సంస్కతి దాగి ఉన్నదని ఆమె వివరించారు. ఇంతా ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవించిన మహిళ

**నాదెండ్ల, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** మండలంలోని సంకురాత్రిపాడు గ్రామానికి చెందిన సిహెచ్ పార్వతి (24) మంగళవారం రాత్రి గ్రామంలో పురిటినొప్పులతో భాద పడుచున్నది. కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. 108 వాహన సిబ్బంది ఆమెను వాహనంలో ఎక్కించుకొని గుంటూరు తరలిస్తున్న



క్రమంలో నల్లబాడు వద్ద పురిటినొప్పులు ఎక్కువ కావటంతో వాహనాన్ని రోడ్డు ప్రక ౖన ఆపి సిబ్బంది ప్రసవంచేశారు. 108 సిబ్బంది పైలెట్ అల్లాభక్షు, ఈయంటి కమల్ హసన్‌ను పార్వతి కుటుంబ సభ్యులు అభినందించారు. తల్లిబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు.

## పసుమర్రు హైస్కూల్‌లో విద్యార్థులకు రూ 60వేలు నగదు అందజేత

**చిలకలూరిపేట, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పసుమర్రు హైస్కూల్‌లో ఎప్రియల్‌లో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 600 మార్కులకు గాను 560కి పైగా మార్కులు సాధించిన 6గురు



విధ్యార్థులకు ఒక్కొక్కరికి రూ10వేల వంతున నగదు బహుమతిని పాఠశాల పూర్వ విద్యార్థి, చార్టర్డ్ అకౌంటెంట్ అయిన జక్కంపూడి శ్రీనివాసరావు, ఆయన సోదరి కారుమంచి నాగేంద్రమ్మలు అందచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పసుమర్రు 15,16 వార్డు కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గద్దె హరిబాబు, గోపాళం మధుసూధనరావు, జి దశరధరామయ్య, జంపని శేషగిరిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ యాసిన్, ఉపాధ్యాయులు యస్‌వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రీన్ కలర్‌డే వేడుకలు

**చిలకలూరిపేట టౌన్, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో బుధవారం గ్రీన్ కలర్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నర్సరీ యల్‌కెజి, యుకెజి చిన్నారులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. ఈ సందర్బంగా వారంతా ఆకుపచ్చని



రంగు దుస్తులలో సీతాకోక చిలుకల వేషధారణలతో, రామచిలుక, డైనోసార్, తాబేలు, సన్‌ఫ్లవర్, మామిడిపండు, ద్రాక్ష చెట్టువంటి వివిధ ఆకుపచ్చని రంగు వస్త్రధారణలతో సందడి చేశారు.ఈ సందర్బంగా మోడరన్ విధ్యా సంస్థల డైరక్టర్ చేబ్రోల్ మహేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఒత్తిడి లెకుండా, ఆడుతూ పాడుతూ ఎక్కువ విషయాలను చాలా తకు ౖవ సమయంలో నేర్చుకోవటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలకు బాలల సాహిత్య పుస్తకాలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు14,ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణమహల్ సెంటర్‌లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రంధాలయ ఉద్యమ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని పురస్కరించుకొని 40 రకాల బాలల సాహిత్య పుస్తకాలను బుధవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ ఛైర్మన్ నక్కా కోటేశ్వరమ ౖ, లయన్స్ క్లబ్ సభ్యులు పోలిశెట్టి నాగేశ్వరరావు, యక్కల రాజేష్, పెరుమాళ్ల సురేష్, జగన్ మోహన్‌రావు, ప్రసన్న, బాలసాహితీవేత్త దార్ల బుజ్జిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 61.50 కోట్లకు చేరిన కరోనా బాధితులు

## 65.21 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, సెప్టెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .ప్రతి పదిలక్షల జనాభాలో 79వేలమందికి కరోనాసోకుతుంటే 836 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 61.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.21 లక్షలమంది చనిపోయారు. మరో 41,266 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 59.41కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం



అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.11 లక్షలమంది చనిపోయారు. మరో 9005 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.80కోట్లవరకూ ఉంటే మరో 39.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.30 లక్షలమంది చనిపోయారు. మరో 8957 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.71 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.74 లక్షలమంది చనిపోయారు. మరో 11,822 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52 లక్షలకేసులు ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లవరకూ కరోనాకేసులునమోదుకాగా 13.27లక్షలమంది చనిపోయారు. మరో 10,343 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 5.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉంటే మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20,125 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలను బట్టి స్పష్టం అవుతోంది. అయినా చిన్నదేశాలు మరింత అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాల పాలకవర్గాలను మరింతగా హెచ్చరిస్తోంది.

# విద్వేష ప్రసంగాలపై చర్యలు

## ఐపిసి, ఆర్పీ చట్టాల కింద చర్యలు తీసుకోవాలి



## చేతులెత్తేసిన ఇసి

## సుప్రీంకోర్టులో అఫిడవిట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశవ్యాప్తంగా ఎన్నికల సమయంలో నేతలు రాజకీయ ప్రత్యర్థులపై సాగిస్తున్న విద్వేష ప్రచారంపై చర్యలు తీసుకునే విషయంలో ఎన్నికల సంఘం తన అశక్తత వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో విద్వేష ప్రసంగాల్ని అడ్డుకునేందుకు నిర్దిష్ట చట్టం లేకపోవడంతో తాము ఐపిసి, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కేసులు పెట్టాల్సి వస్తోందని వెల్లడించింది. ద్వేషపూరిత ప్రసంగాలపై లా కమిషన్ నివేదిక 267లోని సిఫార్సులను అమలు చేసేందుకు తగివన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తిపై ఈసీ స్పందించింది. ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు లా కమిషన్ పార్లమెంటుకు ఎలాంటి సిఫారసులు చేయలేదని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు, వదంతులను వ్యాప్తి చేయడంపై నిర్దిష్ట చట్టం లేకపోవడం వల్ల భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), ప్రజాప్రాతినిధ్యాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని భారత ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో పేర్కొంది. రాజకీయ పార్టీల సభ్యులు సమాజంలోని వర్గాల మధ్య అసమ్మతిని సృష్టించే ప్రకటనలు చేయకుండా ఉండేలా చట్టం అవసరమని ఈసీ తెలిపింది. లా కమిషన్ ఆఫ్ ఇండియా, తన 267వ నివేదికలో ఒక రాజకీయ పార్టీని అనర్హులుగా గుర్తించే అధికారాన్ని ఎన్నికల సంఘానికి ఇవ్వాలా వద్దా అని సుప్రీంకోర్టు వేసిన ప్రశ్నకు ఎటువంటి సిఫార్సులు చేయలేదని ఈసీ తెలిపింది. ద్వేషాన్ని రెచ్చగొట్టడం, భయాన్ని కలిగించడం, కొన్ని సందర్భాల్లో హింసను ప్రేరేపించడం వంటి నేరాలకు జరిమానా విధించేందుకు క్రిమినల్ చట్టంలో సవరణలను సూచించేందుకే లా కమిషన్ పరిమితమైందని ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రచార సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు తరచుగా మతం, కులం, సంఘం వంటి విజ్ఞప్తులతో పరస్పరం అనుసంధానించబడి ఉంటాయని ఈసీ పేర్కొంది. ఇది అనేక అత్యున్నత న్యాయస్థానం తీర్పులను ప్రస్తావించింది. వాటిలో అభిరామ్ సింగ్ కేసు అభ్యర్థి కూడా ఉంది. అతని ఏజెంట్ ద్వారా మతం, కులం, జాతి, సంఘం, భాష ఆధారంగా అభ్యర్థికి ఓటు వేయమని లేదా ఓటు వేయకుండా ఉండమనే విజ్ఞప్తి 1951 చట్టం ప్రకారం ఓటర్లు అవినీతికి పాల్పడినట్లు అవుతుందనేది ఇందులో కీలకాంశం. ఈ తీర్పు జనవరి 2017లో రాజకీయ పార్టీల దృష్టికి తీసుకొచ్చామని, ద్వేషపూరిత ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రకటనలను ఎన్నికల పిటిషన్లలో లేవనెత్తవచ్చని కూడా తెలిపింది. ప్రవర్తనా నియమావళికి 'చట్టపరమైన పవిత్రత' లేనప్పటికీ, మతపరమైన ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలను కోరుతూ కోడ్‌లో మార్గదర్శకాలను ప్రవేశపెట్టినట్లు ఈసీ తెలిపింది. ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిపై కఠిన చర్యలకు షోకాజ్ నోటీసులు జారీచేస్తున్నట్లు తెలిపింది.

# నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్ట్ కూలి

## ఎనిమిది మంది కార్మికులు మృతి

**అహ్మదాబాద్, సెప్టెంబరు 14:** అహ్మదాబాద్‌లోని నిర్మాణంలో ఉన్న భవనం ఎలివేటర్ కూలడంతో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. అహ్మదాబాద్‌నగరంలో నిర్మిస్తున్న హైరైజ్‌భవనం ఆస్పైర్2 ఆవరణలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గుజరాత్ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోనే ఈ భవన నిర్మాణంజరుగుతోంది. ఏడో అంతస్తునుంచి నిర్మాణానికి వినియోగించే లిఫ్ట్ కూలిపడిపోయింది. వర్కర్లను తీసుకెళుతున్న ఎలివేటర్ ఏడో అంతస్తునుంచి కిందకి కూలిపోయిందని తేలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోయినట్లు డిసిపి లావినా సిన్హా తెలిపారు. ప్రమాదంసమయంలో ఎనిమిది మంది కార్మికులు లిఫ్ట్‌లో ఉన్నారని, వీరంతా పైకి వివిధ నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారని, ఆకస్మికంగా బుధవారం ఉదయం లిఫ్ట్ తెగి కిందపడిపోయిందని దీనితో ఈ కార్మికులు లిఫ్ట్‌ఛాంపర్‌లో ఉండిపోయి చనిపోయారన్నారు.

కార్మికులందరూ కూడా పంచమహల్ జిల్లా నుంచి వచ్చినవారే. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈసంఘటనపై దర్యాప్తు చేసామని, బాధ్యులయిన బిల్డర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు.



# 10 మంది ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి కుట్ర మంతనాలు

## బిజెపి కేంద్ర కమాండ్‌పై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు14:** పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి బేరసారాలు చేసిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి పంజాబ్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రయత్నిస్తున్నదని కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలోని భగవంత్‌మాన్ సర్కార్‌కు చెందిన పది మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.20 నుండి 25 కోట్లు బిజెపి ఆఫర్ చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇందుకు సమాధానంగా పంజాబ్‌లోని బిజెపి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధారంలేని ఆరోపణలు చేస్తున్నదని, వారు అంటున్నవని శుద్ధ అబద్ధాలని, ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారిపట్టించేందుకు తమపై నిందలు వేస్తున్నదని అన్నారు. పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పల్ సింగ్ చీమా చండీగఢ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ లోటస్‌లో భాగంగా బిజెపి రాష్ట్రంలో కొంత మంది ఆప్ శాసనసభ్యులను సంప్రదించిందని స్పష్టం చేశారు. ఏడు నుండి పది మంది ఆప్ ఎమ్మెల్యేలకు డబ్బు, పదవుల ఆశ చూపించిందని ఆప్ సీనియర్ నాయకుడు ఒకరు పేర్కొన్నారు. పంజాబ్‌లో మా ఎమ్మెల్యేలను టెలిఫోన్ ద్వారా కలిసారని, మరికొంతమందిని బిజెపి కేంద్ర నాయకత్వం ద్వారా సంప్రదించారని చీమా అన్నారు. ఢిల్లీలో బిజెపి అగ్రనాయకులతో ఏర్పాటయ్యే వద్దె బావూజీ' సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఇస్తామని మా ఎమ్మెల్యేలతో చెప్పారని ఆయన అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలకు పదవుల ఆశ చూపించి బిజెపి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎత్తుగడలు వేస్తున్నదని చీమా ఆరోపించారు. ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలకు రూ.50 కోట్ల నుండి 70 కోట్లు ఆఫర్ చేశారని కూడా చెప్పారు. ఆప్ ప్రభుత్వానికి 92 మంది ఎమ్మెల్యేలుంటే, అందులో అందులో 35 మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకుని, మిగతా వారిని ఇతర పార్టీల నుండి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని కొంత మంది ఎమ్మెల్యేలు చెప్పినట్లు చీమా వెల్లడించారు. మధ్యప్రదేశ్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, అలాగే ఇతర రాష్ట్రాల నుండి కొనాలని చూస్తున్నారన్నారు. ఇక్కడ కూడా వారిని సంప్రదిస్తున్నట్లున్నారు అన్నారు. ఢిల్లీలో రూ.800 కోట్లతో ఎమ్మెల్యేలను కొనాలని చూసిన బిజెపి పంజాబ్ లో రూ.1,375 కోట్లతో 55 ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించాలని ప్రయత్నిస్తున్న బిజెపి ఆటలు ఢిల్లీలో విఫలమైనట్లుగానే పంజాబ్‌లోను సాగవని ఆప్ నాయకుడు చీమా తీవ్రంగా విమర్శించారు. ఆప్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తల మద్దతు ఢిల్లీ, సిఎం ఆరవింద్ కేజ్రీవాల్, సిఎం భగవంత్ మాన్‌లకు పూర్తిస్థాయిలో ఉందని, వారికి ఎవరు కదల్చలేరని ఆయన ఖండించారు. ఏడు నుండి పదిమంది ఎమ్మెల్యేలను బిజెపి వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా సంప్రదించారని వెల్లడించారు. బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు అవసరమైనప్పుడు వెల్లడిస్తామని, చాలా మంది ఎమ్మెల్యేలకు బిజెపికి వారి నుండి ఫోన్‌కాల్స్ వచ్చాయని చెప్పారని పేర్కొన్నారు. పంజాబ్‌లో ఆప్ నాయకులపై సిబిఐ, ఇడి దాడులు కూడా జరిగాయన్నారు. మేము చట్టపరంగా ముందుకు వెళతామని, బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు, వారి విధానాన్ని ఆధారాలతో సహా సమయం వచ్చినప్పుడు ప్రజల ముందుంచుతామని చీమా స్పష్టం చేశారు. పోలీసులు, ఇంటెలిజెన్స్ ఈ విషయంపై చర్యలు తీసుకునేందుకు ఎదురు చూస్తున్నదని, చట్టపరంగా నిపుణులతో కలిసి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 5096, మృతులు 19

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,07,471

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5096కేసులు నమోదయ్యాయి.19 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,07,471కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,36,092మంది కోలుకోగా 43,163మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,216కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,11,976కి చేరగా,79,58,170మంది వరకు కోలుకున్నారు.1,48,293మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,74,646కి చేరింది.

అందులో 66,92,045 మంది కోలుకున్నారు. 70,928మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,59,218కి చేరింది. అందులో 40,15,187మంది కోలుకున్నారు. 40,267 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,74,514కి చేరింది.అందులో 35,31, 665మంది కోలుకున్నారు.38,038మంది మరణించారు.

# బంగ్లాను ఖాళీచేయాలని మాజీ ఎంపి సుబ్రహ్మణ్యస్వామికి ఆదేశం

## ఆరువారాల్లోపు ఖాళీచేయాలని తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** బిజెపి మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని ప్రస్తుతం తాను ఉంటున్న ప్రభుత్వ బంగ్లాను ఖాళీచేసి ఆరు వారాల్లోపు ఎస్టేట్ అధికారికి అప్పగించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.



ఆయన పదవీకాలం 2022 ఏప్రిల్ 24వ తేదీతోముగిసింది. దీనితో మరొకరికి కేటాయించేందుకుగాను భవనం ఖాళీ చేయాలని ఆదేశించింది. జస్టిస్ యశ్వంత్‌సిన్హా ఈసందర్భంగా విచారణలో బంగ్లాను కేవలం ఐదేళ్లకాలానికి మాత్రమే ఆయనకు కేటాయించారని, కాలపరిమితి ముగిసిందని పేర్కొన్నారు. జట్‌కేటగిరీ భద్రత ఉన్న ప్రజాప్రతినిధికి ప్రభుత్వ వసతిని కేటాయిస్తూ ఉన్న ఆధారాలు ఏమీ కోర్టుకు చూపించలేకపోయారని, అందువల్ల స్వామి పిటిషన్‌ను స్వీకరించలేమని తెలిపారు. అదే బంగ్లాను తనకు తిరిగి కేటాయించాలని, 2016 జనవరి 15వ తేదీ తనకు కేటాయించిన బంగ్లానే తిరిగి మళ్లీ ఇవ్వాలనిదాఖలుచేసి నిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించలేదు. తనకు పొంచి ఉన్న ముప్పు దృష్ట్యా తనను మళ్లీ అదే బంగ్లాలో నివసించేందుకు వీలుగా తనకు ఆ వసతిని కేటాయించాలని ఆయన కోరారు.

### బ్రిటన్ రాణి అంత్యక్రియలకు హాజరవుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు1 4:** బ్రిటన్‌రాజధాని లండన్‌లో ఈనెల 19వ తేదీ జరగనున్న బ్రిటన్‌రాణి ఎలిజబెత్2 అంత్య క్రియలక ంగాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హాజరవుతున్నారు. భారత ప్రభుత్వం తరపున ఎలిజబెత్‌రాణికి సంతాప సందేశం ఇచ్చేందుకు ఆమె వెళుతున్నట్లు భారత విదేశాంగశాఖ బుధవారం వెల్లడించింది.



రాష్ట్రపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్రమోడీలు ఇప్పటికే ఎలిజబెత్‌రాణి మృతికి ప్రగాఢ సంతాపాలుప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 12వ తేదీనే ఢిల్లీలోని బ్రిటన్‌హైకమిషన్‌కు విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ వెళ్లి స్వయంగా భారత ప్రభుత్వం తరపున సంతాప సందేశం ఇచ్చారు. గత ఆదివారం భారత ప్రభుత్వం ఎలిజబెత్‌రాణి మరణం పట్ల సంతాపదినంగా పాటించింది. ఎలిజబెత్ రాణి 70 ఏళ్ల పాలనలో భారత్ బ్రిటన్ సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని విదేశాంగమంత్రి జైశంకర్ తెలిపారు



# జమ్మూకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం - 11 మంది మృతి

శ్రీనగర్, సెప్టెంబరు 14: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో 11 మంది మరణించారు. దాదాపు 26 మంది గాయపడ్డారు. పూంచ్ జిల్లాలోని సావ్జియాన్ నల్లా వద్ద మినీబస్సు డ్రైవర్ అదుపు తప్పి లోయలో పడిపోయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో 11 మంది ప్రయాణికులు మరణించారు. 26 మంది గాయపడ్డారు. ఆర్మీ రెస్క్యూ బృందాలు వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాయి. గాయపడిన వారిని పూంచ్ జిల్లాలోని మండి పట్టణంలోని ఉప-జిల్లా ఆసుపత్రికి తరలించారు' అని స్థానిక వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆఫీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

పూంచ్‌లోని సావ్జియాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మరణజంచిన వారి కుటుంబాలకు 5 లక్షలు అందచేస్తామని తెలిపింది. క్షతగ్రాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని పోలీసు, సివిల్ అధికారులను ఆదేశించింది.



# చైనా ఆక్రమిత భూభాగం ఎలా తెస్తారు మోడీజీ?

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ సూటి ప్రశ్నలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఎలాంటిపోరాటం లేకుండా చైనాకు అప్పగించిందని, ఇపుడు ఆప్రాంతాన్ని ఎలా తిరిగి తనస్వాధీనంచేసుకుంటారో ప్రధాని మోడీ స్పష్టంచేయాలని డిమాండ్‌చేసారు. 2020 ఏప్రిల్ నాటికి ఉన్న యధాతథస్థితిని పునరుద్ధరించేందుకు చైనా ఇపుడు నిరాకరిస్తోందని ఆయన గుర్తుచేసారు. భారత్ చైనా దళాలు సంయుక్తంగా తనిఖీలు పరిశీలన చేసుకున్నాయి. అనంతరం 15వ పెట్రోలింగ్ పాయింట్‌వద్దనుంచి ఉపసంహరించుకుంటున్నసందర్భంలో రాహుల్ విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ నుంచి ఇరువైపులా దళాలు ఉపసంహరణకు గురవుతున్న సంగతి తెలిసిందే. రెండువైపులా కూడా దశలవారీగా పూర్తిగా దళాలను ఉపసంహరించాయి. ఇపుడు రాహుల్‌గాంధీ కేంద్రంపై విమర్శలతో ధ్వజమెత్తుతూ చైనా ఇప్పటికే భారత్ డిమాండ్‌ను తిరస్కరించిందని, మన ప్రధాని ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత ప్రాంతాన్ని చైనాకు ఎలాంటి ప్రతిఘటన లేకుండానే అప్పగించేసారని, ఈ ప్రభుత్వం ఇపుడు ఈ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఎలా తెస్తుందో వివరించాలని కోరారు.

2020 మే ఐదవ తేదీ తూర్పు లడక్‌సరిహద్దుల్లోనే ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే,. ప్యాంగ్యాంగ్ సరస్సు ప్రాంతంలో భారీ ఎత్తున ఇరుదళాలమధ్య ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. రెండువైపులా కూడా దళాలను భారీగా పెంచి అక్కడ మోహరించాయి. అలాగే మరింతగా ఆయుధసామగ్రిని కూడా అక్కడ సిద్ధంచేసాయి. మిలిటరీ, దౌత్యపరమైన చర్చల తర్వాత ఇరువైపులా ఒక అంగీకారానికి వచ్చి ప్యాంగాంగ్‌సరస్సు ఉత్తర, దక్షిణ ఒడ్డులనుంచి దళాలను ఉపసంహరించాయి. ఇపుడు ఈప్రాంతంలోకొంతభాగం చైనా అధీనంలో ఉందన్నది రాహుల్ ఆరోపణ. ఈ ప్రాంతాన్ని తిరిగి ఎలా తెస్తారన్నదే స్పష్టంచేయాలనిరాహుల్ డిమాండ్‌చేసారు.

# గుజరాత్ తీరంలో పాకిస్థాన్ బోట్

## రూ.200 కోట్ల హెరాయిన్ సీజ్, ఆరుగురు అరెస్ట్

**గాంధీనగర్, సెప్టెంబరు 14:** గుజరాత్ సముద్ర తీరంలో మరోసారి పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ సంయుక్త ఆపరేషన్‌లో బుధవారం గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్థాన్ ఫిషింగ్ బోట్‌ను అడ్డుకున్నారు. పడవలో రూ.200 కోట్ల విలువైన 40 కిలోల హెరాయిన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ ఎటిఎస్ అధికారి తెలిపారు. దీంతోపాటు పడవలోని ఆరుగురు పాకిస్థానీ సిబ్బందిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కచ్ జిల్లాలోని జాఖౌ నౌకాశ్రయానికి సమీపంలో కోస్ట్ గార్డ్, ఎటిఎస్ సంయుక్త బృందం సముద్రం మధ్యలో డ్రగ్స్‌తో వెళ్తున్న ఫిషింగ్ బోట్‌ను అడ్డగించిందని అధికారి తెలిపారు. సముద్రంలో చేపలు పట్టే పడవలో హెరాయిన్‌ను తరలిస్తున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

# ఉజ్బెకిస్థాన్‌లో మోడీ, పుతిన్‌ల ద్వైపాక్షిక చర్చలు



## క్రెమ్లిన్ అధికార ప్రకటన

**మాస్కో, సెప్టెంబరు 14:** ఉజ్బెకిస్థాన్ వేదికగా సెప్టెంబరు 15 నుండి జరగబోయే షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొనున్నారు. ఈ మేరకు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. 22వ ఎస్‌సిఓ సదస్సుకు పుతిన్, మోడీ హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా ఈ దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వ్యూహాత్మక స్థిరత్వం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులు, ఐక్యరాజ్యసమితి, జి20లో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలు వీరి అజెండాలో ఉండే అవకాశం ఉంది. డిసెంబరులో ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి, 2023లో జి20, ఎస్‌సిఓకు భారత్ అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక భేటీకి ప్రాముఖ్యత ఏర్పడనుంది అని క్రెమ్లిన్ అధికారిక ప్రకటనలో తెలిపింది. అయితే మోడీ, పుతిన్ భేటీపై భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో మోడీ, పుతిన్ భేటీకీ ప్రాధాన్యం సంతరించుకొంది.




# వేతనబకాయిలు ఇవ్వలేదని యజమాని మెర్సిడిస్ కారు దగ్ధం

**నోయిడా, సెప్టెంబరు 14:** పనిచేసిన రోజులకు వేతనం ఇవ్వలేదంటూ కక్షకట్టిన ఒక కార్మికుడు తన యజమాని మెర్సిడిస్‌ను దగ్ధంచేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నోయిడాలోని సెక్టార్ 45వద్ద జరిగిన ఈసంఘటనలో కార్మికుడు కారుపై పెట్రోలుపోసి తగులబెట్టి పరారవుతున్నట్లు సిసిటివిలో రికార్డు అయింది. కార్మికుడు రణ్‌వీర్‌గా పోలీసులు గుర్తించారు. తన వేతన బకాయిలను పరిష్కరించడంలో యజమాని నిర్లక్ష్యం వహించారని, తనకు రెండులక్ష లరూపాయలు ఇవ్వాలని, తన ఇంటిలో పలకలు వేసినందుకుగాను బకాయిపడినట్లు చెప్పుకొచ్చాడు. అయితే యజమాని మాత్రం తానేమీ ఇవ్వనవసరం లేదని చెప్పుకొచ్చాడు. రణ్‌వీర్‌నుమెర్సిడిస్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నోయిడాలో అరెస్టుచేసినట్లు తెలిపారు. విడియోల రణ్‌వీర్ మోటార్‌సైకిల్‌కు పక్కనే హెల్మెట్ ధరించి నిలుచుని ఉన్నట్లు కనిపిస్తోంది. అక్కడ ఎక్కువగా ఉన్న జనం రాకపోకలు తగ్గినతర్వాత కారువద్దకువెళ్లాడు. కారుపై మంటలు వ్యాపించే ఒక ద్రవాన్ని పోసి నిప్పంటించాడు. కోటిరూపాయల విలువైన కారు మంటల్లో చిక్కుకుంది. ఆమంటలుచూసిన పరిసరాల వాసులు యజమానిని అప్రమత్తంచేసారు. కారుకు తీవ్రస్థాయిలోనే నష్టంజరిగిందని తేలింది. 2019, 2020 సంవ్సరానికి సంబంధించి రన్‌వీర్ నోయిడాలోని ఇంటియజమానికి పలకలు వేసాడు. అప్పటినుంచి తనకు బకాయిలుచెల్లించలేదని ఆరోపించాడు. రణ్‌వీర్ తమకు పదేళ్లుగా తెలుసునని ఆతనికి ఎలాంటి బకాయిలు లేవని అన్నీ చెల్లించామని యజమాని చెప్పాడు. అయితే తనను మార్చి వేరొకరిని నియమించడంపైనే రణ్‌వీర్ కోపం చెంది ఈపనికి పాల్పడినట్లు తెలిపాడు. ఆతడిని తమ కుటుంబంలో ఒకడిగా చూసుకున్నామని, అన్ని బకాయిలు చెల్లించామని, కొవిడ్ లాక్‌డౌన్‌లో ఇంటికివెళ్లినపుడే అన్నీ ఇచ్చేసామన్నారు. ఏరోజుకారోజు చెల్లింపులు జరిపామన్నారు. ఇంటియజామని కుటుంబసభ్యుడు ఆయుష్‌చౌహాన్ రెండులక్షలు బకాయి అన్నది అవాస్తవమని తెలిపాడు.

# తిరువనంతపురంలోముగిసిన రాహుల్ భారత్‌జోడోయాత్ర

**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కన్యాకుమారినుంచి ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కేరళలో ప్రవేశించిన తర్వాత తిరువనంతపురంలో తన పాదయాత్రను ముగించింది. వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ తన పాదయాత్రలో ఎం ఎన్‌రేగా కార్యకర్తలతో మాట్లాడారు. సిల్వర్‌లైన్ సెమీ హైస్పీడ్‌రైల్‌ప్రాజెక్టుపై వారి నిరసనను కూడా అడిగి తెలుసకున్నారు. కనియాపురం వద్ద ఉన్న అలుమ్మూడు మార్కెట్‌నుంచి మళ్లీ యాత్రను ప్రారంభించారు. పెద్ద ఎత్తున ప్రజలు ర్యాలీలో పాల్గొనేందుకు తరలి



వచ్చారు. కల్లంబళంవద్ద కొద్దిసేపు ఆగిన ర్యాలీ తిరిగి నవైకుళంనుంచి ప్రారంభించి నాలుగుకిలోమీటర్లు నడిచింది. కదంపట్టుకోణంవద్ద కొల్లాం జిల్లాలోప్రవేశించింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ తన యాత్రలో కెరైల్‌ప్రాజెక్టుపై చెలరేగుతున్న అసమ్మతి, నిరసనలను యాత్రలో ప్రజలనుంచేకాకుండా సంస్థాన కె రైల్ సిల్వర్‌లైన్ విరుద జానకీయ సమితి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అత్తింగల్‌వద్ద మామూమ్‌వద్ద కొంతసేపు విశ్రాంతికోసం ఆగారు. విభజనతోను, మతవిద్వేషాలతో భారత్‌లో ఏమీ సాధించలేమని, సమస్యలు పరిష్కారం కావని ర్యాలీలో రాహుల్‌పేర్కొన్నారు. శాంతి, సామరస్యంతోనే ఏదైనా సాధించుకోగలమన్నారు.

# 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం!

## రాహుల్ పాదయాత్రకు అనూహ్య స్పందన

## 12 వందల గ్యాస్ ధరను 500 రూ॥లకు తగ్గిస్తాం

## మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గత ఎనిమిన్నదరేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఏ ఒక్క ప్రజలు ఆనందంగా లేరని,ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని,వారి చూపులు మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తున్నాయి కాబట్టి నిస్సందేహంగా 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది తమ పార్టీయేనని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ పార్లమెంట్ సభ్యుడు డా॥చింతామోహన్ స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న



ప్రారంభమయిన రాహుల్ భారత్ జోడో పాదయాత్రకు అనూహ్య స్పందన ప్రజల నుండి రావడం చూస్తుంటే దేశంలో పెనుమార్పు రాబోతుందన్నారు. రాహుల్ వేసుకున్న టీ-షర్టు ధర గురించి బిజెపి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మోడీ వేసుకునే కోటు,కళ్ల జోడుల విలువ 3 లక్షలు ఉండగా 35 వేల రూ॥ల టీ-షర్టు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.రాహుల్ పాదయాత్రతో బిజెపిలో గుబులు పట్టుకుందని,అందకే ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.2024లో బిజెపి 150 సీట్లకు పరిమితం కామోతుందని జోస్యం చెప్పారు.రాష్ట్రాలలో ఉన్న ప్లానింగ్ బోర్డులను రద్దు చేసి,ముఖ్యమంత్రులను తీసేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. గత కాంగ్రెస్ పాలనలో 20 శాతం ప్రజలు ఆకలితో ఉంటే ప్రస్తుత బిజిపి పాలనలో 40 శాతం మంది ఆకలితో ఉన్నారని,ఆకలి రేటు రెండింతలయిందన్నారు.ప్లానింగ్ కమిషన్ రద్దు చేసి దాని స్థానంలో నీతి ఆయోగ్ తీసుకొచ్చి సర్వ నాశనం చేశారని ధ్వజమెత్తారు.ఆసుపత్రులు అద్వాన్నంగా మారాయని, డాక్టర్లు రోగుల మధ్య సత్సంబధాలు కరువయ్యాయని వాపోయారు.తద్వారా రోగుల ఆక్రందనలు పెరిగాయని అన్నారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు కేవలం ప్రోటోకాల్‌కే పరిమితమయ్యారన్నారు. గత 12 ఏళ్లలో రాష్ట్రాల హైకోర్టులు కానీ,సుప్రీంకోర్టులో కానీ పేదలకు అనుకూలమైన తీర్పు ఒక్కటి కూడా రాకపోవడం శోచనీయమన్నారు.2010లో జస్టిస్ కెజి.బాలకృష్ణన్ తీర్పుతో 15 కోట్ల మంది పేద బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం అమలు చేశారని కొనియాడారు.గతంలో జస్టిస్ భగవత్ 5 పైసల పోస్టు కార్డులో వచ్చిన ఫిర్యాదును సైతం పిటిషన్‌గా స్వీకరించేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ తమ కాంగ్రెస్ 2024లో అధికారంలోకి రాగానే 12 వందల రూ॥లున్న గ్యాస్ సిలిండర్ ధరను 500 రూ॥లకే ప్రజలకు అందచేస్తామని,దీని కోసం కాంగ్రెస్ పెద్దలను తాను ఒప్పిస్తానని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి,తీగల భాస్కర్,ఆలీ, రాజేంద్రనాయుడు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రభాకర్,తేజోవతి పాల్గొన్నారు.

# ప్రజలకు ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

## కొనియాడిన ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు



**మాడుగుల (విశాఖపట్నం), సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆపద్బాంధవుడని, నేనున్నానంటూ అన్ని వేళలా భరోసా ఇస్తున్న నాయకుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్విరామంగా పాల్గొంటున్న బూడి ముత్యాలనాయుడుకు కె.కోటపాడు మండలంలో అడుగడుగునా గడప గడపకులో అఖండ స్వాగతం లభిస్తుంది. ఈ సందర్భంగా బుధవారం అలమండ గ్రామంలో రెండో రోజు కూడా గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఒక వరప్రసాదమని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఇచ్చిన హామీలను 97శాతం పైగా అమలు చేయడంతో పాటు నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ అన్నగా ఆదుకుంటున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తి పరిపాలనలో ఉన్న మనమంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను సందర్శించి ఆహార పదార్థాలు రుచి చూశారు. అనంతరం చిన్నారులతో ముచ్చటిస్తూ అంగన్వాడీలో చెబుతున్న విశేషాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు బాలంతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు నీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఆయన సంక్షేమ ఫలాలు అందుకునేందుకు అర్హులు ఎవరు ఉన్నా వారికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రికి ప్రజలు నీరాజనాలు పలుకుతూ అడుగడుగునా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారి ద్వారా పరిష్కారం చూపుతామని ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన అందించడం ముందుకు సాగుతున్నామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.అలమండ గ్రామ సర్పంచ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్, ఎంపీటీసీ పోతల వెంకటరావు, దేవరాపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరారావు, ఎం.అలమండ గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకరరావు, దేవరాపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉర్రోకుల గంగాభవాని అప్పారావు, దేవరాపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి వెంకట రమణ, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరావు దేవరాపల్లిమండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరదపు రెడ్డి లలితానాయుడు దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో ఎపి టాప్

## రాష్ట్రంలో 7 నెలల్లో రూ.240 వేల కోట్లు పెట్టుబడులు

## ఎంపి విజయసాయిరెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** పెట్టుబడులు సాధించడంలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మ్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్‌ట్రేడ్ రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడయ్యిందన్నారు. ఈ మేరు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అతి తక్కువ సమయంలో ఏ రాష్ట్రం రూపొందించనన్ని పెట్టుబడులు ఏపీ సాధించిందని, కేవలం 7 నెలల్లో రూ.240 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించి దేశంలో పెట్టుబడులను అత్యంత అనువైన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ పొం దించిన పారి శ్రా మిక విధా నాలకు చేపట్టిన సంస్కరణలకు ప్రపంచ వ్యా ప్తంగా పెట్టు బడి దారులు ఫిదా అవుతున్నారని అన్నా రు. మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్, తరగతి గదుల డిజి టలైజేషన్‌లో భాగంగా స్మార్ట్ టీవీలను, ఇంటరాక్టివ్ టీబీలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చ నుందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 72,481 స్మార్ట్ టీవీ యూనిట్లు అవసరం కాగా ఇందుకు రూ.512 కోట్లకు పైగా వ్యయం కానుందని అన్నారు. నాడు-నేడు తొలిదశ పనులు పూర్తయిన స్కూళ్లలో వచ్చే ఏడాది మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ టీవీలు కొనుగోలుకు నవంబర్‌లో టెండర్లు ఆహ్వానించనున్నట్టు తెలిపారు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ డ్రగ్స్ తొలగింపు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ కారక డ్రగ్స్‌ను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అవసరం లేకున్నా మందుల వాడకం, వాటి వల్ల ఎదురయ్యే దుష్ప్రభావాలపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తేవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖను కోరారు.



# గోశాలలో ఆవు మృతి - పరుగులు తీసిన చైర్మన్

## సమస్యల వలయంలో గోశాల

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న భరద్వాజ తీర్థంలో నిర్వహిస్తున్న గోశాల సమస్యల వలయంగా మారింది. బుధవారం ఆలయ గోశాలలో ఓ పాడి ఆవు మృతి చెందింది.దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీసారు. ఆవు మృతి చెందటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గోవులు అధికం పని చేసే సిబ్బంది పరిమితంగా ఉన్నారు.ఈ సమస్య ధర్మకర్తల మండలి ఏర్పడిన ఐదు నెలల నుంచి కమిషనర్ కార్యాలయానికి విన్నవిస్తూనే ఉన్నారు.కానీ సమస్య ఫైలుఎక్కడిది అక్కడే పడి ఉంది. ఇక్కడి అధికారులు ప్రతిపాదనల ఫైలును కమిషనర్ కార్యాలయం ఆమోదానికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. దాంతో పరిష్కారం ప్రకటనలకే పరిమితమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గోశాలను నిర్వహిస్తుంది. అయితే ఇక్కడ గోవుల సంఖ్యగణనీయంగా పెరిగింది. ఇంకా భక్తులు గోవులను దానం ఇస్తూనే ఉన్నారు.కానీ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది.ఈ గోశాలలో 832 గోవులు ఉన్నాయి. దేవాదాయశాఖ నిబంధనల మేరకు20గోవులకు ఒకరు చొప్పున ఉండాలి. కానీ ఇక్కడ 20 మంది సిబ్బంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు.అంటే గోవుల నిష్పత్తిని పరిగణలోకి తీసుకుంటే 40గోవులకు ఒకరుగా ఉన్నారు. దాంతో గోవులను రక్షించుట కష్టతరంగామారింది.పర్యవేక్షణ కొరవడి గోవులు మృత్యువాత పడుతున్నాయి.ఇక్కడ పరిస్థితిని పరిశీలించిన చైర్మెన్ అవాక్కాయ్యారు.ఇన్‌చార్జి రాజశేఖర్‌తో చైర్మెన్ చర్చించారు.ఇక్కడ ఆవులు మృతి చెందటం కలవర పెడుతుంది. ఇక ఇక్కడ గోశాలకు సంబంధించి ఎన్నో సార్లు అభ్యర్థనలే తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు.

చైర్మెన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి మూడు సార్లు పరిశీలించారు. ఇక్కడ సిబ్బందిని పెంచాలని పలుమార్లు అభ్యర్థించారు. గోశాల రూపు రేఖలు మార్చేస్తామని ప్రకటించారు.కానీ ఒక్క సమస్య కాదు కదా. కనీసం ఇక్కడ పరిశీలించుటకు డాక్టర్లను ఎసైతం నియమించుకొనుటకు నిబంధనలు అడ్డు అని దాటవేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం మూగజీవాల మూగరోదనను గుర్తించి ఇక్కడ సిబ్బందిని పెంచి గోమాతలను కాపాడాలని కోరుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా నేటి నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైల్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15 గురువారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. నాగర్ సోల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07090 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న గురువారం రాత్రి 10:00 గంటలకు నాగర్‌సోల్ నుంచి బయల్దేరి శుక్రవారం మధ్యాహ్నం 1: 00 హైదరాబాద్ చేరుకుటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, భల్కీ, ఉద్గీర్, లాతూర్‌రోడ్, పర్లివైద్యనాథ్, గంగాఖేర్, పర్బనీ, సేలు, పార్టూర్, జాల్నా, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07120 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న శుక్రవారం సాయంత్రం 6:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ఈనెల 17న బయలుదేరే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 5:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 7:40 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో

ఈ రైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి,ఎర్రగుంట్ల, కడప, రేణిగుంట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

# లంచం తీసుకుంటూ ఎసిబి పట్టుబడిన సి బెళగల్ ఎస్సై

**కర్నూలు క్రైమ్,సెప్టెంబర్,14, ప్రభాతవార్త :** ఇంటి స్థలం వివాదంలో బాధితులకు న్యాయం చేస్తానని లంచం డిమాండ్ చేసిన సి బెళగల్ ఎస్సై శివంజల్‌ని



కర్నూలు జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం కర్నూలు నగరంలోని ఎ క్యాంప్ మాంటెసరి స్కూల్ నందు బుధవారం చోటుచేసుకుంది అని ఎసిబి డిఎస్పీ శివ నారాయణ స్వామి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం సి బెళగల్ మండలంకు బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన ప్రకాష్ ఆచారి అనే వ్యకి తన ఇంటి పక్క స్థల వివాదంలో సి బెళగల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఎస్సై శివంజల్ స్థల వివాదాన్ని పరిస్కరించాలని కోరి అందుకు సంబంధించి డాక్యుమెంట్లను చూపారు. స్థల వివాదాన్ని పరిష్కరించాలంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు.దింతో కంగు తిన్న ప్రకాష్ ఆచారి ఆ సోమ్ము ఇచ్చేందుకు మొదట నిరాకరించాడు.ఆ తర్వాత విషయమును కర్నూలు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తీసుకొచ్చాడు. సి బెళగల్ ఎస్సై శివంజల్ కు మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారం సోమ్ము ఇచ్చేందుకు బధితుడు అంగీకరించి ఆ డబ్బును ముట్ట చెప్పడంలో భాగంగా బధితుడు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారపేట ఎ క్యాంప్ మంటెసరి స్కూల్ ప్రాంగణంలో ఎస్సై బాధితుల నుండి రూ.50వేలు లంచం తీసుకుంటున్న సమాయంలో రెడ్ హ్యాండెడ్‌గా ప్రత్యేక నిఘాతో పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ ఇంతీయాజ్ బాషా కానిస్టేబల్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మహిళలకు వైఎస్సార్సీపి ప్రభుత్వం పెద్దపీట

## జగ్గయ్యపేటలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనార్టీ మహిళల సంక్షేమనికి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అక్టోబర్ 1వ తేదీ నుండి షాదీ తోఫా అమలుచేయనుండటంతో వైఎస్ఆర్‌సిపి శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ బుధవారం జగ్గయ్యపేటలో ఏపి సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పట్టణ వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షులు షేక్ జుబేర్ ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం వద్ద నిర్వహించిన ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా, కో-ఆప్షన్ సభ్యురాలు బషీరున్నిసా, 2వ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, వైసిపి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, యడ్లపల్లి సూర్యప్రకాష్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు మునిహేర, ముస్లిం మహిళలు పాల్గొన్నారు. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు అర్హులైన వారంతా అర్జీలు దాఖలుచెయ్యాలని కోరారు.

# ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా పరిగణిస్తున్న సిఎం జగన్

## టిడిపి ముస్లింమైనార్టీ నాయకుల ధ్వజం



జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిగణిస్తున్నారని టిడిపి మైనార్టీ సెల్ నాయకులు మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకానికిచ్చే రూ.50 వేలను లక్షకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్మోహనరెడ్డి మైనార్టీలను మోసంచేశారని ఆరోపించారు. పదవ తరగతి చదివితేనే దుల్హన్ పథకానికి అర్హులుగా కొత్త నిబంధన పెట్టడాన్ని ఆక్షేపించారు. పదోతరగతి చదివితేనే పెళ్ళి చేసుకోవాలా అంటూ సిఎంను ప్రశ్నించారు. పల్లెల్లోని వారికి రూ.10 వేలు, పట్టణాల్లోని వారికి రూ.12 వేలు మించి ఆదాయం ఉండకూడదని వింత నిబంధన పెట్టటంలో ఉద్దేశ్యం ఏమిటని నిగ్గదీశారు. దుల్హన్ పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి అమలుచేస్తే జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన మూడున్నరేండ్లుగా పథకాన్ని రద్దుచేసి మైనార్టీలకు మొండిచెయ్యి చూపారని ఆరోపించారు. నేడు కొత్త నిబంధనలతో మైనార్టీలకు అన్యాయం చేసేందుకు ముందుకు వచ్చారని మండిపడ్డారు.

కాగా సమావేశంలో నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సత్తార్, షేక్ మీరా హుస్సేన్, సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, షేక్ ఖాసిం, షేక్ అక్బర్, షేక్ మన్సూర్, షేక్ అబు ధల్లా, షేక్ మైబూ, షేక్ నాగుల్‌మీరా, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తోటచర్లలో రూ.5.47 కోట్ల విలువైన మద్యం సీసాలు ధ్వంసం చేసిన పోలీసులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామ పరిధిలోని ఒక ప్లాట్‌లో రూ.5.47 కోట్ల విలువైన 2,43,385 మద్యం సీసాలను పోలీసులు ధ్వంసం చేశారు. నందిగామ సబ్‌డివిజన్ పరిధిలోని జగ్గయ్యపేట, నందిగామ సర్కిల్‌కు చెందిన పోలీస్‌స్టేషన్లలో అక్రమంగా పట్టుబడిన లిక్కర్ సీసాలను విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా సమక్షంలో నందిగామ సబ్‌డివిజన్ పోలీసు యంత్రాంగం రోడ్డు రోలర్‌తో తొక్కించి మద్యం సీసాలను ధ్వంసంచేశారు. మొత్తం 6,075 కేసులకు సంబంధించిన 1,174 డిపిఎల్ బాటిల్స్, 2,42,211 ఎన్‌డిపిఎల్ బాటిల్స్ మొత్తం 2,43,385 మద్యం సీసాలను పేర్చి వాటిని పగులగొట్టారు. ఈమద్యంలో 95 శాతం మద్యం సీసాలు తెలంగాణా నుండి అక్రమంగా ఆంధ్రాలోనికి రవాణాచేస్తూ పట్టుబడినవే. వీటి విలువ రూ.5.47 కోట్లుగా విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటు సారాని కూడా నిర్మూలించేందుకు ఈసంవత్సరం ఏప్రిల్ 15వ తేదీ నుండి పరివర్తన 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పరివర్తన కార్యక్రమంలో



నాటుసారాయికి సంబంధించి 226 కేసులు నమోదుచేశామని, 1,667 లీటర్ల నాటుసారిని స్వాధీనపర్చుకుని 74,420 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంచేశామని వివరించారు. 37 మంది జాగరి వ్యాపారులనుఅరెస్ట్‌చేసి వారి నుండి 5,778 కిలోల సారా బెల్లంను స్వాధీనర్చుకున్నట్లు పేర్కొన్నారు. పాల్తియ బాలాజీ, కాటూరి చెన్నారావు, మాచినేని అరవింద్ (జాగరి మర్చంట్)లపై పిడి యాక్ట ప్రకారం చర్య తీనుకున్నామన్నారు. ధర్మపోతు కృష్ణ, జూలూరి రాంబాబు అనే బెల్లం వ్యాపారులను జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో డిసిపి మేరి ప్రశాంతి, ఎస్ఇబి అడిషనల్ ఎస్పి మోకా సత్తిబాబు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నారాయణస్వామి, డిసిపి రూరల్ మేరీ ప్రశాంతి, నందిగామ డిసిపి నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపేట సిఐ పుల్లా చంద్రశేఖర్, నందిగామ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. జయ ప్రకాష్ పవర్ వెంచర్స్ వారికి రాష్ట్రంలో ఇసుక మైనింగ్, రవాణా బాధ్యతలు అప్పగించటం జరిగిందని, వారి ద్వారానే ఇసుక ఏర్పాటు జరుగుతుందని స్పష్టంచేశారు.

# అమరావతిని అభివృద్ధి చేసి ఎన్ని రాజధానులైనా పెట్టుకోండి

## కేంద్ర మంత్రి నారాయణస్వామి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్ని రాజధానులు పెట్టుకున్నా అభ్యంతరం లేదని కేంద్ర మంత్రి నారాయణస్వామి అన్నారు.రాజధానులు మూడు కాకపోతే,నాలుగు,అయిదున్నా అమరావతిని తీర్చిదిద్దాలన్నారు.విజయవాడ పశ్చిమ బైపాస్ పవులను కేంద్రమంత్రి నారాయణస్వామి పరిశీలించరు.జాతీయ రహదారల అధీకృత సంస్థ అధికారులను రోడ్డు నిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులతో కలిసి నారాయణస్వామి మీడియాతో మాట్లాఉతూ పశ్చిమ బైసాస్ విస్తరణ తరువాత అమరావతి ఒక జిల్లాగా అభివృద్ధి చెందుతుందన్నారు.జాతీయ రహదారి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఆశించిన స్థాయిలో లేదన్నారు.జాతీయ రహదారి విస్తరణకు ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు.రాజధానులు ఎన్ని ఉన్నా అభ్యంతరం లేదని, అమరావతి అభివృద్ధికి ఆటంకం కలుగకూడదన్నారు.అమరావతిని రాజధానిగా కేంద్రం గుర్తించినందునే మంగళగిరిలో ఎయిమ్స్ కేటాయించామన్నారు. జాతీయ రహదారులను మంజూరు చేసామని వివరించారు. వివాదస్పద నిర్ణయాలతో అభివృద్ధి ఆగకూడదన్నారు. ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాతో పాటు అమరావతి అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచనన్నారు. రాష్ట్రానికి ఒక రాజధాని పెడతారా, మూడు పెడతారా అన్నది అధికారంలో వున్న ప్రభుత్వ ఇష్టమన్నారు.

# సమరయోధుల త్యాగాల నుంచి యువత స్ఫూర్తి పొందాలి

## గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పిలుపు

**17న కేంద్ర మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడి**

**హైదరాబాద్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల నుంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్ విమోచన అమృత మహోత్సవ ఉత్సవాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 17వ తేదీన ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ విమోచన ఉద్యమం తాలూకా పలు ఘట్టాలు, నాడు ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుల ఫోటో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్ విభాగం ఏర్పాటు చేసింది.

బుధ వారం నుండి ఈ నెల 18 వరకు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌ను సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ బుధవారం ప్రారంభించి పలువురు స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను శాలు వాలను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ అందరికీ నమస్కా రములు.. రజాకార్లపై పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న హైదరాబాద్ లిబరేషన్ డే చేసుకొంటుండడం చాలా చాలా సంతోషంగా ఉంది అంటూ తెలుగు భాషలో మాట్లాడారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందాలని సూచించారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన హైదరాబాద్ రాష్ట్రానికి సెప్టెంబర్ 17 నిజమైన విమోచన దినం అని గవర్నర్ అన్నారు. పరకాల , బైరంపల్లి ఘటనలను గవర్నర్ తమిళి సై గుర్తు చేశారు. పరకాల ఊచకోతలో 30


హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో,ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రారంభించి ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళ సై

మందిని కాల్చి చంపారని అన్నారు. బైరంపల్లిలో రజాకార్లు 90 మందికి పైగా అమాయకులను బావిలోకి తోసి వేశారని గవర్నర్ వివరించారు. హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి కల్పించి రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ఉక్కు మనిషిగా గుర్తింపు పొందిన అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ ఫోలో కార్యక్రమాన్ని చేపట్టారని గవర్నర్ తమిళి సై అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17న హైదరాబాద్‌లో జరుగు తున్న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి)ని గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) డైరెక్టర్ జనరల్ ( సౌత్ ) ఎస్. వెంకటేశ్వర్ అప్పటి హైదరాబాద్ సంస్థా నంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో స్వాతంత్ర్య సమర యోధులు పోషించిన పాత్ర గుర్తుకు తెచ్చేలా ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్, దుర్గా భాయ్ దేశ్‌ముఖ్ , సంగం లక్ష్మీ బాయమ్మ, కాళోజి నారాయణ రావు, సురవరం ప్రతాపరెడ్డి, కొమరం భీం , వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ వంటి ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు సాగించిన పోరాటాన్ని వివరిస్తూ మొత్తం 60 ఫోటోలను ఈ ఎగ్జిబి షన్‌లో ప్రదర్శనకు ఉంచామన్నారు. అంతకు ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు రమణారెడ్డిని, నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులను గవర్నర్ తమిళి సై ఘనంగా సన్మానించారు.

సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి ఉమా నందూరి మాట్లాడుతూ ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. కాగా వేదిక వద్ద పబ్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను, అలాగే లలిత కళా అకాడమి ఆధ్వర్యంలో నాటి స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రిస్తూ ఓ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ విమోచన వారోత్సవాలను సెప్టెంబర్ 17వ తేదీ నుండి అధికారికంగా ఏడాది పాటు 2023 సెప్టెం బర్ 17 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యం లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖతో కలిసి కేంద్ర సాంస్కృతిక శాఖతో కలిసి సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూ నికేషన్ (సిబిసి), కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలు ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం.

# బంకుల్లో అవినీతిపై కొరడా

## మూడు జిల్లాల్లో పెట్రోల్ బంకులపై దాడులు, 29 కేసులు నమోదు

## విజయవాడ, విశాఖ నగరాల్లో మాల్స్‌పై దాడులు, 156 కేసులు నమోదు

**విజయవాడ,సెప్టెంబర్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్రోలు బంకుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు కార్యచరణ చేపట్టినట్లు ఏపీ పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు.పల్నాడు,తిరుపతి,బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని వివిధ పెట్రోల్ బంకుల్లో తూనికలు,కొలతల శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహింప చేసామన్నారు.29 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.అమరావతి పాదయాత్ర చంద్రబాబు అండ్‌కో ఆడిస్తున్న డ్రామా అన్నారు.ప్రభుత్వం మూడు రాజధానుల ఏర్పాటుకు కట్టుబడి ఉందన్నారు.బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బంకుల్లో అక్రమాలకు నియంత్రించిన దాడుల్లో 29 కేసులను నమోదు చేసామన్నారు.అక్రమాలకు పాల్పడిన వారి నుంచి రూ.70వేల నుంచి రూ.3లక్షల వరకు అపరాధ



రుసుము వసూలు చేసామన్నారు.బంకుల యాజమానులు మరల అక్రమాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు అప్పగించడం జరుగుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని బంకులపైన దాడులు నిర్వహిస్తామన్నారు. విజయవాడ,విశాఖ పట్టణాల్లో మాల్స్‌పై దాడులు నిర్వహించామన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై 156 కేసులు నమెదు చేసామన్నారు.తూనికలు,కొలతలు శాఖలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు 15మంది సబ్ ఇన్‌స్పెక్టర్లును డిప్యూటేషన్‌పై కోరినట్లు తెలిపారు.సీఎం యాప్ ద్వారా రాష్ట్రంలోని స్ధానిక మార్కెట్లు.రైతు బజారులు తదితర మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఇంకా రూ.300కోట్లు చెల్లించాల్సి వుందన్నారు.త్వరగతిన ఈ బకాయిలు చెల్లిస్తామన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి తెలంగాణా ఇవా ల్వలని రూ.600కోట్లు ఇచ్చేందుకు ఆ ప్రభుత్వం అంగీకరించిందన్నారు.ఏపీకి మూడు రాజధానులను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు.గతంలో హైదారాబాద్ విషయంలో జరిగిన పొరపాటును తమ ప్రభుత్వం జరుగనివ్వదన్నారు.అమరావతి మహాపాదయాత్రలో పాల్గొంటుందన్నారు. అమరావతి నుంచి అరసవెల్లికి పాదయాత్ర అంటూ చంద్రబాబు ధనవంతులతో నాటకాలు ఆడిస్తోందన్నారు. అమరావతి పేరిట అభివృద్దిని ఒకే చోట జరపాలని చంద్రబాబు చేసిన ప్రయత్నాలకు ప్రజలు తగినరీతిలో బుద్ది చెబుతున్నారన్నారు.

# పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు అటవీ సంపద పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న వ్యవసాయదారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో అటవీ సంపద అన్యాక్రాంతం కాకుండా చేపట్టే సంరక్షణ చర్యలపై బుధవారం అరణ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను రక్షించడానికి జిల్లా, మండల, గ్రామ పంచాయితీ స్థాయిలో సమగ్రంగా చర్చించి ఏకాభిప్రాయానికి రావడం అటవీ సరిహద్దులను నిర్దిష్టంగా గుర్తించి భవిష్యత్తులో అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం, పోడు సాగులో ఉన్న భూములపై దాఖలైన క్లెయిమ్‌లను బేరీజు వేసుకోవడం, పోడు


బుధవారం అరణ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

సమస్య జిల్లా స్థాయిలో పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, వనరులను ఉపయోగించుకోవడం తదితర అంశాల గురించి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

నిరుపేదలైన వారికి న్యాయం జరగడంతో పాటు అటవీ సంరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సుదీర్ఘమైన పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించి చూపుతామని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించి గిరిజనుల్లో ధైర్యం నింపారనీ, ఇచ్చిన మాటకు కట్టుబడి జిల్లా స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 11న ప్రభుత్వం జీవో నం.140ని జారీ చేసిందని ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోణప్ప, విఠల్ రెడ్డి, రేఖానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా వికేంద్రీకరణకు సిఎం జగన్ కట్టుబడి ఉన్నారు

## వచ్చే ఎన్నికలకు మూడు రాజధానులను కీలకాంశంగా తీసుకుని వెళ్తాం

## చంద్రబాబు తప్పిదాల వల్లనే పోలవరం డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిన్నది

## జలవనరుల శాఖా మంత్రి అంబటి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా వికేంద్రీకరణకు సీఎం వైఎస్ జగన్,ప్రభుత్వం కట్టుబడి ఉన్నాయని ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు.మూడు రాజధానుల అంశం కీలకంగా తీసుకునే ప్రజల మధ్యకు వెళ్తామన్నారు. వచ్చే ఎన్నికలకు ఇదే కీలకంశంగా ఉంటుందన్నారు.అమరావతి రాజధాని అనేది ఓ పెద్దస్కాం అని ధ్వజమెత్తారు.పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి చంద్రబాబు అవివేకమే కారణమన్నారు.బుధవారం ఆయన వైకాంగ్రెస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం విషయంలో గత ప్రభుత్వం హయంలో జలవనరుల శాఖ మంత్రి తలతిక్క విధానాలు,నాటి ముఖ్యమంత్రి తప్పిదాల కారణంగా రూ.వేల కోట్ల నష్టం జరిగిందన్నారు.గత ప్రభుత్వం ముందుచూపులేని విధానం కారణంగానే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందన్నారు.రూ.రెండువేల కోట్ల నష్టం వచ్చిందన్నారు.ఈ పరిస్దితులను అధిగమిస్తూ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముందు అడుగులు వేస్తున్నామన్నారు.డయాఫ్రమ్‌వాల్ సమస్యను పరిష్కరించాల్సి వుందన్నారు.అందువలనే ప్రాజెక్టు కచ్చితంగా ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని పరిస్దితన్నారు.అయితే తమ ప్రభుత్వమే ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తోందన్నారు.పోలవరంపై చర్చిద్దామంటే అసెంబ్లీకి రానని చం ద్రబాబు అసెంబ్లీకి రానంటున్నాడన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే అసెంబ్లీలో చర్చ జరగాల్సి వుందన్నారు.ఇప్పటికైనా చంద్రబాబు అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలన్నారు.2018కి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు ప్రగల్భాలు పలికి చేతులేసారన్నారు,మాట మీద నిలబడే నైజం చంద్రబాబుకు లేదన్నారు.నేను ముఖ్యమంత్రి అయితు తప్ప శాసనసభకయు రానని చంద్రబాబు మంగమ్మ శపథం చేసారన్నారు, .నేను,రాను,రాను అంటూనా శాసన సభ ప్రాంగణంలోకి వచ్చి ముర్మకి ఓటు వేయడానికి వచ్చాడన్నారు.నువ్వు సభకు రావు కానీ,నీ ఎమ్మెల్యేలు వస్తారా ?అంటూ ఏద్దేవా చేసారు.



# తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

## డిజిపి మహేందర్‌రెడ్డితో సిఎస్ సోమేశ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు,ఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిందని,ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని తెలిపారు. బుధవారం తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు,ఇతర అధికారులతో డీజీపీ మహేందర్‌రెడ్డితో కలిసి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే వజ్రోత్సవాలలో భాగంగా 16వ తేదీన జరిగే ర్యాలీ, సభకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలెక్టర్లు విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరక అన్ని ప్రభుత్వ,ప్రైవేటు భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.

17న హైదరాబాద్‌లో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ జెండాను ఎగురవేస్తారని తెలిపారు. జిల్లా,మండల,గ్రామ పంచాయతీ ప్రధాన కార్యలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ,బంజారా భవన్‌ల ప్రారంభోత్సవం అనంతరం జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున గిరిజనులను తరలించేందుకు ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.18న అన్ని జిల్లాకేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అదే రోజు స్వాతంత్ర్య సమరయోధులు, కళాకారులకు సన్మానాలు నిర్వహించాలన్నారు.

# బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

## దళిత సంఘాల డిమాండ్


క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్న దళిత సంఘాల సభ్యులు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** నూతన పార్లమెంట్ భవనానికి డా.బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళిన దళిత సంఘాల వారి వినతిపత్రం స్వీకరించకుండా పాదయాత్ర చేస్తూ ముందుకు వెళ్ళిపోయిన బండి సంజయ్ దళిత సంఘాలకు క్షమాపణ చెప్పాలని దళిత నేతలు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో బుధవారం ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించగా నడుచుకుంటూ ముందుకు వెళ్ళడంతో దళిత సంఘాల నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. దళిత సంఘాల నేతలు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో పాటు, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దూకి పాదయాత్ర వరకు పరుగులు తీసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన బండి సంజయ్ నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టేలా తనవంతు కృషి చేస్తానని, కేంద్రానికి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలోలేఖ రాస్తానని ప్రకటించి జై భీం అని నినదించారు. కూకట్‌పల్లికి చెందిన దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని బండిసంజయ్‌కి వినతిపత్రం స్వీకరిం చకుండా ముందుకువెళ్ళిపోవటం దళిత సమాజాన్ని అవమానపరచటమేనని, క్షమాపణడిమాండ్ చేశారు.

## నిమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.రామ్మూర్తికి అదనపు బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.రామ్మూర్తికి అదనపు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నిమ్స్ డీన్‌గా ఉన్న ఆయన నెలరోజులపాటు డైరెక్టర్ బాధ్యతలు కూడా నిర్వర్తించనున్నారు. మెడికల్ గ్రౌండ్స్‌పై డైరెక్టర్ డాక్టర్ కె.మనోహర్ నెలరోజులు సెలవు తీసుకున్నారు. ఆయన సెప్టెంబర్2నుంచి అక్టోబర్ 2వరకు అందుబాటులో ఉండరు. ఈ సమయంలో నిమ్స్ డైరెక్టర్ బాధ్యతలను డీన్ రామ్మూర్తి నిర్వర్తించనున్నారు.

# కళాకారులను గౌరవించడం భారతీయ సంప్రదాయం

## మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

## ఘనంగా వంశీ ఇంటర్నేషనల్ స్వర్ణోత్సవాలు

## ప్రజానటి జమునకు వంశీ స్వర్ణోత్సవ జీవన సాఫల్య పురస్కారం


బుధవారం హైదరాబాద్‌లో స్వర్ణకంకణం-జీవనసాఫల్య పురస్కారంతో జమునను సత్కరిస్తున్న వెంకయ్యనాయుడు, సుబ్బరామిరెడ్డి, రమణాచారి, వంశీరామరాజు, బుద్ధప్రసాద్, లక్ష్మీప్రసాద్ తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కళలను, కళాకారులను గౌరవిం చుకోవడం భారతీయ సంప్రదాయమని, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. గత అయిదు దశాబ్దాలుగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కళాకారులను ప్రోత్సహించి పట్టంకడుతున్న సంస్థ వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ 50 సంవత్సరాలు పూర్తిచేసుకొని స్వర్ణోత్సవ వేడుకలు బుధవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అంగరంగ వైభవంగా జరుపుకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథులు కేంద్ర మాజీమంత్రి డా. టి.సుబ్బరామిరెడ్డి, వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ, శిరోమణి డా. వంశీరామరాజు, ప్రజానటి, మాజీ ఎంపి కళాభారతి డా. జమునా రమణారావు, లయన్ కె.లక్ష్మీప్రసాద్, టి.కిషన్‌రావు తదితరులతో కలిసి "ఘంటసాల-వంశీ స్వర్ణపతకం స్థాపన, వంశీ స్వర్ణోత్సవ ప్రచురణల ఆవిష్కరణ"లతోపాటు 87వ జన్మదినం, 70 వసంతాల సినీ నటజీవిత మహోత్సవం జరుపుకొంటున్న డా. జమునా రమణారావును ఘనంగా సత్కరించి స్వర్ణకంకణ ధారణతో 'వంశీ స్వర్ణోత్సవ జీవన సాఫల్య పురస్కారం', వివిధరంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించి వంశీ స్వర్ణోత్సవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ 87 వసంతాలు నిండిన జమున స్వచ్ఛమైన తెలుగుభాషా ఉచ్చరణ, స్పష్టమైన అభిప్రాయ వ్యక్తీకరణ హర్షదాయకమని, తెలుగు చలనచిత్ర రంగంలోని నటీమణుల్లో జమునది ఎన్నటికీ ప్రత్యేకస్థానముందన్నారు. సినిమా సమాజంపై ఎంతో ప్రభావం చూపిస్తుందని, సినిమా మనోవికాసానికి దోహదపడాలని, ఆ రంగంలో ఉన్నవాళ్లు ఆయా నాణ్యతలతో కూడిన విలువలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా సాధికారిత మార్పుకు ఇది చిహ్నమైనా రావాల్సినంత మార్పు రావడంలేదని, మహిళలకు అన్నిరంగాల్లో సమాన సముచితమైన స్థానం కల్పించాలని, అది ప్రతీఒక్కరి ఇంటినుండే రావాలని, అమ్మాయిలను తప్పక చదివించాలని, మహిళను గౌరవించాలని, ఇవన్నీ మాతృభాష ప్రాధాన్యతను కాపాడుకున్ననాడే సాధ్యమని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో దేశాన్ని రక్షించేది సైనికశక్తి అయినా దేశాన్ని, ధర్మాన్ని రక్షించేది సాంస్కృతికశక్తిని ఇంతగొప్ప సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శ్లాఘనీయ మన్నారు. టి.సుబ్బరామిరెడ్డి సభారంభోపన్యాసంలో జీవితంలో అందం, అధికారం ఐశ్వర్యం శాశ్వతం కాదని, సంస్కృతి, మానవత్వ సంపదలు, మహోన్నతమైన ప్రేమ వాత్సల్యాదులు, ఈశ్వరాధన శాశ్వతమన్నారు. కాస్మొపాలిటన్ కల్చర్ సంస్థను స్థాపించి నాటినుండి గత 50 సంవత్సరాలుగా సాంస్కృతికరంగానికి తనవంతు సేవలందిస్తూ జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు. కళలో ఈశ్వరశక్తిని చూసేవారి జన్మధన్యమవుతుందని స్పష్టంచేస్తూ శంభో శంకరా ఓం నమఃశివాయ అంటూ రవీంద్రభారతి పిట్లిల్లేటట్లు శివనామం ఘోషించారు.

వంశీ బర్కిలీ అవార్డుల ద్వారా ఎంతోమంది కళాకారులకు ఊపిరిపోసింది వంశీ సంస్థ అని, ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన పేరుమీద పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వంశీ సంస్థ రెండున్నర లక్షలతో స్వర్ణపతకం స్థాపించబోతున్నట్లు తెలిపారు. ఈ వంశీ స్వర్ణోత్సవ వేడుకలను అక్కినేని, డా. సినారె, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, దాసరి నారాయణరావు, రామానాయుడు, అల్లురామలింగయ్యలకు అంకితమిస్తున్నట్లు వంశీ రామరాజు స్వాగతోపన్యాసంలో వివరించారు.

జమున తన స్పందనలో వంశీ సంస్థతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ తనను ఇంత గొప్పగా సన్మానించినందుకు తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ అందరికీ, వంశీరామరాజుకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. తెన్నేటి సుధాదేవి, సుంకరపల్లి శైలజలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# జాతీయ క్రీడల్లో టాప్-5 లక్ష్యం

## రేపటి నుంచి శిక్షణ శిబిరాలు ప్రారంభం

## క్రీడాకారులకు కిట్స్,టిఏ-డిఏ : శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

## రూ.60లక్షల కేటాయింపుకు ప్రతిపాదనలు : టిఓఏ సెక్రటరీ జగదీశ్వర్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఈనెల 29వ తేదీన గుజరాత్ ప్రారంభం కానున్న 36వ జాతీయ క్రీడలల్లో టాప్-5లో చోటే లక్ష్యంగా తెలంగాణ క్రీడాకారులు సన్నద్ధమవుతున్నారని శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎల్బీస్టేడియంలోని చైర్మన్ ఛాంబర్‌లో శాట్స్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కలిసి సంయుక్తంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈక్రీడల్లో రాష్ట్రం నుంచి దాదాపు 230మంది క్రీడాకారులు పాల్గొంటారని వెల్లడించారు. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు ప్రయాణఖర్చులు, వ్యక్తిగత కిట్లు, సన్నాహక శిబిరాల ఏర్పాట్ల కోసం ఇప్పటికే రూ.29లక్షలు కేటాయించిందన్నారు. పతకాలు సాధించిన ప్లేయర్లకు ఇచ్చే నగదు ప్రోత్సాహకాల గురించి 2-3రోజుల్లో క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధికారికంగా ప్రకటన చేయనున్నారని పేర్కొన్నారు. శాట్స్ సహకారంతో ఒలింపిక్ అసోసియేషన్ తరపున క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిఓఏ అధ్యక్షులు వేణుగోపాలచారి తెలిపారు. ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ జాతీయ క్రీడల కోసం రూ.60లక్షలు కేటాయించాలని



ఎల్బీస్టేడియంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టిఓఏ అధ్యక్షులు వేణుగోపాలచారి, జగదీశ్‌యాదవ్ తదితరులు

ప్రభుత్వాన్ని కోరగా ఇప్పటికే రూ.29లక్షలు శాట్స్‌కు కేటాయించారని ,త్వరలో మరిన్ని నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఈసారి షూటింగ్,టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ అథ్లెటిక్స్ ,బాక్సింగ్ ,జిమ్నాస్టిక్స్‌లో పతకాలు వచ్చే అవకా శాలు మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. ఛీఫ్ డిమిషన్‌గా రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్‌ను నియమించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఒలింపిక్ సంఘం కోశాధికారి మహేష్, రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షులు కే.ఎస్ ప్రసాద్, ఏకాగ్రా చెస్ అకాడమీ చైర్మన్ సందీప్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌లో అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ టోర్నీ:** వచ్చే జనవరిలో హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ సూపర్ గ్రాండ్ మాస్టర్ల చెస్ టోర్నీ జరపనున్నామని నిర్వాహకురాలు పనాచా తెలిపారు. ఇందులో ప్రపంచంలోని 50మంది అగ్రశ్రేణి గ్రాండ్ మాస్టర్లు పాల్గొననున్నారని ,హైదరాబాద్‌లో ఇంతటి భారీ చెస్ టోర్నమెంట్ చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు.

# 10 రేడియల్ క్రస్ట్‌గేట్ల నుండి పరవళ్లు తొక్కుతున్న గంగమ్మ

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:** శ్రీశైలం జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి గంగమ్మ ఎగిసిపడుతూ పరవళ్ల త్రొక్కుతుంది.జల ఉధృతితో కృష్ణమ్మ తోనికిసులాడుతుంది. కృష్ణమ్మ పరుగులను సందర్శకులు తిలకిస్తూ మురిసిపోతున్నారు.జలసవ వ్వడితో నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది.ఈ నేపద్యాంలోన శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి ఇంజనీర్లు స్పిల్‌వే గుండా 2,79,830 క్యూసెక్కుల నీరు సాగర్‌కు తరలుతుంది.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 2,16,614 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,890 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 50,484 క్యూసెక్కుల నీరు,మొత్తం 2,96,988 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్ బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3637 టియంసిలుగా నమోదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో కోహ్లి ర్యాంక్ పైపైకి!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదల చేసిన టి20 ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లి పైపైకి ఎగబాకాడు. 10290 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు ఆసియాకప్ 2022లో సెంచరీచేసిన కోహ్లి ఆటోర్నీలో ఐదు మ్యాచ్‌లు ఆడి 276 పరుగులుచేసాడు. ఇందులో రెండు అర్ధశతకాలుకూడా ఉన్నాయి. దాంతో టి20 ర్యాంకింగ్స్‌లో ఏకంగా 14 స్థానాలు పైకి ఎగబాకిన విరాట్‌కోహ్లి 15వ స్థానంలో నిలిచాడు. టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 810 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. భారత్‌నుంచి సూర్యకుమార్‌యాదవ్‌కి మాత్రమేటాప్10లో చోటు దక్కింది. ఆతడు 755 పాయింట్లతో నాలుగోస్థానంలో నిలిచాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 606 పాయింట్లతో 14వ స్థానంలో ఉండగా విరాట్‌కోహ్లి ఖాతా లో 599 పాయింట్లు వచ్చాయి. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ 682 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. గతవారంవరకూ ఆరోస్థానంలో ఉన్న భువీ ఒకస్థానం దిగజారాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ 692 పాయింట్లతో ఏడునుంచి ఆరోస్థానానికి వచ్చాడు. ఇక ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్థిక్ పాండ్య ఒక్కటే టాప్‌పదిలో భారత్‌తరపున చోటు దక్కించుకున్నాడు.

# బిసిసిఐ అధ్యక్షకార్యదర్శుల పదవీకాలం పెంపు

## బిసిసిఐ రాజ్యాంగ సవరణలకు సుప్రీం ఆమోదం




**న్యూఢిల్లీ:** బిసిసిఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీ జైషాల పదవీకాలం పొడిగించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈమేరకు కూలింగ్ ఆఫ్ పీరియడ్‌ను తొలగిస్తూ బిసిసిఐచేసిన రాజ్యాంగసవరణలకు సర్వోన్నత న్యాయస్థానం ఆమోదముద్రవేసింది. రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్ల పాలక మండలిలో పనిచేసినప్పటికీ బిసిసిఐలో వరుసగా రెండుసార్లు పదవుల్లో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. బిసిసిఐ రాజ్యాంగం ప్రకారం ఏ ఆఫీస్ బేరర్ అయినా రెండు వరుసపర్యాయాల తర్వాత తప్పనిసరి విరామం తీసుకో వాలి. రాష్ట్రసంఘం అయినా బిసిసిఐలో అయినా లేదా రెండింటిలో కలిపి అయి నా వరుసగా రెండుసార్లు మూడేళ్లచొప్పున పదవుల్లో ఉన్నవాళ్లు అదేక్రమంలో మూడోసారి పదవుల్లో ఉండేందుకు వీలులేదు. మూడేళ్లు విరామం తీసుకుని మళ్లీపోటీచేయవచ్చు. రాష్ట్రంలో ఒక పర్యాయం ఆ వెంటనే బిసిసిఐలో ఓ పర్యాయం ఆఫీస్ బేరర్‌గా ఉంటే వరుసగా రెండుపర్యాయాలు పదవిలో ఉన్నట్లే లెక్క. ఈ నిబంధనలను అమలుచేస్తే అధ్యక్షుడు గంగూలీ కార్యదర్శి జైషా పదవుల్లో కొనసాగలేరు. ఈ క్రమంలోనే ఈ కూలింగ్ పీరియడ్‌ను తొలగిస్తూ 2019 డిసెంబరులోజరిగిన బిసిసిఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదనలుచేసారు.
దీంతో 70 ఏళ్ల వయోపరిమితినికూడా బిసిసిఐ వ్యతిరేకించింది. ఈ మేరకు కొత్తప్రతిపాదనలకు సుప్రీంకోర్టుఅనుమతికోరుతూ 2020 ఏప్రిల్‌లో బిసిసిఐ పిటిషన్‌దాఖలుచేసింది. కరోనాకారణంగా రెండేళ్లపాటు ఆలశ్యం అయిన ఈ పిటిషన్‌పై సుప్రీం విచారణ చేపట్టి బుధవారం తీర్పుచెప్పింది. ప్రస్తుతం బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్న సౌరభ్ గంగూలీ, 2019 అక్టోబరులో ఈ బాధ్యతలుచేపట్టారు.
ఇద్దరికీ వచ్చే అక్టోబరు నాటికి పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడం గమనార్హం. ఈ పదవిచేపట్టేందుకుముందు గంగూలీ బెంగాల్‌క్రికెట్‌అసోసియేషన్‌లోపనిచేసారు. అటు సెక్రటరీజైషా కూడా గుజరాత్‌క్రికెట్ అసోసియేషన్‌లో పనిచేసారు. బిసిసిఐ రాజ్యాంగంలోప్రస్తుతం అమలులో ఉన్న లోథా కమిటీ సిఫారసులమేరకు రాష్ట్ర అసోసియేషన్, బిసిసిఐలో పదవుల్లో ఉన్నవారు వెంటనే పోటీచేయడానికి వీలులేదన్న నిబంధన ఉంది. సవరించేందుకు బిసిసిఐ సుప్రీంను ఆశ్రయించింది. విచారణచేపట్టిన న్యాయస్థానం బుధవారం కీలక తీర్పుచెప్పింది. ఆఫీస్‌బేరర్లు వరుసగా 12 ఏళ్లపాటు రాష్ట్ర అసోసియేషన్‌లో ఆరేళ్లు, బిసిసిఐలో ఆరేళ్లు పదవుల్లో కొనసాగవచ్చని ఉత్తర్వులు జారీచేసింది.



## పెళ్లిపీటలెక్కుతున్న క్రికెటర్ వేదా

**ముంబై:** భారత మహిళా క్రికెటర్ వేదా కృష్ణమూర్తి త్వరలో పెళ్లిపీటలు ఎక్కుతోంది. కర్ణాటక రంజీ ప్లేయర్ అర్జున్ హోయసలను ఆమె వివాహమాడుతోంది. సోషల్‌మీడియాలో ఆ జంట స్వయంగా పంచుకుంది. ఇద్దరు కలిసి ఉన్న ఫోటోలను కూడా షేర్‌చేసారు. కర్ణాటకలోని ప్రకృతి అందాలమధ్య వేదా అర్జున్ దిగిన ఫోటోలు అభిమానులను ఆకర్షిస్తున్నాయి. 18వ తేదీ బెంగళూరులో వీరి వివాహనిశ్చితార్థం జరుగుతుంది. ఈ వేడుకకు ముందు అర్జున్, వేద తీసుకున్న ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. వేదకృష్ణమూర్తి ముందు మోకరిల్లి ఆమెకు అర్జున్‌ప్రపోజ్‌చేస్తున్న ఫోటోను ఫ్యాన్స్ ఎక్కువ లైక్‌చేస్తున్నారు. ఆఫోటోకు ఆమె ఎస్‌చెప్పింది అని అర్జున్ క్యాప్షన్‌పెట్టాడు. ఎడమచేతి బ్యాటర్ అయిన అర్జున్ రంజీలో కర్ణాటక తరపున ఆడాడు. రంజీలో చివరిసారిగా 2016లో మహారాష్ట్ర, కర్ణాటకమధ్య మొహాలిలోని పంజాబ్‌క్రికెట్ అసోసియేషన్, బింద్రా స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో ఆడాడు. చివరిసారిగా శివమొగ్గ లయన్స్ తరపున కర్ణాటక ప్రీమియర్‌లీగ్‌లోకనిపించాడు. వేదా కృష్ణమూర్తి ప్రస్తుతం మహిళా జట్టులోలేదు. ఇప్పటివరకూ మొత్తం 48 వన్డేలు, 76 టి20లు ఆడింది. ఇంగ్లండ్‌మహిళల ప్రపంచకప్, 2020 మహిళల టి20 కప్‌లో ఫైనల్‌కు చేరిన భారత్ టీమ్‌లో ఆమెసభ్యురాలు.

## మాజీ కెప్టెన్ ధోనీపై క్రికెటర్ పాండే ఆరోపణలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్, సిఎస్కేకెప్టెన్ ఎంఎస్‌ధోనీవల్లనే తన కెరీర్ నాశనం అయిందని ధోనీ తనకు ఛాన్స్‌లు ఇచ్చి ఉంటే ఇపుడు తన కెరీర్ మరోలా ఉండేదని క్రికెటర్ ఈశ్వర్‌పాండే ఆరోపణలుచేసాడు. టీమిండియా ఆటగాడు ఈశ్వర్‌పాండే అంతర్జాతీయ క్రికెట్‌కు ఫాస్ట్‌బౌలర్‌గా గుడ్‌బై చెప్పాడు. ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడు. 2013లతో భారత జట్టులోకి వచ్చిన ఈమధ్యప్రదేశ్‌క్రికెటర్ పాండే అన్ని పార్మాట్లనుంచి రిటైర్ అయ్యాడు. భారతజట్టులోకి ఎంపికయినా ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడలేకపోవడానికి ధోనీయే కారణమన్నాడు. ధోనీ నాకు అవకాశాలు ఇచ్చి ఉంటే తన కెరీర్ మరోలా ఉండేదని, అప్పుడు నా వయసు 24 ఏళ్లని, ఫిట్‌నెస్ గొప్పగా ఉందని, అప్పుడు ధోనీబాయ్‌నాకు టీమ్ ఇండియాలో ఛాన్స్ ఇస్తే నేను నాదేశంకోసం రాణించేవాడినని కానీ సరైన అవకాశాలు రాలేదన్నాడు. ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడని పాండే దేశవాళీ మ్యాచ్‌ల్లోమాత్రం పర్లేదనిపించాడు. ఐపిఎల్‌లో 25 మ్యాచుల్లో 18వికెట్లు తీసి, 75ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో 263 వికెట్లు తీసాడు. 2013లో న్యూజిలాండ్‌పర్యటనలో ఈశ్వర్‌పాండే టెస్టుజట్టులోచోటు సాధించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడని, కానీ తుదిజట్టులో తనకు ఛాన్స్ ఇవ్వలేదన్నాడు. తర్వాత మళ్లీజట్టులోకి రానేలేదు. ఐపిఎల్‌లో2014లో సిఎస్కే, 2016లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ జట్లతరపున ఆడాడు. అక్కడకూడా రాణించలేకపోవడంతో అవకాశాలు రాలేదు.

## అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు రాబిన్ ఉతప్ప గుడ్‌బై

**ముంబై:** భారత వెటరన్‌క్రికెటర్ రాబిన్ ఉతప్ప బుధవారం తాను క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్‌ప్రకటిస్తున్నట్లుప్రకటించాడు. 2006లో భారత జట్టులోకి ప్రవేశించిన రాబిన్ 2015లో చివరిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కానీ ఐపిఎల్ లోమ ఆత్రం ఈ ఏడాదివరకూ రాబిన్ ఊతప్ప కొనసాగాడు. సుదీర్ఘ క్రికెట్‌కెరీర్‌లో రాబిన్ ఊతప్ప 46 వన్డేలు, 13 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే ఐపిఎల్‌లో 205 మ్యాచ్‌లు ఆడాడు. ఓపెనర్‌గా కెరీర్‌ని ప్రారంభించిన రాబిన్ ఊతప్ప ఆ తర్వాత ఫస్ట్‌డౌన్ మిడిలార్డర్‌కి మారాడు. జట్టు అవసరాలమేరకు ఏస్థానంలో బ్యాటింగ్‌చేయగల ప్లేయర్‌గా గుర్తింపుపొందాడు. కానీ గాయాలు పేలవ ఫామ్ ఆతని కెరీర్‌ని దెబ్బతీసింది.



## మిడిలార్డర్ వైఫల్యంపై బిసిసిఐ సీరియస్

### కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పైనా గుస్సా

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో దారుణంగా విఫలం అయిన టీమిండియా ఆటతీరును బిసిసిఐ సమగ్ర సమీక్షచేసింది. బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీజైషాలు కప్ వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తేలింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగే భారత జట్టును దెబ్బతీసిందని తమ సమీక్షలో గుర్తించారని కోచ్ రాహుల్‌ద్రవిడ్‌ను కూడా మందలించినట్లు సమాచారం. టి20 ప్రపంచకప్‌సమీపిస్తున్న నేపథ్యంలో ఈసమస్యను తక్షణమే పరిష్కరించాలని బోర్డు పెద్దలు టీమ్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ప్రపంచకప్‌ముందు ఈపరాజయం టీమిండియా లోపాలను ఎత్తిచూపించింది. ఓటమిని సీరియస్‌గా తీసుకున్న బిసిసిఐ పెద్దలు సెలక్టర్లు, టీమ్‌మేనేజ్‌మెంట్‌తోకలిసి సమీక్ష చేసారు. ఆసియాకప్ వైఫల్యంపై సమీక్షించిన బోర్డు సమస్యలకంటే పరిష్కారాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. టి20 ప్రపంచకప్‌లో మరింత మెరుగ్గారాణించడానికి కావాల్సిన విషయాలేచర్చించింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగ్‌పై దృష్టిపెట్టింది. ఏడునుంచి 15 ఓవర్లమధ్య స్పిన్నర్లను ఎదుర్కొనడంలో బ్యాటర్లు ఇబ్బందులుపడుతున్నట్లు గుర్తించింది. ఈసమస్య తక్షణమే పరిష్కారం కావాలని బిసిసిఐ ఆదేశించింది. ఆసియాకప్ 2022 టోర్నీలో భారత్ మిడిల్ ఓవర్లలో నెమ్మదిగా ఆడింది. పాకిస్థాన్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఏడునుంఇచ 15 మిడిల్‌ఓవర్లలో 59 పరుగులుచేసి మూడు వికెట్లునష్టపోయింది. హాంకాంగ్‌పై 62 పరుగులుచేసిన రోహిత్‌సేన సూపర్‌ఫోర్‌లో పాక్‌తో వికెట్‌నష్టానికి 62 పరుగులేచేసింది. శ్రీలంకతో 78 పరుగులుచేసింది. మిడిల్‌ఓవర్లలో ఇదే మంచి బ్యాటింగ్ అని చెప్పాలి. అయితే కోహ్లీక్రీజులో ఉండటంవల్లనే ఈపరుగులువచ్చాయి. అయితే మిడిలార్డర్‌లో పంత్, హార్థిక్ వైఫల్యాలు జట్టును ముంచేసాయి.

# వాణిజ్యం

## హర్ష ఇంజినీర్స్ ఐపిఒ

**ముంబై, సెప్టెంబరు 14:** తాజాగా మార్కెట్లోకి ఐపిఒగా వస్తున్న కంపెనీ హర్ష ఇంజినీర్స్ ఇంటర్నే షనల్. ఐపిఒ బుధవారం పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. సెప్టెంబరు 17 వరకు ఈ ఇష్యూలో ఇన్వెస్టర్లు షేర్ల కోసం అప్లై చేయవచ్చు. హర్ష ఇంజినీర్స్ ఇంటర్నేషనల్ ఐపిఒ ధర ఒక్క షేరుకు రూ.341-330గా నిర్ణయించబడింది. కంపెనీ ఐపిఒలో రూ.455 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయనుంది. ఐపిఒలో ఇప్పటికే ఉన్న వాటాదారుల ద్వారా రూ.300 కోట్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం హర్ష ఇంజినీర్స్ షేర్లు బుధవారం గ్రే మార్కెట్లో రూ.210 ప్రీమియంతో అందుబాటులోకి వచ్చింది. కంపెనీ షేర్లను సెప్టెంబరు 26, 2022 బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయవచ్చు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా రాజేంద్ర షా




రూ.66.75 కోట్లు, హరీష్ రంగ్‌వాలా రూ.75 కోట్లు, పిలక్ షా 16.50 కోట్ల రూపాయల చారుశీల రంగ్‌వాలా రూ.75 కోట్లు, నిర్మలా షా 66.75 కోట్ల రూపాయల షేర్లను విక్రయించనున్నారు. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయన్ని అప్పుల చెల్లింపులు, కొత్త యంత్రాల కొనుగోలు, మౌలిక సదుపాయాల మరమ్మతులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఇప్పటికే ఉన్న ఉత్పత్తి సౌకర్యాల పునరుద్ధరణ వంటి అవసరాల కోసం వినియోగించనుంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 130 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 152 |
| విత్ స్కిన్ | (with skin) | 220 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 251 |

# 11 నెలల కనిష్టానికి టోకు ధరల సూచి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. ఆగస్టులో పదకొండు నెలల కనిష్టస్థాయి 12.41 శాతానికి దిగొచ్చింది. ఆహార పదార్థాలు, తయారీ ఉత్ప త్తుల ధర లు దిగిరావడంతో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు పేర్కొన్నాయి. అయిన ప్పటికీ వరుసగా 17వ నెల కూడా రెండంకె లపైనే ఉండడం విశేషం. అంతకు ముందు జులైలో డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం 13.93 శాతంగా, గతేడాది ఆగస్టులో 11.64 శాతంగా నమోదైంది. ఈ యేడాది మేలో టోకు ద్రవ్యోల్బణం రికార్డుస్థాయిలో 15.88 శాతానికి చేరుకున్న తర్వాత క్రమంగా తగ్గ ముఖం పడుతోం ది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మినరల్ ఆయిల్స్, ఫుడ్ ఆర్టికల్స్, ముడి పెట్రోలియం, సహజవాయువు, బేసిక్ మెటల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రోడక్ట్స్, విద్యుత్, ఆహారపదార్థాల ధరలు గత నెలలో పెరిగాయి. ఆహార పదార్థాలకు సంబంధించి టోకు ధరల ద్రవ్యోల్బణం 12.37 శాతానికి పెరిగింది. ఆగస్టులో కూరగాయల ధరలు 22.29 శాతం పెరిగాయని గణాంకాలు పేర్కొన్నాయి. తయారీ వస్తువుల విభాగం 7.51శాతంగా ఉంది. ఇక సమీక్షించిన నెలలో ఇంధన, విద్యు త్ ద్రవ్యోల్బణం జులై 43.75 శాతం నుంచి 43.75శాతం నుంచి 33.67శాతానికి తగ్గింది. కాగా ఇటీవల విడుదలైన ప్రభుత్వ గణాం కాల్లో ఆగస్టు నెల రిటైల్ ద్రవ్యోల్బణం వరుసగా ఎనిమిదో నెలా ఆర్‌బిఐ లక్ష్యం కంటే ఎక్కువగా 7శాతానికి పెరిగిన సంగతి విదితమే.

## ఐఫోన్ యూజర్లకు అలర్ట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** ఐఫోన్ వాడే వాళ్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అప్పు చేసైనా ఐఫోన్ కొనాలనుకునే వారు కూడా పెరుగుతున్నారు. అయితే తాజాగా ఐఫోన్ యూజర్లకు భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కొన్ని ఆపిల్ ప్రొడక్ట్స్‌లో బలహీనతల కారణంగా సైబర్ దాడులకు దారి తీస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్-ఇన్) ఆపిల్ యూజర్లకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రతి ఆపిల్ వినియోగదారుడు తమ తమ ప్రొడక్ట్స్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని కోరింది. ఆపిల్ ప్రొడక్ట్స్‌లో అనేక బలహీనతలు కనిపించాయి. వాటి కారణంగా సైబర్ దాడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. వాటి కారణంగా దాడి చేసిన వ్యక్తి మీ డాటాను దొంగలించడమే కాకుండా మీ వస్తువుపై పూర్తి అధికారం సాధించగలుగుతాడు. ఆర్బిటరీ కోడ్‌ను క్రియేట్ చేయగలుగుతాడు. వాటితో పాటుగా టార్గెట్ చేసిన వస్తువు సెక్యూరిటీ నిబంధనలను బైపాస్ చేయగలుగు తాడు' అని ఏజెన్సీ తన అడ్వైసరీలో పేర్కొంది. అంతే కాకుండా ఐఫోన్ 8 మోడల్‌తో వచ్చిన ఐఒఎస్ 16 కన్నా ముందు ఐఒఎస్ వెర్షన్ ఫోన్‌లలో ఈ బలహీనతలు ఉన్నాయని, ఈ పరికరాల జాబితలో ఐఒఎస్, ఐపాడ్‌ఓఎస్ వెర్షన్ 15.7 కన్నా తక్కువ డివైస్‌లు ఉన్నాయని ఏజెన్సీ తెలిపింది.

## దిగివస్తున్న వంటనూనె ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశంలో పండగల సీజన్ మొదలైంది. దీపావళికి వంటనూనెల విషయంలో సామాన్యులకు ఊరట కలిగే అవకాశం ఉంది. దేశంలో ఎడిబుల్ ఆయిల్ ధరలు భారీగా తగ్గనున్నాయి. భారత్‌లో ఆగస్టు నెల నాటికి పామాయిల్ దిగుమతి 87 శాతం పెరిగింది. సెప్టెంబర్ నెలలో 10 లక్షల టన్నుల వంటనూనెల దిగుమతి అయ్యే అవకాశం ఉంది. అందువల్ల దేశంలో పెద్ద సంఖ్యలో ఎడిబుల్ ఆయిల్ అందుబాటులో ఉంటుంది. ఇది నూనెల ధరపై ప్రభావం చూపుతుంది. ఆగస్టులో జరిపిన నూనె దిగుమతులు గత 11 నెలలోనే అత్యధికం. పండగల డిమాండ్‌కు అనుగు ణంగా వ్యాపారులు ముందుగానే తగిన ఏర్పాటు చేసు కుంటున్నారు. ఇండస్ట్రియల్ వినియోగదారుల నుంచి మాత్రమే కాకుండా రిటైల్ వినియోగం కూడా భారీగానే పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14